


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :70 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ ఆదివారం- 02 - నవంబర్- 2025

## ఇంగ్లీష్, హిందీ భాషలపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు

- ఆ భాషలు దక్షిణాది రాష్ట్రాల్లో పిల్లల నైపుణ్యాలను బలహీనపరుస్తున్నాయని వ్యాఖ్య
- విద్యా సంస్థల్లో మాతృభాషను ప్రోత్సహించేలా కేంద్రం చట్టం తేవాలని డిమాండ్
- అభివృద్ధి చెందిన దేశాల్లో పిల్లలు మాతృభాషలోనే నేర్చుకుంటారన్న సిద్ధరామయ్య



దక్షిణాది రాష్ట్రాల్లో హిందీ, ఇంగ్లీష్ భాషలు పిల్లల నైపుణ్యాలను బలహీనపరుస్తున్నాయని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. విద్యాసంస్థల్లో మాతృభాషను ప్రోత్సహించేలా కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి, దక్షిణాది రాష్ట్రాలకు హిందీ భాష విషయంలో మాటల యుద్ధం కొనసాగుతున్న తరుణంలో సిద్ధరామయ్య చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కర్ణాటక రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కర్ణాటకపై సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తూ హిందీని బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. మిగతా..2లో

## అప్పుడు అవమానం, ఇప్పుడు గౌరవం..


2

- ★ బీహార్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు నితీశ్ వీడియో సందేశం
- ★ ఒకప్పుడు బీహారీ అంటే అవమానంగా చూసేవారని వ్యాఖ్య
- ★ 2005 నుంచి నిజాయతీగా, కష్టపడి పనిచేశానన్న సీఎం

## 'ఇంతమంది భక్తులు వస్తారని ఊహించలేదు' తొక్కిసలాటపై స్పందించిన ఆలయ నిర్వాహకుడు

- ❖ కాశీబుగ్గ ఘటనపై స్పందించిన ఆలయ నిర్వాహకుడు హరిముకుంద్‌పండా
- ❖ ఇంతమంది వస్తారని తెలియక పోలీసులకు సమాచారం ఇవ్వలేదని వెల్లడి
- ❖ "భక్తులకు ప్రసాద వితరణ చేసి పంపిస్తాను. ఇలా జరుగుతుందని ఊహించలేదు.


2

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ఆలయ నిర్వాహకుడు హరిముకుంద్‌పండా స్పందించారు. సాధారణంగా ఆలయానికి రెండు వేల మంది వరకు భక్తులు వస్తుంటారని, ఇంత పెద్ద సంఖ్యలో వస్తారని ఊహించలేదని తెలిపారు. "భక్తులకు ప్రసాద వితరణ చేసి పంపిస్తాను. ఇలా జరుగుతుందని ఊహించలేదు. ఇంత మంది వస్తారని తెలియక పోలీసులకు సమాచారం ఇవ్వలేదు" అని అన్నారు. ఆలయంలోనే హరిముకుంద్ పండాతో కలెక్టర్, ఎస్పీ మాట్లాడారు. అనంతరం బాధితులు చికిత్స పొందుతున్న ఆస్పత్రికి వెళ్లారు. ప్రస్తుతం ఆలయ పరిసరాలను పోలీసులు తమ అధీనంలోకి తీసుకున్నారు. ఆలయ ఆవరణలోనే హరిముకుంద్‌పండా కూడా ఉన్నారు. మిగతా..2లో

## కోడిని వేలాడదీసి పచ్చడి మెతుకులు పెడతున్నారు


2

- ★ కల్యాణలక్ష్మి కింద తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ వాళ్లు గ్యారెంటీ కార్డులు ఇచ్చి అరచేతిలో స్వర్గం చూపించారని కేటీఆర్ ఫైర్ అయ్యారు.
- ★ ఆడబిడ్డ పెళ్లికి కేసీఆర్ లక్ష రూపాయలు ఇస్తే.. తులం బంగారం కూడా ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మాట తప్పారని విమర్శించారు.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలి

**హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఫ్రాన్స్ బృంద సభ్యులని సీఎం కోరారు.**

- ▶▶ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.
- ▶▶ శనివారం కెనడా హైకమిషనర్‌తో సీఎం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పెట్టుబడులకి సంబంధించిన పలు కీలక విషయాలపై కెనడా ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు.
- ▶▶ తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కెనడా హైకమిషనర్‌కి సీఎం విజ్ఞప్తి చేశారు.


వివరాలు 2లో..

హైదరాబాద్, నవంబరు1 : తెలంగాణ లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని కెనడా ప్రతినిధులని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. ఇవాళ(శనివారం) రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డితో హైకమిషనర్ ఆఫ్ కెనడా టు ఇండియా క్రిస్టోఫర్ కూటర్ బృందం సభ్యులు సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఐటీ, ఫార్మా, ఎయిర్‌స్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో కెనడాతో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై చర్చించారు సీఎం రేవంత్‌రెడ్డి. ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను కెనడా హైకమిషనర్‌కు

## ఫోన్ ట్యాపింగ్ విషయంలో సంచలన ఆరోపణలు చేసిన కల్వకుంట్ల కవిత



- తన భర్త ఫోన్ ట్యాప్ చేశారన్న కవిత
- ఎవరైనా బావ ఫోన్ ట్యాప్ చేస్తారా అని ప్రశ్న
- అవమానించినందు వల్లే పార్టీకి దూరమయ్యానని వెల్లడి

హైదరాబాద్: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తన భర్త ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని ఆమె ఆరోపించారు. సొంత బావ ఫోన్‌ను కూడా ట్యాప్ చేస్తారా అని ఆమె ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన వార్తలు వినగానే తనకు ఏదోలా అనిపించేదని ఆమె అన్నారు. 'జాగృతి జనం బాట' కార్యక్రమంలో భాగంగా కరీంనగర్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ, బీఆర్ఎస్‌లో తాను ఎన్నో అవమానాలకు గురయ్యానని ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా..2లో

## ఛత్తీస్‌గఢ్ లో ప్రధాని మోదీ పర్యటన

- నవ రాయ్‌పూర్‌లో సత్యసాయి గుండె ఆసుపత్రి సందర్శన
- గుండె ఆపరేషన్లతో కోలుకున్న 2,500 మంది చిన్నారులతో ముఖాముఖి
- ప్రధానిని కలవడంపై చిన్నారులు ఆనందం, ఉత్సాహం

ఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఛత్తీస్‌గఢ్ పర్యటనలో భాగంగా నవ రాయ్‌పూర్‌లో భావోద్వేగపూరిత వాతావరణం నెలకొంది. 'దిల్ కీ బాత్' కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్యసాయి సంజీవని చైల్డ్ హార్ట్ హాస్పిటల్‌ను ఆయన సందర్శించారు. 'గిఫ్ట్ ఆఫ్ లైఫ్' కార్యక్రమం కింద ఉచితంగా గుండె ఆపరేషన్లు చేయించుకుని కొత్త జీవితం పొందిన సుమారు 2,500 మంది చిన్నారులతో ప్రధాని ముచ్చటించారు. ఈ సందర్భంగా చిన్నారుల కేరింతలు, నవ్వులతో ఆ ప్రాంతమంతా సందడిగా మారింది. ప్రధాని మోదీ వారి వద్దకు వెళ్లి చదువు, ఆరోగ్యం, మిగతా..2లో



## విద్యార్థులతో ముచ్చటించిన నారా భువనేశ్వరి

- ఎన్టీఆర్ ట్రస్ట్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భువనేశ్వరి సందడి
- ఎన్టీఆర్ కుటీరంలో జరిగే స్పోర్ట్స్ ఫెస్ట్‌ను ప్రారంభించిన నారా భువనేశ్వరి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ పాఠశాలలో ఆమె విద్యార్థులతో సరదాగా గడిపారు. రెండు జట్ల మధ్య మ్యాచ్ కోసం టాస్ వేశారు. అనంతరం విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఆ తర్వాత వారితో కలిసి ఉత్సాహంగా వాలీబాల్ ఆడారు. హైదరాబాద్ సమీపంలోని మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్‌లో ఉన్న ఎన్టీఆర్ కుటీరంలో మూడు రోజుల పాటు జరిగే ఎన్టీఆర్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ ఫెస్ట్ పోటీలు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభమయ్యాయి. మిగతా..2లో



## సలహాలు ఇవ్వకుండా విమర్శలు చేస్తారా



- ప్రతిపక్షంలో ఉన్నా.. అధికార పక్షంలో ఉన్నా ప్రజల కష్టాల్లో వెన్నంటి ఉండే నాయకుడు చంద్రబాబు అని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు.
- గతంలో ప్రతిపక్షనేతగా నెల్లూరు జిల్లాలో తుఫాను వస్తే ప్రజలకు భరోసా ఇచ్చిన వ్యక్తి చంద్రబాబు అని గుర్తుచేశారు.

నంద్యాల, నవంబర్ 1: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శనివారం నాడు నంద్యాల కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. మిగతా..2లో

## గత 20 ఏళ్లలో బీహార్‌లో పురోగతికి పునాది వేశామన్న కేంద్రమంత్రి

- నితీశ్ పాలనలో శాంతిభద్రతలు మెరుగుపడ్డాయన్న అమిత్ షా

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధిస్తుందని, నితీశ్ కుమార్ తమ ముఖ్యమంత్రి అభ్యర్థి అని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఎన్డీటీవీ నిర్వహించిన బీహార్ పవర్ ప్లే కాన్‌క్లేవ్‌లో ఆయన మాట్లాడుతూ, రాజకీయ అవగాహన కలిగిన రాష్ట్రాలలో బీహార్ ఒకటని అన్నారు. ఈ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఎన్డీయేకు అనుకూలంగా ఉంటాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్నికల తేదీలను ప్రకటించకముందే బూత్ స్థాయి నుంచి పాట్నా వరకు అన్ని పార్టీలు ప్రచారం ప్రారంభించాయని తెలిపారు. గత 20 ఏళ్లలో బీహార్‌లో అభివృద్ధికి పునాది వేశామని ఆయన పేర్కొన్నారు. నితీశ్ కుమార్ పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు మెరుగుపడ్డాయని ప్రజలందరూ చెబుతున్నారని అమిత్ షా అన్నారు. గంగానదిపై నాలుగు వంతెనలు నిర్మించామని, మరో పది వంతెనలు నిర్మాణంలో ఉన్నాయని, ఇది సాధ్యమవుతుందని ఎవరూ ఊహించలేదని తెలిపారు. గతంలో దోపిడీలు, హత్యలు జరిగేవని, ఎన్డీయే హయాంలో అవి ఆగిపోయి అభివృద్ధి జరిగిందని ఆయన అన్నారు. ఉపాధి అవకాశాలను వివిధ మార్గాల్లో సృష్టించవచ్చని అమిత్ షా అన్నారు. తేజస్వి యాదవ్ 2 కోట్లకు పైగా ఉద్యోగాలు ఇస్తామని చెబుతున్నారని, అది బీహార్ బడ్జెట్‌ను చూస్తే సాధ్యం కాదని అన్నారు. ఆ హామీని నెరవేర్చడానికి ప్రస్తుత రాష్ట్ర బడ్జెట్ కంటే నాలుగు రెట్లు ఎక్కువ అవసరమని ఆయన పేర్కొన్నారు. బీహార్ నుంచి వలసలు తగ్గాలంటే ఇక్కడే స్వయం ఉపాధి అవకాశాలు సృష్టించాలని అమిత్ షా సూచించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తాము నితీశ్ కుమార్ నాయకత్వంలోనే ముందుకు వెళుతున్నామని చాలాసార్లు స్పష్టం చేశామని అమిత్ షా అన్నారు. ఎన్డీయే గెలుస్తుందని, ఆయనే ముఖ్యమంత్రి అని ఆయన పునరుద్ఘాటించారు.



## యువత దేశాభివృద్ధికి కార్యోన్ముఖులు కావాలి

- నేటి యువత దేశాభివృద్ధికి కార్యోన్ముఖులు కావాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు.
- కడప జిల్లాలోని యోగివేమన విశ్వవిద్యాలయం విద్యార్థులతో ఆయన కాసేపు ముచ్చటించారు.



కడప, నవంబర్ 1: నేటి యువత దేశాభివృద్ధికి కార్యోన్ముఖులు కావాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. కడప జిల్లాలోని యోగివేమన విశ్వవిద్యాలయం విద్యార్థులతో ఆయన కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యూనివర్సిటీ విద్యార్థులతో ముచ్చటించడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. దేశం బలోపేతం కావాలంటే, యువత తమలో ఉన్న శక్తి సామర్థ్యాలను గుర్తించి, వాటిని సద్వినియోగం చేసుకోవడం అత్యవసరమని చెప్పారు. మన మహనీయులు, ముఖ్యంగా నవభారత నిర్మాత సర్దార్ పటేల్ వంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. యువత తమ వ్యక్తిత్వాన్ని మెరుగ్గా తీర్చిదిద్దుకోవడానికి, యోగి వేమన బోధనలు మార్గదర్శకాలని పేర్కొన్నారు. సరళమైన పదాలతో పద్యాల ద్వారా ఆయన బోధించిన జీవిత సత్యాలను మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## ఇంగ్లీష్, హిందీ భాషలపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు

అభివృద్ధి చెందిన దేశాలలో పిల్లలు తమ మాతృభాషలోనే విద్యను అభ్యసిస్తారని, మన దేశంలో మాత్రం అందుకు విరుద్ధంగా ఉందని ఆయన అన్నారు. ఇంగ్లీష్, హిందీ భాషలు పిల్లల నైపుణ్యాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాతృభాషను బోధనా మాధ్యమంగా ప్రవేశపెడుతూ కేంద్రం చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. విద్య విషయంలో కన్నడ భాష పట్ల జరుగుతున్న నిర్లక్ష్యం రాష్ట్రంలో అనేక సమస్యలకు కారణమవుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. హిందీ, సంస్కృత భాషాభివృద్ధికి నిధులు కేటాయిస్తున్న కేంద్రం, దేశంలోని ఇతర మాతృభాషల అభివృద్ధికి మాత్రం గ్రాంట్లు మంజూరు చేయడం లేదని ఆయన ఆరోపించారు. కన్నడను వ్యతిరేకించే వారిని రాష్ట్ర ప్రజలు కూడా వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రం నుంచి కేంద్రానికి రూ. 4.5 లక్షల కోట్ల ఆదాయం వెళుతున్నప్పటికీ, కేంద్రం నుంచి మాత్రం కర్ణాటక అభివృద్ధికి తగిన నిధులు రావడం లేదని ఆయన ఆరోపించారు.

## సలహాలు ఇవ్వకుండా విమర్శలు చేస్తారా

ఇంత పెద్ద విపత్తు వస్తే ప్రతిపక్ష నేత ప్రభుత్వానికి తన సలహాలు, సూచనలు అందజేయాల్సింది పోయి.. విమర్శలు చేయడం దురదృష్టకరమన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా.. అధికార పక్షంలో ఉన్నా ప్రజల కష్టాల్లో వెన్నంటి ఉండే నాయకుడు చంద్రబాబు అని అన్నారు. గతంలో ప్రతిపక్షనేతగా నెల్లూరు జిల్లాలో తుఫాను వస్తే ప్రజలకు భరోసా ఇచ్చిన వ్యక్తి చంద్రబాబు అని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి హోదాలోనూ తన అనుభవంతో ప్రభుత్వ యంత్రాంగాన్ని ముందుండి నడిపిస్తున్న వ్యక్తి చంద్రబాబు అని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రశంసించారు. ఎక్కడో బెంగుళూరులో ఉండి.. నేడు వైసీపీ నేతలతో రివ్యూ పెట్టి మాట్లాడటం జగన్ కు సరైన పద్ధతి కాదన్నారు. తమ నాయకుడు, ప్రభుత్వం, అధికారుల గురించి మాట్లాడే అర్హత జగన్ మోహన్ రెడ్డికి లేదని ఆగ్రహించారు. ప్రతిపక్ష హోదా కూడా లేని జగన్.. కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడడం నిజంగా దౌర్భాగ్యమన్నారు. ఒక పార్టీ అధ్యక్షుడిగా ప్రజల్లోకి వెళ్లి తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాల్సిన బాధ్యత జగన్‌కు లేదా అని ప్రశ్నించారు. రాత్రికి తాడేపల్లి వచ్చి.. తెల్లవారగానే బెంగళూరుకు పారిపోయే జగన్ రెడ్డి మాటలు చూస్తే దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందంటూ ఎద్దేవా చేశారు. తమది ప్రజా ప్రభుత్వమని, రైతు ప్రభుత్వమని, అనుకూల ప్రభుత్వమని, ప్రజల కష్టాల్లో వెన్నంటే నిలిచే ప్రభుత్వమని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్పష్టం చేశారు.

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలి

వివరించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కెనడా హైకమిషనర్‌కి సీఎం విజ్ఞప్తి చేశారు. స్టార్టప్స్, ఎడ్యుకేషన్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్‌లోనూ పెట్టుబడుల పెట్టడానికి ముందుకు రావాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో కెనడా మినిస్టర్ ఎడ్ జాగర్ ట్రేడ్ కమిషనర్ విక్రమ్ జైన్, కారెం తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డితో ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ మార్క్ లామీ బృందం భేటీ

అలాగే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఫ్రాన్స్ కాన్సులేట్ జనరల్ మార్క్ లామీ బృందం మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు. ఈ భేటీలో హైదరాబాద్‌లో ఫ్రాన్స్ ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు. హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఫ్రాన్స్ బృంద సభ్యులని సీఎం కోరారు. హైదరాబాద్‌లో ఫ్రెంచ్ బ్యూరో కార్యాలయాన్ని మరింత బలోపేతం చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మౌద్ మిక్వా, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సుదర్శన్ రెడ్డి...

మరోవైపు.. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇవాళ(శనివారం) రాష్ట్ర సచివాలయంలో సుదర్శన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు సుదర్శన్ రెడ్డి. అలాగే, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర నేతలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## యువత దేశాభివృద్ధికి కార్యోన్ముఖులు కావాలి

ఆకళింపు చేసుకుంటే ఉన్నతమైన వ్యక్తి త్వం రూపుదిద్దుకుంటుందని దిశానిర్దేశం చేశారు. యువత మాతృభాష, భారతీయ సంస్కృతికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కాగా ఇవాళ ఆయన కడపకు చేరుకున్నారు. ఆర్అండ్‌బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ జేసీ అదితి సింగ్, అదనపు ఎస్పీ ప్రకాష్ బాబు ఆయనకు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. కాసేపు విశ్రాంతి తీసుకున్న తరువాత యూనివర్సిటీకి చేరుకొని విద్యార్థులతో మాట్లాడారు.

## ఫోన్ ట్యాపింగ్ విషయంలో సంచలన ఆరోపణలు చేసిన కల్వకుంట్ల కవిత

అన్యాయం జరిగితే భరిస్తాను... కానీ అవమానాన్ని మాత్రం సహించబోనని అన్నారు. ఆత్మగౌరవం కోసమే తాను పార్టీతో విభేదించానని ఆమె పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చాలామంది అసంతృప్తితో ఉన్నారని కవిత అన్నారు. తాను పార్టీ నుంచి బయటకు వచ్చాక వారు తనకు టచ్‌లోకి వచ్చారని ఆమె వెల్లడించారు. 'జనం బాట'లో పాత బీఆర్ఎస్ కేడర్ తనతో మాట్లాడుతోందని చెప్పారు. తెలంగాణలో రాజకీయ శూన్యత ఉందని కవిత అభిప్రాయపడ్డారు.

## ఛత్తీస్‌గఢ్ లో ప్రధాని మోదీ పర్యటన

భవిష్యత్ లక్ష్యాల గురించి ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ఆయనతో మాట్లాడిన చిన్నారులు తమ ఆనందాన్ని పంచుకున్నారు. "ప్రధాని మోదీని కలవడం నాకు చాలా సంతోషంగా అనిపించింది" అని వారణాసికి చెందిన కృష్ణ విశ్వకర్మ ఆనందంగా చెప్పాడు. "మోదీ గారు నా పేరు అడిగి, దాన్ని మళ్లీ పలికారు. ఏ క్లాస్ చదువుతున్నావని కూడా అడిగారు. ఆ క్షణాన్ని ఎప్పటికీ మర్చిపోలేను" అని ఆయుషి సూర్యవంశీ అనే బాలిక గుర్తుచేసుకుంది. "ఆయన చాలా మంచివారు" అని యాషిక అనే చిన్నారి ఉత్సాహంగా చెప్పింది. 2017లో ఆపరేషన్ చేయించుకున్న కావ్య మిశ్రా మాట్లాడుతూ, "ప్రధానిని కలవడం నాకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చింది" అని తెలిపింది. వేలాది మంది చిన్నారులకు ఉచితంగా గుండె సంబంధిత చికిత్స అందిస్తూ పునర్జన్మ ప్రసాదిస్తున్న ఆసుపత్రి యాజమాన్యాన్ని, వైద్యులను, నర్సులను ప్రధాని మనస్ఫూర్తిగా అభినందించారు. వారి సేవలు అమూల్యమైనవని కొనియాడారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బ్రహ్మకుమారీలు ఏర్పాటు చేసిన 'శాంతి శిఖర్' ఆధ్యాత్మిక కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం, నవ రాయ్‌పూర్‌లోని నూతన ఛత్తీస్‌గఢ్ శాసనసభ భవనంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ భవనాన్ని సౌరశక్తి, వర్షపు నీటి సంరక్షణ వంటి పర్యావరణ హితమైన పద్ధతులతో నిర్మించారు. అంతకుముందు, రాష్ట్ర రజతోత్సవ వేడుకల సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ.. భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లిలాంటిదని అన్నారు. "మన గిరిజన సమాజం తరతరాలుగా ప్రజాస్వామ్య సంప్రదాయాలను నిలబెట్టింది. బస్తర్‌లోని మురియా దర్బార్ సంస్కృతి దీనికి నిదర్శనం. ఈ సంప్రదాయానికి కొత్త విధానసభలో చోటు కల్పించడం సంతోషంగా ఉంది" అని ఆయన పేర్కొన్నారు.

## హైదరాబాద్ స్కూల్లో విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడిన నారా భువనేశ్వరి



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భువనేశ్వరి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్టీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్‌పర్సన్‌గా కాకుండా ఒక అమ్మలాంటి వ్యక్తిగా వ్యవ హరిస్తున్నానని అన్నారు. తమ ట్రస్ట్ సంపద కోసం కాకుండా విద్యార్థుల భవిష్యత్తు కోసం పాటుపడుతోందని తెలిపారు. దేశానికి సేవ చేసే పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుకునే సమయంలోనే జీవితంపై అవగాహన పెంచుకుని ముందుకు సాగాలని సూచించారు. ఎన్ని అవరోధాలు వచ్చినా వెనక్కి చూడకుండా ముందుకు సాగడమే లక్ష్యంగా విద్యార్థి దశలోనే ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆమె అన్నారు. ఈ క్రీడలు కేవలం పోటీలు మాత్రమే కాదని, మీ భవిష్యత్తు కలలకు వేదిక అని అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్‌లో చదువుకున్న విద్యార్థులు దేశవిదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని, వారు దేశం కోసం పని చేస్తున్నారని తెలిపారు. మీ నమ్మకమే మార్గం సుగమం చేస్తుందని విద్యార్థులకు సూచించారు. విద్యార్థి దశలోనే లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, అందుకు తమ ట్రస్ట్ పూర్తి సహాయసహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ప్రారంభమైన ఈ క్రీడా పోటీల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. ఈ క్రీడా పోటీల్లో దాదాపు 40 పాఠశాలలు, కళాశాలలకు చెందిన వెయ్యి మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రతీ సంక్షోభం ఓ అవకాశం - టీమ్ స్పిరిట్‌తో తుపానును ఎదుర్కొన్నాం

మొదటి పేజి తరువాయి

దానికి ఫలితంగానే మొంథా తుపాన్ నష్టాన్ని తగ్గించగలిగామని ముఖ్యమంత్రి అన్నారు. "తుపానుపై సమాచారాన్ని ముందుగానే ఇచ్చి ప్రజలకు అవగాహన కల్పించాం. పర్చూరు వాగులో కొట్టుకుపోతున్న వ్యక్తిని డ్రోన్ ద్వారా గుర్తించి కాపాడాం. ప్రార్థనా మందిరం చుట్టూ వరద నీరు వస్తే 15 మందిని కాపాడాం. వరద నీటిని తొలగించే పనులు వేగంగా జరిగాయి. సాంకేతికతతో పాటు అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సహకరించారు." - చంద్రబాబు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రాయలసీమకు కరవు, కోస్తాంధ్రకు తుపాన్లు : రాష్ట్రానికి రెండు సమస్యలు ఉన్నాయన్న సీఎం, ఒకటి రాయలసీమకు కరవు, రెండోది కోస్తాంధ్రకు తుపాన్లని వివరించారు. సమర్థ నీటి నిర్వహణతో, ప్రాజెక్టుల నిర్మాణంతో రాయలసీమలో కరవు అనేది లేకుండా చేశామన్నారు. మొంథా తుపాన్ ఎదుర్కొనేందుకు



ప్రతిభ కనబరిచే అధికారులతో ఒక టీమ్‌ను సిద్ధం చేస్తే, వారంతా అద్భుతంగా పని చేశారని కొనియాడారు. వారికి టెక్నాలజీ సపోర్ట్ ఇచ్చామన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మోడల్స్ ద్వారా తుఫానును సమర్థవంతంగా ఎదుర్కొన్నామన్నారు. మోనిటరింగ్, అలెర్ట్ మెకానిజం, రెస్క్యూ మెకానిజం, రిహాబిలిటేషన్, నార్మల్సీ ఇలా 5 పాయింట్ ఫార్ములా అనుసరించి నష్టాన్ని తగ్గించామని వెల్లడించారు. పరిస్థితిని సమీక్షించి రియల్ టైమ్‌లో హెచ్చరికలు : అవేర్ 2.0 వ్యవస్థతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి రియల్ టైమ్‌లోనే హెచ్చరికలు పంపించామన్నారు. వర్ష ప్రభావం, గాలులు తీవ్రత ఇలా అన్నింటినీ టెక్నాలజీతో పర్యవేక్షించి ముందస్తు జాగ్రత్తలు, హెచ్చరికలు చేశామని వివరించారు. అతి పెద్ద తుపాన్?ను నుంచి వీలైనంత వరకు ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చూశామని ముఖ్యమంత్రి అన్నారు. అంతా కలిసి పనిచేస్తే ఎలాంటి ఫలితాలు వస్తాయో చేసి చూపించామని సీఎం అన్నారు. బాగా పనిచేసిన వారిని గుర్తించి అందరికీ స్ఫూర్తిని చాటాలనే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు కూడా ఈ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలని కోరారు.

# అప్పుడు అవమానం, ఇప్పుడు గౌరవం..

మొదటి పేజి తరువాయి



ఢిల్లీ : బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ప్రజలను ఉద్దేశించి ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. 2005 నుంచి తాను రాష్ట్ర ప్రజలకు నిజాయతీగా, కష్టపడి సేవ చేశానని పేర్కొంటూ, రాబోయే ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి మరో అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మూడు నిమిషాల నిడివి గల ఈ వీడియోలో నితీశ్ కుమార్ మాట్లాడుతూ.. "బీహార్‌లోని నా ప్రియమైన సోదరసోదరీమణులారా, 2005 నుంచి నాకు సేవ చేసే అవకాశం ఇచ్చారు. నేను మీకు చెప్పాలనుకుంటున్నది ఏంటంటే.. మేము అధికారంలోకి వచ్చినప్పుడు బీహార్ పరిస్థితి దారుణంగా ఉండేది. ఆ రోజుల్లో 'బీహారీ' అని చెప్పుకోవడం ఒక అవమానంగా భావించేవారు. అప్పటి నుంచి రేయింబవళ్లు నిజాయతీగా, కష్టపడి మీకు సేవ చేశాం" అని తెలిపారు. తమ పాలనలో విద్య, ఆరోగ్యం, రోడ్లు, విద్యుత్, తాగునీరు, వ్యవసాయం, యువతకు అవకాశాలు వంటి అన్ని రంగాలను మెరుగుపరిచామని వివరించారు. "గత ప్రభుత్వాలు మహిళల కోసం ఏ పనీ చేయలేదు. మేము మహిళలను ఎవరిపైనా ఆధారపడకుండా బతికేలా బలోపేతం చేశాం. ఇప్పుడు వారు తమ కుటుంబాలను, పిల్లలను చూసుకోగలరు. మేము సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేశాం" అని అన్నారు. "హిందువులు, ముస్లింలు, అగ్రవర్ణాలు, వెనుకబడిన వర్గాలు, దళితులు, మహాదళితులు అనే తేడా లేకుండా అందరి కోసం పనిచేశాను. నా కుటుంబం కోసం నేను ఏమీ చేయలేదు" అని నితీశ్ కుమార్ స్పష్టం చేశారు. "ఇప్పుడు బీహారీ అని చెప్పుకోవడం అవమానం కాదు, అది గౌరవానికి ప్రతీకగా మారింది" అని ఆయన వ్యాఖ్యానించారు. "మాకు మరో అవకాశం ఇవ్వండి. ఈసారి బీహార్‌ను దేశంలోని అగ్ర రాష్ట్రాల జాబితాలో చేర్చేంతగా అభివృద్ధి చేస్తాం" అని ఆయన హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కాగా, బీహార్‌లోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# తాత్కాలిక సంధి' కాలం!

ఎట్టకేలకు అమెరికా%-%చైనాల మధ్య తాత్కాలిక సంధి కుదిరింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌లు దక్షిణ కొరియాలోని బూసాన్‌లో గురు వారం చర్చించాక ఇరు దేశాల మధ్యా తాత్కాలిక సంధి కుదిరింది. వాణిజ్య కీచులాటలకు రెండు దేశాలూ ఏడాది పాటు విరామం ప్రకటించాయి. చైనా దిగుమతులపై విధించిన సుంకాల్లో 10 శాతం తగ్గించాలని అమెరికా నిర్ణయించింది. అలాగే అపురూప ఖనిజాల ఎగుమతులపై ఉన్న నిషేధాన్ని ఎత్తేయాలని చైనా నిర్ణయం తీసుకుంది. దాంతోపాటు అమెరికా నుంచి సోయాబీన్స్ కొనుగోళ్లను పునరుద్ధరించటానికి అంగీకరించింది. రెండు దేశాల దోబూచులాట ట్రంప్ ఆగమనంతో మాత్రమే మొదలుకాలేదు. ఆ రెండింటి మధ్యా అంతకుముందే ఉన్న వాణిజ్య ఆధిపత్య పోటీ జో బైడెన్ హయాంలో తీవ్రతరమైంది. దాన్ని ట్రంప్ మరింత ఎగదోశారు. మొన్న ఏప్రిల్‌లో చైనాపై 145 శాతం సుంకాలు విధించారు. ఈ బ్లాక్‌మెయిల్‌కు తలొగ్గబోమనీ, తుదివరకూ పోరాడతామనీ చైనా జవాబిచ్చింది. ఈ పోటీ ఎలాంటి మలుపులు తిరుగుతుందో తెలియక ప్రపంచ దేశాలన్నీ సతమతమయ్యాయి. కానీ తాజా చర్చల వల్ల తాత్కాలికంగానైనా అవి సద్దు మణగటం మంచి పరిణామం. ఈ చర్చలు మరిన్ని చర్చలకు దారితీసి వాణిజ్య సంధికి దారితీయొచ్చన్న ఆశాభావం కూడా అందరిలో వ్యక్తమవుతోంది. ఇద్దరు దేశాధినేతలు కలుసుకున్నప్పుడు చిరునవ్వులు రువ్వుకోవడం, ఎక్కువసేపు కరచాలనాలతో ఫొటోలకు పోజులివ్వటం రివాజే. ట్రంప్, జిన్‌పింగ్‌లిద్దర్నీ అంచనా వేయటం అంత సులభం కూడా కాదు. అందులోనూ ట్రంప్ 24 గంటలు తిరగకుండా మాట మార్చటంలో సిద్ధహస్తుడు. అందువల్ల బూసాన్ సమావేశంపై పెద్దగా ఆశలు పెట్టుకోవాల్సిన అవసరం లేదు. పైగా చర్చల అనంతరం ట్రంప్ ప్రకటించినంతస్పష్టంగా చైనా వైపు నుంచి వివరణ లేదు. 'కీలక ఆర్థిక, వాణిజ్య అంశాలపై అధినేతలు పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు. ఇరు దేశాల మధ్య దృఢమైన పునాది కోసం ట్రంప్‌తో కలిసి పనిచేయటానికి షి సంసిద్ధత చూపారు' అని చైనా ప్రకటన చెబుతోంది. అపురూప ఖనిజాల సంగతేమీ అందులో లేదు. కాకపోతే చైనా వాణిజ్య శాఖ ప్రకటన 'అక్టోబర్ 9 నాటి ఎగుమతుల నియంత్రణలను' తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు తెలి పింది. అందులో అపురూప ఖనిజాలు కూడా ఉన్నాయి. కార్లు, సెమీ కండక్టర్లే కాక సైనిక ప్రయోజనాలకు వినియోగిస్తున్నట్టు తేలినందువల్లే నియంత్రణ విధించామని చైనా లోగడ తెలిపింది. ట్రంప్ తగ్గించామంటున్న సుంకాల విషయంలోనూ తకరారు ఉంది. మాదక ద్రవ్యాల తయారీకి తోడ్పడే ఫెంటానిల్ రసాయనాన్ని చైనా ఎగుమతి చేస్తోందని ఆరోపిస్తూ చైనా సరుకులపై ట్రంప్ 20 శాతం సుంకాలు విధించారు. ఇప్పుడు 10 శాతం తగ్గించటమంటే దాన్ని పూర్తిగా ఉపసంహరించుకోలేదని అర్థం. తాము కూడా సుంకాలు సవరిస్తామని చైనా అంటున్నది. తమ ఎన్‌విడియా కంపెనీ చిప్‌లను చైనా కొనుగోలు చేయొచ్చని ట్రంప్ అన్నప్పటికీ బ్లాక్‌వెల్ చిప్‌ల విషయం చర్చకు రాలేదంటున్నారు. అంటే ఈ సంధిలోనూ అపరిష్కృత సమస్యలు దాగున్నాయి.రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలూ అగ్రభాగాన ఉన్నాయన్న మాటేగానీ మాంద్యంతో యాతన పడుతున్నాయి. ట్రంప్ సుంకాల యుద్ధంతో సోయాబీన్స్‌ను బ్రెజిల్ నుంచి చైనా కొనుగోలు చేయటం మొదలెట్టింది. దాంతో అమెరికా రైతులు దివాలా స్థితికి చేరారు. అది ట్రంప్‌ను ఊపిరాడకుండా చేస్తోంది. అందుకే జిన్‌పింగ్‌తో చర్చల్లో తైవాన్ సమస్య జోలికి పోలేదు. అటు చైనా 2021 నాటి స్థిరాస్తి మార్కెట్ సంక్షోభం నుంచి బయటపడలేదు.

## ఇంతమంది భక్తులు వస్తారని ఊహించలేదు'

# తొక్కిసలాటపై స్పందించిన ఆలయ నిర్వాహకుడు

మొదటి పేజి తరువాయి

12 ఎకరాల సొంత భూమిలో ఆలయ నిర్మాణం : అయితే నాలుగేళ్ల క్రితం హరిముకుంద్ పండా అనే వ్యక్తి 12 ఎకరాల సొంత భూమిలో ఆలయాన్ని నిర్మించారు. సుమారు రూ.20 కోట్లతో ఆలయాన్ని నిర్మించారు. గతేడాది మేలో ఈ దేవస్థానంలో దర్శనాలు ప్రారంభం అయ్యాయి. ప్రతి శనివారం దర్శనానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఆలయానికి హరిముకుంద్ పండా ధర్మకర్తగా ఉన్నారు. ప్రతి శనివారం భక్తులు భారీగా వస్తున్నా ఈ రోజు పెద్ద ఎత్తున భక్తులు వస్తారని నిర్వాహకులు అంచనా వేయలేదని తెలుస్తోంది.

### తొక్కిసలాట ఘటనపై స్పందించిన ఎస్పీ మహేశ్వర్ రెడ్డి

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో తీవ్ర విషాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. నేడు ఏకాదశి రోజున వెంకటేశ్వర స్వామి ఆలయంలో దర్శనానికి వెళ్లిన భక్తుల్లో తొమ్మిది మంది మృతి చెందారు. భారీగా భక్తులు రావడంతో తొక్కిసలాట జరిగి ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల్లో 8 మంది మహిళలు, ఒక బాలుడు ఉన్నారు. మరికొంతమంది భక్తులు స్పృహతప్పి పడిపోయారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. వారిని రిమ్స్‌కు తరలించారు. మిగిలిన స్పృహతప్పి పడిపోయిన వారిని పలాస ఆస్పత్రికి తరలించారు. కొనసాగుతున్న సహాయచర్యలు :



విజయ వెంకటేశ్వరస్వామి ఆలయానికి ఏకాదశి సందర్భంగా ఆలయానికి భారీగా భక్తులు వచ్చారు. సరైన నియంత్రణ, క్యూ లైన్ల నిర్వహణ లేకపోవడంతో భారీగా తరలివచ్చిన భక్తులు ఆలయం లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. లోపలికి వెళ్లే దారి నుంచి కాకుండా బయటికి వచ్చేందుకు ఉన్న దారిలో భక్తులు లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. తొక్కిసలాట జరగడంతో తొమ్మిది మంది భక్తులు చనిపోయారు. ఈ క్రమంలో ఇనుప రెయిలింగ్?ను పట్టుకుని వెళ్లే ప్రయత్నం చేశారు. అయితే రెయిలింగ్ ఊడిపడటంతో భక్తులు కిందికి పడిపోయినట్లు తెలుస్తోంది. అలా తొక్కిసలాట జరిగి ప్రమాదం జరిగినట్లు సమాచారం. ప్రస్తుతం ఘటనాస్థలిలో సహాయచర్యలు కొనసాగుతున్నాయి. కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, మంత్రులు, ఎమ్మెల్యేలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రధాని ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు చొప్పున పరిహారం ప్రకటించారు. క్షతగాత్రులకు 50 వేల చొప్పున పరిహారం ప్రకటించారు. తొక్కిసలాట ఘటనపై హోంమంత్రి అనిత జిల్లా ఎస్పీ, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడారు. ప్రమాదంపై సమగ్ర విచారణకు ఆదేశించారు. సహాయ చర్యలను ముమ్మరం చేయాలని అధికారులకు సూచించారు. ఆ ఆలయంతో దేవాదాయశాఖకు సంబంధం లేదు : కాశీబుగ్గలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంతో దేవాదాయశాఖకు సంబంధం లేదని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఇది పూర్తిగా ప్రైవేటు వ్యక్తులకు చెందినదని, సొంత నిధులతో ఓ వ్యక్తి ఆలయం నిర్మించారని పేర్కొన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇక నుంచి ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. భద్రత కావాలని తమను కోరలేదు : కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బయటకు వచ్చే మార్గంలో ఉన్న రెయిలింగ్ ఊడిపోవడంతోనే ప్రమాదం జరిగిందని తెలిపారు. బయటికి వెళ్లే మార్గం నుంచి కొందరు భక్తులు లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా అక్కడే ఉన్న రెయిలింగ్‌ను పట్టుకున్నారని, అది ఊడిపోవడంతోనే ఘటన జరిగిందని వెల్లడించారు. భద్రత కావాలని ఆలయ నిర్వాహకులు తమను కోరలేదని ఎస్పీ మహేశ్వర్?రెడ్డి స్పష్టం చేశారు.

# కోడిని వేలాడదీసి పచ్చడి మెతుకులు పెడతున్నారు

హైదరాబాద్, నవంబర్ 1: అహానా పెళ్లంట సినిమా తరహాలో రాష్ట్రంలో పరిస్థితులు ఉన్నాయని.. కోడిని వేలాడదీసి పచ్చడి మెతుకులు పెడతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ టీడీపీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ నాయుడు.. ఆయన సతీమణి, టీడీపీ నాయకురాలు సుజాతతో పాటు పలువురు నేతలు శనివారం నాడు గులాబీ పార్టీలో చేరారు. పెద్దఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆ నేతలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు కేటీఆర్. వేసిన నామినేషన్ విత్‌డ్రా చేసుకొని మరీ బీఆర్ఎస్‌కు సపోర్ట్ చేస్తున్న ప్రవీణ్‌కు ఆయన అభినందనలు తెలియజేశారు. శ్రీనివాస్ నాయుడు చాలా కాలం నుంచి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని.. ఐదేళ్ల కిందటే రావాల్సిన నాయకుడు ఇప్పుడు వచ్చారని అన్నారు. మన పార్టీ నుంచి గెలిచి మేయర్ అయిన వ్యక్తి ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డే ఏ పనులు చేయట్లేదని.. ఇక మేయర్ మనకు ఏం పనులు చేస్తుందని దుయ్యబట్టారు. ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని గ్యారెంటీ కార్డులు ఇచ్చి అరచేతిలో స్వర్గం చూపించారని ఫైర్ అయ్యారు. ఆడబిడ్డ పెళ్లికి కేసీఆర్ లక్ష రూపాయలు ఇస్తే.. తులం బంగారం కూడా ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మాట తప్పారని అన్నారు. ఇప్పుడు తులం బంగారం ఇవ్వకపోగా.. మెడలో గొలుసు కూడా లాక్కెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్రీ బస్ ఇస్తున్నామని చెప్పి భార్యకి ఫ్రీ ఇచ్చి.. భర్త నుంచి డబుల్ ఛార్జీలు వసూలు చేస్తున్నారని



మండిపడ్డారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కేసీఆర్ అమలు చేశారని.. అలాగే కేసీఆర్ కిట్ ఇచ్చారని కొనియాడారు. తమ హయాంలో ఆడపిల్ల పుడితే రూ.13వేలు, అబ్బాయి పుడితే రూ.12వేలు ఇచ్చామని గుర్తు చేశారు. ఇలా ఎన్నో కార్యక్రమాలు కేసీఆర్ హయాంలో జరిగాయని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరలు.. ఇలా అన్ని పథకాలు బంద్ అయ్యాయని ఆగ్రహించారు. ఎన్నికలు వస్తే ఎవరైనా ఏం చేస్తారో చెప్తారు.. కానీ బెదిరిస్తారా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి పదవి ఇచ్చిందే ప్రజలు అని.. అది మర్చిపోయి రాజులా ఫీలవుతున్నారని విమర్శించారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ తోక కత్తరించేందుకు రెడీగా ఉన్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారని అన్నారు. అసలు కాంగ్రెస్‌కు ప్రజలు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ నాశనం చేశారని.. రెండేళ్లలో ఏం మంచిపని చేశారో చెప్పాలన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ పేదల ఇళ్లు కూలగొడుతున్నారని ఫైర్ అయ్యారు. హైడ్రా, బుల్డోజర్ పేరుతో పేదలపై జులుం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన ఏ ఒక్క హామీనీ ఈ ప్రభుత్వం అమలు చేయలేదని కేటీఆర్ దుయ్యబట్టారు. బీసీ, ఎస్సీ డిక్లరేషన్ అంటూ నోటికొచ్చిన 420 హామీలు ఇచ్చారని మండిపడ్డారు. మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో చనిపోతే ఈ నెల 11న బైపోల్ ఎన్నిక వచ్చిందన్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గోపీనాథ్ భార్య మాగంటి సునీతకు కేసీఆర్ టికెట్ ఇచ్చారని చెప్పారు. భర్త చనిపోయి మాగంటి సునీత ఏడిస్తే.. దాన్ని కూడా కాంగ్రెస్ నాయకులు డ్రామా అంటున్నారని చెప్పారు. ఒక ఆడబిడ్డ ఏడిస్తే కూడా ఇంత అన్యాయంగా మాట్లాడతారా? అని ప్రశ్నించారు. ఆడబిడ్డను అవమానిస్తున్న వారికి బుద్ధి చెప్పాల్సిందేనన్నారు. అధికారంలోకి రాగానే మేయర్, ఇతర నేతలు కాంగ్రెస్‌లో చేరినా ప్రజలు తమతోనే ఉన్నారని చెప్పారు. జూబ్లీహిల్స్ విజయంతోనే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం కావాలని.. కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆకాంక్షించారు. ఆడబిడ్డల ఆశీర్వాదంతో మాగంటి సునీత ఘన విజయం సాధించబోతున్నారని చెప్పారు.

# ఐకేపీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు ప్రారంభం



**అక్షరవిజేత,టేక్మాల్ :** టేక్మాల్ మండలం సర్మాన్ కుంట తండా లో ఐకెపి వరి కొనుగోలు కేంద్రంను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ , మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ షేక్ మజహర్ జోగిపేట మార్కెట్ కమిటీ మెంబర్ రాజేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కేంద్రాలలో ధాన్యం అమ్ముకొని మద్దతు ధర పొందాలని సూచించారు. ఏ-గ్రేడ్ ధాన్యానికి రూ. 2,389, బీ-గ్రేడ్కు రూ. 2,369 చొప్పున ధర ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం గోపాల్, సీసీ సాయిబాబా, కేంద్రం నిర్వాహకులు చౌహన్ అశ్విని, వి ఓ ఏ మండల సమైక్య అధ్యక్షులు నవనీత, తారా సింగ్, నరేందర్, సంగమేశ్వర్, రమేష్, ప్రభు, రాజు, రైతులు, గ్రామస్థులు,నాయకులు పాల్గొన్నారు.

# తుఫాన్ బాధిత రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి

## సిపిఎం పార్టీ డిమాండ్





**అక్షర విజేత ఖమ్మం:-** తుఫాను ప్రభావం వల్ల నష్టం జరిగిన బాధిత రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, సిపిఎం వైరా డివిజన్ నాయకులు టాటా నాగేశ్వరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వైరా మండలం పరిధిలోని అష్ట గుర్తి గొల్లలపాడు గ్రామాల్లో తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంటలను సిపిఎం వైరా రూరల్ బృందం పరిశీలించి నష్టపోయిన రైతులను పరామర్శించి పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాణాల శ్రీనివాసరావు, తోట నాగేశ్వరావు మాట్లాడుతూ వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులకు తీరా పంటకు చేతికి వచ్చే సమయానికి తుఫాను వల్ల పంటలకు అపార నష్టం వాటిల్లి రైతులకు తీరని అన్యాయం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నష్టం జరిగిన పంటలను వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన పదివేల రూపాయల నష్ట పరిహారం అపార పంట పంట నష్టం జరిగిన రైతులకు ఏమాత్రం ఉపశమనం కలిగించదని అన్నారు. తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు 30000 రూపాయలు నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని వారు కోరారు. తడిసిన ప్రత్తి,వరి ధాన్యాన్ని మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా మండల కమిటీ సభ్యులు చిత్తూరు నాగరాజు, చిత్తూరు లక్ష్మణ్, కిలారి శ్రీనివాసరావు, శ్రీరామనేని వెంకటేశ్వరరావు, ఆళ్ల శ్రీనివాసరావు, రైతులు నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, మురళి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్, సీ.పీలతో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ భేటీ

## బాధిత కానిస్టేబుల్ కుటుంబానికి పరామర్శ









**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఇతర అధికారులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. శనివారం ఐ.డీ.ఓ.సీకి చేరుకున్న కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పూల మొక్క అందించి స్వాగతం పలికారు. అంతకుముందు ఆయన బాధిత సీ.సీ.ఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రమోద్ కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులతో అట్రాసిటీ కేసులలో పురోగతి, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, వివిధ శాఖల ద్వారా షెడ్యూల్డు కులాలు, తెగల వారి కోసం వెచ్చిస్తున్న నిధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలపై బాధితుల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. విధి నిర్వహణ సందర్భంగా కానిస్టేబుల్ హత్యకు గురి కావడం ఎంతో బాధ కలిగించిందని, బాధిత కుటుంబానికి కమిషన్ అండగా నిలుస్తుందని, పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా చూస్తామని భరోసా కల్పించారు. చైర్మన్ వెంట ఎస్సీ, ఎస్టీ సంక్షేమ, అభివృద్ధి శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులు ఉన్నారు.

# పత్తికొనుగొలును తక్షణమే ప్రారంభించాలి.

## తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బంది పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

## ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల కుమార్ మాదిగ

## డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



**అక్షర విజేత గజ్వేల్ :** గత నెల 21 నుంచి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ పత్తి కొనుగోళ్లు ప్రారంభం అవుతాయని చెప్పిన అధికారులు నేటికి కుడా అమలు కాకపొవడం వలన పత్తిపంట అమ్మకంలో రైతులు దళారుల చేతిలో మోసపోతున్నారని శనివారం రోజు జాలిగామ వాసవి కాటన్ మిల్ ను సందర్శించిన సందర్భంగా ప్రభుత్వానికి తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకృతి ప్రకోపంతో పత్తి పంటలు దిగుబడి తగ్గి తీవ్ర నష్టాల్లో ఉన్నా రైతులు పండిన కొద్దిపాటి పంటను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం, అధికారులు నిబంధనల పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే దిగివచ్చి పత్తి కొనుగోలను ప్రారంభించాలన్నారు.సీసీఐ కొనుగోళ్లలో దళారులు ప్రవేశించకుండా,చూడాలన్నారు.సీసీఐ ద్వారా పత్తి కొనుగొలు లేకపొవడం వలన పత్తి పంటను దళారులకు 6000 నుండి 6500 కు మాత్రమే అమ్ముకొవటం వలన ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అడ్డిపావుశేరుకు అమ్ముకుంటున్నారన్నారు. జిల్లాలో పత్తి కొనుగోలు సీజన్ ప్రారంభమైన సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపొవడం వలన రైతులకు మద్దతు ధరలు దక్కని పరిస్థితి నెలకొందన్నారు. దీంతో తమ పత్తి పంట అమ్ముకోవాలనుకునే రైతులు వ్యాపారులు దళారులే దిక్కుగా మారారు.సీసీఐ నిబంధన ప్రకారం 12 శాతం కంటే ఎక్కువ తేమ ఉండే పత్తిని కొనుగోళ్లకు అనుమతివ్వరు.అయితే ఇది గతంలో 16 శాతం వరకు అనుమతి ఉండేదన్నారు. పత్తి రైతులను ఇబ్బంది పెడుతున్న వారి పై చర్యతిసుకొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# నగరంలో మున్సిపల్, ఆర్ అండ్ బి, ఆరోగ్యశాఖల అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష

## జిజిహెచ్ కు రూ.2.25 కోట్లు నిధులతో చేపట్టాల్సిన పనులపై చర్చ

## సమీక్షలో హాజరైన అర్బన్ ఎమ్మెల్యే, కలెక్టర్ ఆయా శాఖల అధికారులు






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలో మున్సిపల్ ఆర్ అండ్ బి, ఆరోగ్యశాఖల అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణ రెడ్డితో కలిసి జిల్లా ముఖ్య విభాగాలపై విస్తృత సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ, విద్యాశాఖ, ఆర్ అండ్ బి, హెల్త్ (డిఎంహెచ్ఓ) తదితర శాఖల ఉన్నతాధికారులతో అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలు కీలక అంశాలను ప్రస్తావిస్తూ సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. మున్సిపల్ శాఖ నగరంలో పనిచేయని స్ట్రీట్ లైట్లు తక్షణమే మరమ్మతు చేసి కొత్త లైట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇటీవల విడుదలైన మున్సిపల్ నిధులను పూర్తిగా సక్రమంగా వినియోగించాలని సూచించారు. నగర శానిటేషన్ పనుల్లో ఉన్న లోపాలను వెంటనే సరిదిద్ది పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సమక్షంలో కమీషనర్కు ఆదేశించారు. విద్యాశాఖ ఇందూరు నగరంలోని ప్రభుత్వ పాఠశాలలు, ముఖ్యంగా ఆడపిల్లల పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం, ఇన్ఫ్రాస్ట్రక్చర్ అప్గ్రేడేషన్, అవసరమైన అంచనాలు ప్రతిపాదనలు తక్షణమే సమర్పించాలి అని డిఇఓ ఎమ్మెల్యే ఆదేశించారు. ఆర్ అండ్ బి శాఖ టియుఎఫ్ ఐడిసి నిధులతో జరుగుతున్న పనులు ఆలస్యమవుతున్న నేపథ్యంలో, వాటిని తక్షణమే వేగవంతం చేసి పూర్తి చేయాలని చెప్పడం జరిగింది. అలాగే నగరంలోని సోనీ ఫంక్షన్ హాల్ దగ్గర బ్రిడ్జి నిర్మాణపనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. డిఎంహెచ్ ఓ శాఖ ఇందూరు నగరంలోని బస్తీ దవాఖానాల పని తీరు, సిబ్బంది హాజరు, ప్రజలకు అందుతున్న సేవల నాణ్యతపై సమగ్ర సమీక్ష జరిగింది. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ప్రభుత్వం ఇటీవల జిల్లా ఆసుపత్రి అభివృద్ధికి మంజూరు చేసిన రూ.2.25 కోట్లు నిధులతో చేపట్టాల్సిన పనులపై చర్చ జరిగింది. సంబంధిత అధికారులు టెండర్ ప్రక్రియను వేగవంతం చేసి పనులను త్వరగా ప్రారంభించాలని ఎమ్మెల్యే సూచించారు. జిజిహెచ్ మదర్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ హాస్పిటల్లో సఫీషియెంట్గా స్టాఫ్ను రిక్రూట్ చేసుకుని త్వరితగతిన ప్రారంభించాలని ఆదేశించారు. నీటిపారుదల శాఖ జిల్లాలోని కుంటలు, చెరువులు, నీటిమడుగులపై జరిగిన ఆక్రమణలపై పూర్తి నివేదికని వెంటనే సమర్పించాలి అని ఆదేశించారు. ఆక్రమణలను తొలగించే దిశగా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. పబ్లిక్ హెల్త్ అండర్ గ్రౌండ్ వర్క్స్ నత్తనడకన జరుగుతున్నాయి. నిర్దేశిత సమయంలో పనులు పూర్తి చేయాలని ఆయాశాఖల అధికారులను ఆదేశించడం జరిగింది. కొత్తగా డివిజన్కి కోటి రూపాయలు నిధులు మంజూరు అయ్యాయి. వాటి టెండర్ ప్రక్రియ త్వరతిగతిన పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది.

# ప్రగతిపథంలో దూసుకుపోతున్న దేశీయ సౌర విద్యుత్ పరిశ్రమ

(డా:సి.హెచ్.ప్రతాప్)

భారతదేశం సౌరశక్తి సామర్థ్యంలో ఠీవిగా ముందుకు దూసుకుపోతోంది. 2025 సెప్టెంబర్ నాటికి దేశంలోని స్థాపిత సౌర సామర్థ్యం సుమారు 1,27,332 మెగావాట్లుకి చేరిందిఇది పది ఏళ్ల క్రితం ఊహించలేని దూకుడు. ఇదే కాలంలో గాలి విద్యుత్తు 53 గిగావాట్లను దాటింది. మొత్తం పునరుత్పాదక సామర్థ్యం (పెద్ద జలవిద్యుత్ మినహా) 197 గిగావాట్లు చేరిందని కేంద్ర నూతన%-%పునరుత్పాదక శక్తి మంత్రిత్వ శాఖ (ఎం.ఎన్.ఆర్.? ఇ) తాజా గణాంకాలు చూపిస్తున్నాయి. దేశం 2025 ఆర్థిక సంవత్సరపు మొదటి అర్ధభాగంలోనే సుమారు 25 గిగావాట్ల కొత్త పునరుత్పాదక సామర్థ్యాన్ని జోడించిందిబీ అందులో 21.7 గిగావాట్లు సౌరమే. ఈ వేగం కొనసాగితే, 2030 నాటికి అజీర్ణ ఇంధనేతర 500 గిగావాట్ల లక్ష్యంలో సౌర భాగస్వామ్యం 280 గిగావాట్ల చుట్టుపక్కల ఉండాలనే కృతనిశ్చయం సాధ్యం కానిది కాదు. ఈ విస్తరణకు నిలకడ రావాలంటే దేశం కేవలం ఇన్స్టాలర్ కాదుసరఫరాదారుగా అవతరించాలి. గత రెండేళ్లలో దేశీయ తయారీ సామర్థ్యం భారీగా పెరిగి, మోడ్యూల్ తయారీ సామర్థ్యం సుమారు 100 గిగావాట్లకు ఎగసిందిబీ 2024 ఏడాదిలోనే 25.3 గిగావాట్ల మోడ్యూల్, 11.6 గిగావాట్ల సెల్ సామర్థ్యం కొత్తగా జోడించబడింది. ప్రభుత్వం ప్రకటించిన ఉత్పత్తి%-%అనుబంధ ప్రోత్సాహ పథకం ద్వారా 2025 జూన్ నాటికి 18.5 గిగావాట్ల మోడ్యూల్, 9.7 గిగావాట్ల సెల్, 2.2 గిగావాట్ల ఇంగాట్%-%వేఫర్ సామర్థ్యాలు కార్యరూపం దాల్చినట్టు పార్లమెంటులో వెల్లడైంది. దిగుమతుల మీద ఆధారత తగ్గుముఖం పట్టి, 2024%-%25లో మోడ్యూల్ దిగుమతుల విలువ సుమారు 2.15 బిలియన్ డాలర్లకు క్షీణించింది. ఇది సరైన దిశలో అడుగుకానీ సరఫరాదేశంగా నిలవాలంటే పరిమాణంతో పాటు నాణ్యత, నిల్వ సాంకేతికత, మరియు ఎగుమతి మార్కెట్లలో స్థిర ఒప్పందాలు అవసరం. సౌర-ఆర్థిక శ్రేణిలో భారతదేశం 'మధ్య నుంచి పై మెట్టు' దిశగా ఎగబాకాలి. కేవలం మోడ్యూల్ల అసెంబ్లీలో నిలుచిపోయకుండా, పాలీసిలికాన్ నుంచి ఇంగాట్, వేఫర్ దశల వరకు లోతైన తయారీ ఏకీకరణ సాధించడం ద్వారా మాత్రమే దీర్ఘకాలిక పోటీ సామర్థ్యం పొందగలం. ఇందుకోసం పరిశోధన, అభివృద్ధి రంగాల్లో స్థిర నిధుల కేటాయింపు, అధిక సామర్థ్య సాంకేతికతలపై సంయుక్త పరిశోధన, ప్రమాణీకరణ%-%పరీక్షా కేంద్రాలను బలోపేతం చేసి పరికరాల నాణ్యత మరియు విశ్వసనీయతను వేగంగా ధృవీకరించే వ్యవస్థ అవసరం. అలాగే, సౌర పరిశ్రమకు దీర్ఘకాలిక, తక్కువ వడ్డీ గల గ్రీన్ ఫైనాన్స్ చేరువ కావడం, ఫ్యాక్టరీల యంత్రాంగ ఆధునీకరణకు మద్దతుగా నిలుస్తుంది. ఈ అభివృద్ధి అంతర్గతంగా మాత్రమే కాక, ఎగుమతి మార్కెట్లను సైతం లక్ష్యంగా చేసుకుని, ఆఫ్రికా, దక్షిణ%-%గాటు ఆసియా, మిడిల్ ఈస్ట్ ప్రాంతాలతో ప్రభుత్వ%-%ప్రభుత్వ సరఫరా ఒప్పందాలు కుదుర్చే దౌత్య కృషి కూడా అవసరం. ఈ చర్యలు బలపడకపోతే, అంతర్జాతీయ ధరల ఒడిదుడుకులు, టెండర్ రద్దులు, ప్రసార అవరోధాలు పురోగతిని మందగిస్తాయి. అందుకే, గ్రిడ్ సేక్షన్, శక్తి నిల్వ వ్యవస్థలు (బ్యాటరీలు, పంప్డ్ హైడ్రో) మరియు ప్రసార మార్గాల విస్తరణకూ సమాంతర పెట్టుబడులు అత్యవసరం దేశీయ డిమాండ్ బలాన్ని ఎగుమతుల పునరైరూపకల్పనతో అనుసంధానం చేయాల్సిన సమయం వచ్చింది. 2025 జనవరి%-%సెప్టెంబర్ మధ్య ఉపయోగశక్తి సౌర ఇన్స్టాలేషన్లు 22.5 గిగావాట్ల దాకా చేరిన వేగం స్వాగతార్హంబీ దీన్ని రూఫ్టాప్ మరియు విపణి%-%పర సేవల (ఓపెన్ యాక్సెస్, గ్రీన్ హైడ్రోజన్) విభాగాల్లోనూ విస్తరించి డిమాండ్ స్థిరత్వం కల్పించాలి. అదే సమయంలో, దిగుమతులపై సుంకాలు మాత్రమే ఆయుధమైతే సరిపోదుబీ నాణ్యతకు ఆధారిత ప్రోత్సాహాలు, సబ్సిడీకి బదులు పనితీరుకు చెల్లింపులు, ఎగుమతి బీమా%-%రుణ హామీలు వంటి చొరవలు అవసరం. ప్రభుత్వాల తదుపరి దృష్టి స్పష్టంగా ఉండాలి: మొదట, తయారీ శ్రేణి లోతును పెంచి లోకల్ కంటెంట్ను దశల వారీగా పెంచడంబీ రెండవది, స్టోరేజ్%-%గ్రిడ్ సామర్థ్యాన్ని వేగంగా విస్తరించడయిలేకపోతే పెద్ద ఎత్తున ఇన్స్టాలేషన్లు కూడా 'కట్టెయిల్మెంట్' బారిన పడతాయిబీ మూడవది, నైపుణ్యాభివృద్ధిసెల్%-%వేఫర్ లైన్ల నిర్వహణకు ప్రత్యేక నైపుణ్య శిక్షణబీ నాలుగవది, ఎగుమతి దౌత్యంభారత మోడ్యూల్లకు బహుళ దేశాల్లో బ్యాంకబుల్ స్థాయి మార్కెట్ యాక్సెస్ కల్పించడం. లక్ష్యం ఒక్కటే: సూర్యకాంతిని దేశీయ ఫ్యాక్టరీల్లో విలువగా మార్చి, ప్రపంచానికి సరఫరా చేయడం. కిలోవాట్లను కేవలం కొనుగోలు చేసే దశను భారత్ దాటిపోయింది. ఇప్పుడు గిగావాట్లను తయారు చేసి, గిగావాట్లను ఎగుమతిచేసే దశలోకి అడుగుపెట్టాలి. ఎం.ఎన్.ఆర్.? ఇ నుంచి వస్తున్న గణాంకాలు బలంగా ఉన్నాయిబీ పరిశ్రమలోని పెట్టుబడులు, పిఎల్ఐ ప్రయోజనాలు, దిగుమతుల తగ్గుదలు %ఖశ్రీశ్రీ% పాజిటివ్ సంకేతాలు. ఇవన్నీ ఒకే కథ చెబుతున్నాయి: భారత సౌర పరిశ్రమ ఇప్పుడు 'ప్రకాశాన్ని ఉత్పత్తిగా' మార్చి, ప్రపంచ సరఫరా శృంఖలిలో మధ్యకీలకంగా నిలవాల్సిన సమయం ఇదే.

# ప్రభుత్వ విద్య బలోపేతం కై పోరాడుదాం












పిడిఎసుయు ఖమ్మం డివిజన్ 23వ మహాసభ లో వక్తల పిలుపు.

## టి.లక్ష్మణ్ పిడిఎసుయు ఖమ్మం జిల్లా అధ్యక్షులు.

## టీ.ఝాన్సీ పి వో డబ్ల్యూ రాష్ట్ర కోశాధికారి.పి.శోభ రాష్ట్ర నాయకురాలు

**అక్షర విజేత ఖమ్మం:-** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో తీసుకువస్తున్న విద్యార్థి వ్యతిరేక సంస్కరణలపై, ప్రభుత్వ విద్యారంగ బలోపేతం, సమానత్వ సమాజ స్థాపన ధ్యేయంగా భవిష్యత్ విద్యార్థి ఉద్యమాలను బలోపేతం చేయడమే జార్జ్ రెడ్డికి అర్పించే ఘనమైన నివాళులని పిడిఎసు యు డివిజన్ మహాసభలో పాల్గొన్న వ్యక్తులు అన్నారు. స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం నిర్వహించిన పిడిఎసు యు 23 వ మహాసభను పి డి యస్ యూ ఖమ్మం జిల్లా నాయకులు సాధిక్ అధ్యక్షతన నిర్వహించి ముందుగా అమర వీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యవక్తగ టి.లక్ష్మణ్ పిడిఎసు యు ఖమ్మం జిల్లా అధ్యక్షుడు.టి.ఝాన్సీ పి వో డబ్ల్యూ తెలంగాణ రాష్ట్ర కోశాధికారి. పి. శోభ రాష్ట్ర నాయకురాలు.మాట్లాడుతూ 1960 దశకం చివరిలో దేశంలో, ప్రపంచంలో వ్యాపించిన అనేక సామ్రాజ్యవాద వ్యతిరేక, ప్రజాతంత్ర, జాతి విముక్తి విప్లవోద్యమాల ప్రభావంతో, ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా పి.డి.ఎస్.యు పురుడు పోసుకున్నదని అన్నారు. జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కొలా శంకర్, చేరాలు, రంగవల్లి, వరహాలు, రమణయ్య, సాంబయ్య లాంటి ఎందరో విప్లవ విద్యార్థి వీరులు విద్యార్థుల హక్కుల కోసం, శాస్త్రీయ విద్య, సమ సమాజ స్థాపన ధ్యేయంగా విద్యార్థి ఉద్యమంలో అమరులైనారని తెలియజేశారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా కాషాయీకరించేందుకు, దుర్మార్గపూరిత సంస్కరణలకు పూనుకుంటోందని, విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతూ పూర్తిగా వ్యాపారమయంగా మార్చి, పేద వర్గాలకు విద్య అందకుండా కుట్రపూరిత చర్యలు చేస్తుందన్నారు. దేశంలోని విశ్వవిద్యాలయాల అభివృద్ధికి సరిపడా నిధులు కేటాయించకుండా, ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి ఎంపిక నాణ్యమైన పరిశోధనలు జరగకుండా, విశ్వవిద్యాలయాలన్నీ సంక్షోభంలో కూరుకుపోతున్నాయని అన్నారు. మోడీ ప్రభుత్వం బడుల అభివృద్ధిని విస్మరించి గుడుల అభివృద్ధికి పూనుకుంటున్నదని తీవ్రంగా ఆక్షేపించారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వవలసిన 8,600 కోట్ల రూపాయల పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుండా, పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటము ఆడుతూ ఉన్నత విద్య భవిష్యత్తును కాలరాస్తుంది. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ సంక్షేమ రెసిడెన్షియల్ విద్యార్థులకు సొంత భవనాలు లేకపోవడంతో విద్యార్థులు అనేక మౌలిక సమస్యలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ విద్యా సంస్థలు, సంక్షేమ హాస్టల్లపై రాష్ట్ర ప్రభుత్వం, నియంత్రణ లోపం వలన అనేక సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. 23వ మహాసభ సందర్భంగా నూతన డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు.. నూతన అధ్యక్ష కార్యదర్శులుగా సాదిక్, యశ్వంత్ తో పాటుగా ఉపాధ్యక్షులుగా సందీప్, హరీష్, నజీర్. సహాయకార్యదర్శులుగా పృథ్వి, అశోక్, ప్రణవ్ కోశాధికారిగా మహేష్. తో సభ్యులుగా వెంకటేష్, స్టాలిన్, శ్రీను, వరుణ్, సుశాంత్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.శషష

# నవంబర్ 15 న స్పెషల్ లోక్ అదాలత్



## జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారత లక్ష్మీ, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజల విస్తృత ప్రయోజనాలకు పెద్దపీఠ వేస్తు నవంబర్ 15న కోర్టు ప్రాంగణాలలో స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్ పర్సన్ జి.వి.ఎన్ భారత లక్ష్మీ తెలిపారు. శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలోని తన చాంబర్లో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య న్యాయసేవ సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్ భాస్కర్ రావులతో కలిసి విలేఖరులతో మాట్లాడారు. రాజీపడదగిన 1328 క్రిమినల్ కేసులను గుర్తించామని, వాటిని లోక్ అదాలత్ బెంచ్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విబేధాలు వచ్చినప్పుడు సర్దుకుని రాజీమార్గంలో వెళ్లడమే ఉత్తమమని పేర్కొన్నారు. ఆర్మూర్ , బోధన్ కోర్టు ప్రాంగణాలతో పాటు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో ప్రత్యేక లోక్ అదాలత్ జరుగుతుందని ఆమె వివరించారు. లోక్ అదాలత్ వైపు వెళ్లే మార్గానికి కక్షిదారులను ప్రోత్సహించాలని పౌర సమాజానికి జిల్లా జడ్జి విజ్ఞప్తి చేశారు. మనిషి సంఘజీవి అని సమాజంలో అందరితో కలిసి శాంతియుతంగా జీవించే సమయాలలో సమస్యల విషవలయంలో చిక్కుకోరాదని ఆమె అన్నారు. శాంతియుత సహజీవనమే ప్రజల జీవన విధానంగా మారాలని ఆమె సూచించారు. ప్రజల న్యాయపరమైన వివాదాలు, త్వరితిగతిన రాజీపద్ధతి విధానంలో పరిష్కరించుకోవడానికి న్యాయసేవల చట్టం అత్యుత్తమని జిల్లా జడ్జి భారత లక్ష్మీ తెలియజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ స్పెషల్ లోక్ అదాలత్ కు పోలీసుశాఖ సంపూర్ణ మద్దతునిస్తూ, విజయవంతానికి కృషి చేస్తుందని తెలిపారు. చిన్నచిన్న క్రిమినల్ కేసులు, క్షణిక ఆవేశంలో చేసిన రాజీ పడదగిన కేసులు స్పెషల్ లోక్ అదాలత్ పరిష్కరించుకోవాలనిఆయన కోరారు. తెలంగాణ రాష్ట్రహైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆపరేష్ కుమార్ సింగ్ మానస పుత్రిక " స్పెషల్ లోక్ అదాలత్ " అని ఆయన అభివర్ణించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారత లక్ష్మితో కలిసి, సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక లోక్ అదాలత్ విజయవంతానికి ప్రత్యేక కార్యాచరణతో కలిసి నడుస్తున్నామని ఆయన అన్నారు. అందరి దారులు ప్రత్యేక లోక్ అదాలత్ వైపు కదలాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అకాక్షించారు. తదుపరి న్యాయసేవ సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్ భాస్కర్ రావు మాట్లాడుతూ న్యాయవాదులను , న్యాయమూర్తులను , పోలీసు అధికారులను సమన్వయం చేసుకుంటు న్యాయ వివాదాలను న్యాయార్థుల అభీష్టం మేరకు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ ధ్యానాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జాలే నరసింహారెడ్డి





**అక్షరవిజేత, దేవరకొండ :** దేవరకొండ పట్టణంలోని 18 వార్డులో శ్రీశ్రీశ్రీ ధ్యానాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ధ్యానాంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రియతమ నాయకులు జాలే నరసింహారెడ్డి పీసీసీ సభ్యులు పి ఎ సి ఎస్ అనంతరం నరసింహారెడ్డి దేవరకొండ ప్రాంత ప్రజలపై ధ్యానాంజనేయ స్వామి వారి ఆశీస్సులు ఉండి సకాలంలో వర్షాలు కురిసి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో అంజి గౌడ్, మాజీ ఎంపీపీ పార్వతీ చందు నాయక్, సత్తిరెడ్డి, ఇప్ప తిరుపతి రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు

## నవీపేట్ మండలం మిట్టాపూర్ శివారులో మహిళ దారుణ హత్య

సంఘటన స్థలాని పరిశీలించిన పోలీస్ కమీషనర్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలం మిట్టాపూర్ శివారులో మహిళ దారుణ హత్య సంఘటన సంచలనం కలిగించింది. శనివారం నవీపేట్ మండలంలోని మిట్టపూర్ శివారులోగుర్తు తెలియని మహిళా (20-40 సం.) హత్య జరిగిన సంఘటన ప్రాంతాన్ని నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య పరిశీలించడం జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు ఓ మహిళను దారుణంగా హత్య చేసి తల, కుడి చేయి మణికట్టు వరకు లేకుండా కనిపించిన మృతదేహం గుర్తించారు. ఈ హత్య సంఘటనలో నిందితులను పట్టుకునేందుకు హుటాహుటిన 10 స్పెషల్ టీమ్ లను రంగంలోకీ దించారు. ఈ సందర్భంగా డాగ్ స్కార్డ్, క్లూస్ టీమ్ వారు క్లూస్ కోసం ఆధారాలు సేకరించినారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఏసిపి రాజా వెంకటరెడ్డి, నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, నవీపేట ఎస్సై సిహెచ్.తిరుపతి దితరులు పాల్గొన్నారు.

## ఓసి త్రీ ఎదుట బైఠాయించిన కొండంపల్లి గ్రామభూనిర్వాసితులు



**అక్షర విజేత,గణపురం :** గణపురం మండలం కొండంపల్లి గ్రామంలో సింగరేణి కింద తీసుకున్న భూమిలో 18 ఎకరాల భూమికి ఎలాంటి నష్టపరిహారం చెల్లించలేదు ఎందుకు చెల్లించలేదని అడగగా భూమి యొక్క పట్టా కలుస్తలేదని అట్టి భూమికి నష్టపరిహారం ఆపడం జరిగిందని సింగరేణియజమాన్యం చెప్తున్నారు.ఇదే పద్ధతిలో ఇంతకుముందు ఉన్న కలెక్టర్ ఎంక్వయిరీ చేసి నష్టపరిహారం ఇవ్వడం జరిగింది. కానీ ఇప్పుడు అలా చేయడానికి వీలులేదని గత ఆరు నెలల నుండి నష్టపరిహారం ఇవ్వకుండా ఆపుతున్నారు పాత కలెక్టర్ కి ఒక జీవో ఇప్పుడున్న కలెక్టర్ కి ఒక జీవో ఉంటుందా అని రైతులు ఆందోళన చెందుతున్నారు. దానికి నిరసనగా భూములకు నష్టపరిహారం పై కలెక్టర్ స్పందించి ఇవ్వవలసిందిగా కోరుతున్నారు. అదేవిధంగా శనివారం రోజు ఓసి త్రీ ఎదుట నిరసనతెలియజేయగా సింగరేణి ఎస్టేట్ ఆఫీసర్ వచ్చి మిమ్మల్ని కలెక్టర్ దగ్గరికి తీసుకెళ్తాను మీ సమస్య పరిష్కారం చేస్తాను అని హామీ ఇవ్వడంతోధర్నావిరమించుకోవడం జరిగింది. సోమవారం నాడు కలెక్టర్ తో మాట్లాడించి మాకు న్యాయం చేయకపోతే మళ్లీ ఆందోళనకు దిగుతామని ఈ సందర్భంగా భూ నిర్వాసితులు తెల్పడం జరిగింది .

## తమ భూములను కాపాడాలంటూ ఎమ్మెల్యే, ఆర్డిఓకు వినతి





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** అవినీతి అక్రమదారుల నుండి తమ భూములను కాపాడాలంటూ ఎమ్మెల్యే, ఆర్డిఓకు బోడకొండ భూ బాధితులు అందజేశారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం బోడకొండ రెవెన్యూ గ్రామ పరిధిలోని గిరిజన రైతులు శనివారం ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డికి, రెవెన్యూ డివిజనల్ అధికారి అనంత రెడ్డికి తమ యొక్క గ్రామ పరిధిలోని సుమారు రెండువేల ఎకరాల భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ నుండి అన్యాయంగా లాక్కుని పోలీసు కేసులు బనాయించి భయభ్రాంతులకు గురి చేస్తూ తమ యొక్క తాత ముత్తాతల నుండి కాపాడుకుంటూ వస్తున్న భూములకు అన్యాక్రాంతం చేసి, కంచె వేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. కావున తమ యొక్క భూములకు భద్రత కల్పించాలని భరోసా కోరుతూ వినతి పత్రాలను అందజేశారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

సిపిఎం మండల కార్యదర్శి నల్లా వెంకటయ్య



**అక్షరవిజేత, దేవరకొండ :** దేవరకొండ మండలం లో అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారికి నష్టపరిహారం అందించాలన్నారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వరి రైతుల పంటలు వతడిసి ముద్దయి రైతుల కష్టార్జిత పంట నష్టపోతున్నదని సిపిఎం దేవరకొండ మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు దేవరకొండ మండలం బీమనపల్లి గ్రామంలో పంట పరిశీలనకు వెళ్లిన సిపిఎం మండల కమిటీ బృందం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరైతులు తమ రక్తం చెమటతో పండించిన వరి ధాన్యం తడిసి ముద్దయిందని తెలిపారు. సరైన వసతులు, భూమి సదుపాయాలు లేక తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం తిరస్కరించడం అన్యాయం రైతుల పక్షాన ప్రభుత్వం నిలబడి వెంటనే ఆ ధాన్యాన్ని కొనుగోలు చేయాలి మ్యాచర్ పేరుతో వారాల తరబడి రైతులను కేంద్రాల్లో వేధించడం సరికాదు అని అన్నారు తేమ శాతాన్ని పెంచి తడిసిన ధాన్యాన్ని సడలింపుతో కొనుగోలు చేయాలని,రైతులకు కనీసం పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రైతులు తమ జీవితాధారం అయిన పంటను రక్షించుకోలేని పరిస్థితి నెలకొంది.ప్రభుత్వం తక్షణమే ముందుకు వచ్చి నష్టపోయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి.లేనిపక్షంలో రైతులు నిరసనలకు దిగే పరిస్థితి వస్తుంది అని అన్నారు తక్షణమే అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకునే అండగా నిలబడాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బిజిలి లింగయ్య, ఎండి రహీం పాదనబోయిన జ్యోతి, నల్లా శ్రీను,మైనం మైనం నరసింహ,బుడిగ వెంకటేష్, శివలిగాం,మాసారం అంజయ్య, ఉలువాయి ఆంజనేయులు వెంకులు,పేర్ల ఆంజనేయులు, దుబ్బబోత్రయ్య,తదితరులు పాల్గొన్నారు

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని అమ్మాలి

మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి, జిల్లా సహకార అధికారి నాగార్జున





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి, జిల్లా సహకార అధికారి నాగార్జున పేర్కొన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా మొమిన్ పేట్ పిఎసిఎస్ కార్యాలయంలో పిఎసిఎస్ చైర్మన్ బండ విష్ణువర్ధన్ రెడ్డి అధ్యక్షతన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని, కామన్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మొక్కజొన్న క్వింటాలుకు 2400 రూపాయలు గిట్టుబాటు ధర లభిస్తుందని, తేమశాతం 14శాతం ఉండాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని పకడ్బందీగా అమలు పరుస్తున్న సందర్భంగా గ్రామీణ ప్రాంత రైతులు సహకార సంఘాల ద్వారా ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతులు సహకార సంఘాల ద్వారా అందిస్తున్న ఎరువులను, విత్తనాలను, క్రిమిసంహారక మందులను కొనుగోలు చేసుకుని లబ్ధి పొందాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్ రామకృష్ణ, సీనియర్ ఇన్స్పెక్టర్ కిరణ్ మై, జూనియర్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ అలీ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, పిఎసిఎస్ సీఈవో శేఖర్, సిబ్బంది బాలయ్య, రవికుమార్, రమేష్, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన సుదర్శన్ రెడ్డిని అభినందించిన సిఎం, పిసిసి అధ్యక్షుడు

సిఎం ఎ.రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా బోధన్ ఎమ్మెల్యే



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి. సుదర్శన్ రెడ్డి శనివారం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని జుబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈసందర్భంగా ఆయన ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, నిజామాబాద్ జిల్లాకు చెందిన రాష్ట్ర ఖనిజభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్,జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్,మాజీ ఎమ్మెల్సి అరికెలా నర్సారెడ్డి, నూడ చైర్మన్ కేశ వేణు, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి నాగేష్ రెడ్డి, బాల్కొండ కొ ఆర్డినేటర్ సునీల్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులతో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఈ సందర్భంగా పి.సుదర్శన్ రెడ్డిని సిఎం తదితరులు అభినందించారు.

## జూబ్లీహిల్స్ ప్రచారంలో పొంగులేటి కోరం, తో పాటు పాల్గొన్న మల్లి బాబు యాదవ్





**అక్షర విజేత ఖమ్మం :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ప్రచారానికి కేవలం 9 రోజులు మాత్రమే ఉన్నందున అధికార ప్రతిపక్ష పార్టీల ప్రచారం ఉధృతంగా సాగుతోంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ఖమ్మం జిల్లా నుండి అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అఖిలభారత యాదవ మహాసభ నాయకులు భారీ ఎత్తున పాల్గొని జూబ్లీహిల్స్ రేహమత్ నగర్, ఇందిరానగర్ కృష్ణానగర్ యూసఫ్ గూడ ప్రాంతాలలో, శనివారం నాడు ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ జెడ్పిటిసి , అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, యాదవ సంఘ%శీ% నాయకులు పాల్గొన్నారు. నవీన్ యాదవ్ గెలుపు నామినేషన్ వేసిన రోజే ఖాయమైందని, అత్యధిక మెజారిటీ లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తున్నామని, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం మోసాలతో అవినీతికి పాల్పడిందని, కాళేశ్వరం ప్రాజెక్టు ను ఏటీఎంగా వాడుకుందని, తెలంగాణ సెంటిమెంటును అడ్డుపెట్టుకొని అధికారంలో కి వచ్చి ప్రజలను నిలువు దోపిడీ చేసి, మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని, ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా ఇచ్చిన మాటకు కట్టుబడి 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని, సానుభూతితో ఓట్లు వేయడం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదని, స్థానికతకు అభివృద్ధికి ఓటు వేయాలని పొంగులేటి, కోరం ఓటర్లను అభ్యర్థించారు. రాజకీయాలు పార్టీలు వర్గాలకతీతంగా ప్రతి యాదవుడు నవీన్ యాదవ్ కు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె గౌస్, జానీ బాయ్,బడే సాబ్, బార్ల బాబురావు కొప్పుల శ్రీనివాసరావు, పుట్టా ఉపేందర్,చిన్న వెంకటరమణ, పల్లెబోయిన శ్రీనివాస్, శేఖర్, వరదబోయిన నరసింహారావు ప్రతాప్ సాయి యాదవ్, చిలకల రామకృష్ణ దేగల రాజు చిలకల వెంకటేశ్వర్లు, పద్మా యాదవ్, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## చాతుర్మాస్య దీక్షా విరమణ కార్యక్రమం

శ్రీ శివరామ దీక్షిత అచల గురుపీఠ సాంప్రదాయకము




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గురు బ్రహ్మ గురు విష్ణు గురుదేవో మహేశ్వర గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురువే నమః గురు శిష్య అనుసంధానానికి ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటుందని శ్రీ దయానంద పటపత్రశాయి శ్రీ నిర్మలానంద రామచంద్రయ్య అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా నవాబ్ పెట్ మండల పరిధిలోని ఆర్కతల గ్రామ శివారులో ఆషాఢ శుద్ధ ఏకాదశి సందర్భంగా జూలై 6 నుండి నవంబర్ 1 వరకు నాలుగు మాసాల పాటు కఠోరమైన దీక్షను కొనసాగించారు. నాలుగు నెలల దీక్ష అనంతరం గురుభక్తుల, పెద్దల సమక్షంలో విరమించుకున్నారు. ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని, గురువును మించిన దైవం లేదని, గురువు చెప్పిన సూక్తులను పాటిస్తూ సమాజంలో మెలగాలని అన్నారు. ప్రతి ఒక్కరూ మద్యం, మాంసాహారానికి దూరంగా ఉండాలని, శాఖాహారమే భుజించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రయ్య దంపతులు, విజయ్ దంపతులు, లక్ష్మీ దంపతులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి, గురుభక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన భజన మండలి భక్తులచే భజన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఇందూరు నుంచి పవిత్రమైన శబరిమల అయ్యప్ప ఆలయం వరకు మహా పాదయాత్ర

పాదయాత్రను ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఇందూరు నగరం అయ్యప్పస్వామి ఆలయం నుండి కేరళలోని పవిత్రమైన శబరిమల అయ్యప్ప ఆలయం వరకు సుమారు 1500 కి.మీ మహా పాదయాత్రకు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. శనివారం ఇందూరు పట్టణం నుండి కేరళలోని పవిత్రమైన శబరిమల అయ్యప్ప ఆలయం వరకు స్వాముల మహా పాదయాత్రను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ “భక్తి, నియమ నిష్టలు మన భారతీయ సంస్కృతికి ఆధ్యాత్మిక పునాది. నిజామాబాద్ నుండి కేరళ వరకు జరుగుతున్న మహా పాదయాత్ర అనేది కేవలం భౌతిక ప్రయాణం మాత్రమే కాదు, అది ఆంతరిక సాధన, ఆత్మీయ మార్గం. ఇలాంటి పాదయాత్రలు యువతలో ధార్మిక చైతన్యాన్ని, నియమశీలతను పెంపొందించడంతో పాటు, సమాజంలో ఐక్యతను బలపరుస్తాయని అన్నారు. అయ్యప్ప స్వామి భక్తుల పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేసే శక్తి, ప్రసాదించాలని ఆ మణికంఠుడిని ప్రార్థిస్తున్నాను. అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరిపైనా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలిపారు. ఈ మహా పాదయాత్రలో పురంశెట్టి నంద కిషోర్, నూరు రాజేందర్, వేణు, సాయిరెడ్డి, సుధాకర్, దీపక్, గంగా ప్రసాద్ తదితర భక్తులు పాల్గొంటున్నారు. వీరందరూ శబరిమల స్వామి దర్శనం కోసం నిజామాబాద్ నుంచి సుమారు 1500 కి.మీ. దూరాన్ని పాదయాత్రగా పూర్తి చేయనున్నారు. ప్రారంభ కార్యక్రమంలో స్థానిక భక్తులు, ప్రజా ప్రతినిధులు, అయ్యప్ప సేవా సంఘ సభ్యులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొని అయ్యప్ప స్వామి నామస్మరణతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## నూతన వధూ-వరులను ఆశీర్వదించిన శెట్టి రంగారావు



**అక్షర విజేత ఖమ్మం:-** నగరం లోని 58 డివిజన్ రాపర్తి నగర్ వాస్తవ్యులు వీరమల్ల మున్నయ్య-శ్రీదేవి దంపతుల కుమారుడు జీవన్ సాయి-గాయత్రిల వివాహం తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతి నందు జరిగింది.. నేటిరోజు వారి స్వగృహం రాపర్తి నగర్ 2 నందు రిసెప్షన్ కార్యక్రమంకు హాజరయ్యి నూతన వధువరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు.

## పెండింగ్లో ఉన్న పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**అక్షర విజేత ఖమ్మం:-** తెలంగాణ పెన్షనర్ల పెండింగ్ లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం అధ్యక్షుడు సీతారాములు డిమాండ్ చేశారు.శనివారం తెలంగాణ సంక్షేమ శాఖల విశ్రాంతి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ మరియు ఆఫీసర్ల అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనం ఏ దులాపురం పరిధిలోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు . ఉద్యోగుల పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమవుతుందని ఆయన అన్నారు, పిఆర్సి, డి ఏ లు, మంజూరు చేయడంలో జాప్యం చేస్తుందన్నారు అలాగే హెల్త్ స్కీమ్ ను అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు. ఈనెల ఏడో తారీఖున హైదరాబాద్ లో నిర్వహిస్తున్న పెన్షనర్ల ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఆత్మీయ సమ్మేళనంలో సీనియర్ సిటిజనులకు, ఇటీవల పదవి విరమణ పొందిన ఉద్యోగు లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిచ్చిరెడ్డి గంగయ్య పి సుదర్శన్ వెంకట నరసమ్మ యాస వెంకటేశ్వరావు రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మై భారత్ ఖమ్మం ఆధ్వర్యంలో “అమ్మ పేరు మీద ఒక మొక్క” కార్యక్రమం

దరిపల్లి అనంతరాములు ఇంజనీరింగ్ కళాశాలలో







**అక్షర విజేత ఖమ్మం:-** మై భారత్ ఖమ్మం ఆధ్వర్యంలో, డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల గ ఆదేశాల మేరకు, అకౌంట్స్ అండ్ ప్రోగ్రాం ఆఫీసర్ కమరతపు భానుచందర్సహకారంతో, శ్రీ సాయి గణేష్ యూత్ క్లబ్ అధ్యక్షురాలు కడారి ఉష గారి నేతృత్వంలో “ఒక పేడ్ మాకే నామ్” కార్యక్రమం భాగంగా దరిపల్లి అనంతరాములు ఇంజనీరింగ్ కళాశాలలో మొక్కలు నాటడం, వ్యాసరచన (ఎస్సే రైటింగ్), ప్రతిజ్ఞ (ప్లేడ్జి టేకింగ్), అవగాహన కార్యక్రమం (అవేర్నెస్ ప్రోగ్రాం) మరియు ర్యాలీ నిర్వహణ కార్యక్రమాలు విజయవంతంగా చేపట్టబడ్డాయి.ఈ కార్యక్రమానికి సహకరించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్ గారికి, చిరంజీవి గారికి మరియుకళాశాలయాజమాన్యానికి మై భారత్ ఖమ్మం వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతర వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం:-** నవంబర్ 5 నుండి ప్రారంభమయ్యే ఆరుట్ల బుగ్గరామలింగేశ్వర స్వామి జాతర (బుగ్గజాతర) ఉత్సవాల సందర్భంగా అందుకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు ఆరుట్ల మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి, గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ, మార లక్ష్మణ్, కంబాలపల్లి బుగ్గరాములు, కోరే బాబు, పాండాల శ్రీనివాస్, రావుల నాగరాజు, భాస్కర్, రైనా, ఎండి అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ సీటు సాధించిన నిశితకు సన్మానం



**అక్షర విజేత ఇల్లంతకుంట:** ఇల్లంతకుంట గ్రామానికి చెందిన బొంగోని నిశిత ఎంబీబీఎస్ సీటు సాధించిన సందర్భంగా గ్రామ గౌడ సంఘ సభ్యులు శనివారం గౌడ సంఘ భవనంలో ఆమెను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి రాజు కూడా నిశితను సన్మానించారు. గౌడ సంఘం అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి రాజు మాట్లాడుతూ మొదటి దశలోనే నిశిత ఎంబీబీఎస్ సీటు సాధించడం గౌడ సంఘానికి గర్వకారణం. గ్రామ యువత ఆమెను ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య, ఉపాధ్యక్షుడు అంతటి రమేష్, మాజీ ఎంపీటీసీ కొయ్యడ భాస్కర్, అంతటి శ్రీకాంత్, బండారి నర్సయ్య, ముత్యం మల్లయ్య, సుదగోని నాగేంద్ర, అంతటి రాజయ్య, ఓల్లాల నాగరాజు, సల్లూరి సాయి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు అర్హత సాధించిన భీమవరం పాఠశాల విద్యార్థులు





**అక్షర విజేత ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం మండలం స్థాయి పోటీలలో అక్టోబర్ 15 ,16 తేదీలలో మండల స్థాయి పోటీలు నిర్వహించగా ఆ పోటీలలో భీమవరం పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి కైవాసం చేసుకున్నారు. శనివారం వారి వారి ప్రతిభ ఆధారంగా అండర్ 17 కబడ్డీ జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థులను ఎంపిక చేయటం జరిగిందని ప్రధానోపాధ్యాయులు ఒక ప్రకటనలో తెలిపారు. బాలుర విభాగంలో శీలం అభిలాష్ రెడ్డి, పి లీలా ప్రసాద్ రెడ్డి, పి సుధీర్ కుమార్ అర్హత సాధించగా,బాలికల విభాగంలో నుంచి శీలం తేజశ్రీ,పర్వీన్, హర్షిని అర్హత సాధించారన్నారు.నవంబర్ రెండవ తేదీన ఖమ్మం పటేల్ స్టేడియంలో బాలురకు పోటీలునిర్వహిస్తారని ,మూడవ తేదీన,తనికెళ్ళలో బాలికల విభాగంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారన్నారు. విద్యార్థులను క్రమశిక్షణతో తరిఫీదిస్తూ బలమైన జట్టుగా తీర్చిదిద్ది మండలంలో జరిగిన పోటీలలో ప్రథమ బహుమతి సాధించడంలో వ్యాయామ ఉపాధ్యాయుడు నరాల సాంబశివరెడ్డి శ్రమ,పట్టుదల, కృషి, ఫలితమే బహుమతులు సాధించగలిగారని ఈ సందర్భంగా ఆయన్ను ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ కొనియాడారు. అదే ఉత్సాహంతో ,సత్తా తో, ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో కూడా తమ విద్యార్థులు బహుమతులు తీసుకొస్తారని, స్కూలుకు,మండలానికి పేరు ప్రఖ్యాతులు తీసుకొస్తారని సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల సిబ్బంది,గ్రామస్తులు అభినందించారు

# నిర్ణీత నమూనాలో తుఫాన్ నష్ట అంచనా నివేదిక సమర్పించాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ.

నవంబర్ 6 నాటికి పంట నష్టం అంచనాలను తయారు చేయాలి.

మొంథా తుఫాన్ నష్టం అంచనాల తయారీపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్లు.





**అక్షర విజేత ఖమ్మం :** నిర్ణీత నమూనాలో తుఫాన్ నష్టం అంచనా నివేదిక సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి మొంథా తుఫాన్ నష్టం అంచనాల నివేదికలు తయారీపై సంబంధిత అధికారులతో శనివారం సమీక్షించారు.

**ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ**

మొంథా తుఫాన్ కారణంగా ఖమ్మం జిల్లాలో జరిగిన పంట నష్టం వివరాలు నిర్ణీత నమూనాలో నవంబర్ 6 నాటికి అందించాలని, వ్యవసాయ అధికారులు, ఏ.ఈ.ఓ. క్షేత్ర స్థాయిలో రైతుల పొలాలను సందర్శించి పక్కాగా నివేదిక తయారు చేయాలని, ఏ ఒక్క నష్టపోయిన రైతు మిగలకుండా ప్రతి ఒక్కరిని కవర్ చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి రోడ్లు ఎంత మేరకు మరమ్మత్తులకు గురైందనే అంశాలను క్షేత్ర స్థాయి పరిశీలన చేసి పూర్తి ఆధారాలతో నివేదిక సిద్దం చేయాలని, తాత్కాలిక మరమ్మత్తులు, శాశ్వత మరమ్మత్తులకు ఎంత వ్యయం అవుతుందో అంచనాలతో సహా వివరాలు సమర్పించాలని తెలిపారు.విద్యుత్ శాఖ సంబంధించి దెబ్బతిన్న పోల్స్, ట్రాన్స్ ఫార్మర్ వివరాలు అందించాలని అన్నారు. నీటి పారుదల శాఖ పరిధిలో దెబ్బతిన్న చెరువులు, కాల్వలు, నీటివనరుల వివరాలు సమర్పించాలన్నారు. ఇతర నిర్మాణాలు, దెబ్బతిన్న ఇండ్ల సంఖ్య, చనిపోయిన పశువులు, గొర్రెలు, పౌల్ట్రీ తదితర వివరాలను పక్కాగా తయారుచేసి నష్టపోయిన ప్రజలకు ప్రభుత్వం అందించే సహాయం చేరేలా చూడాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

**సమీక్ష లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ**

జిల్లాలో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న రోడ్లు అందుబాటులో ఉన్న నిధులతో తాత్కాలిక మరమ్మత్తులు చేసేందుకు గల అవకాశాలను పరిశీలించి నివేదిక సమర్పించాలని అన్నారు. ఎస్.డి.ఆర్. ఎఫ్, ఎన్.డి.ఆర్.ఎఫ్. నిధులు ఎంత వరకు అవసరం అవుతాయో పక్కా సమాచారంతో వివరాలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, సిపిఓ ఏ. శ్రీనివాస్, ఇర్రిగేషన్, ఆర్ అండ్ బి, పీఆర్ ఎస్ఇ లు ఎం. వెంకటేశ్వర్లు, యాకుబ్, వెంకట్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ సరిత, ఎన్పిడిసిఎల్ డిఇ రామారావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకి ఇళ్ల ప్రొసీడింగ్స్ అందజేసిన కాంగ్రెస్ నాయకులు





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మండల ఎలిమినేడు గ్రామంలో శనివారం తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు ఎలిమినేడులో కొత్తగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకి ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఒక ఇల్లు కూడా ఇవ్వలేదు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రెండు సీసీ రోడ్లు ప్రారంభించారు. సీఎం రిలీఫ్ ఫండ్ కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ మంకాల శేఖర్ రెడ్డి, పట్నం శివశంకర్, పొగాకు స్వామి, గట్టు జంగయ్య, ఆర్క బలరాం, ఇక్క గట్టు, బాషా, నీట్టు బాలయ్య, ఆర్క సురేష్ ఇక్క మహేందర్, గజ్జల శివ, గ్రామ శాఖ అధ్యక్షుడు విఠల యాదగిరి, సెక్రటరీ రవి తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు వడ్డెబోయిన బ్రదర్స్



**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం నగరంలోని పాకబండ బజార్ ప్రముఖులు కఠారే శ్రీను విజయలక్ష్మి దంపతుల కుమార్తె మాధురి కౌశిక్ ల వివాహం పోలీస్ కళ్యాణ మండపం లో జరిగిన వేడుకలో రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు కాంగ్రెస్ నాయకులు వడ్డెబోయిన శంకర్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు దాసరి పూర్ణ నాగిశెట్టి రాధాకృష్ణ కోశాధికారి రాకొండే కృష్ణ డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఎలగందుల శ్రీనివాస్ రావు గోజే వీరన్న కఠారే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బారికేషన్ బోర్డులను అందజేసిన బిఆర్ఆర్ ఫౌండేషన్



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతుండటం వలన రోడ్డు ప్రమాదల నివారణకు బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి ఆదేశాల మేరకు ఫౌండేషన్ సభ్యులు ఆరు బారికేషన్ బోర్డులను శనివారం పోచారం బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు గొరిగే రమేష్ కు అందించారు. ఈ సందర్భంగా గొరిగే రమేష్ మాట్లాడుతూ.. ప్రయాణికులకు ఏటువంటి ప్రమాదం జరగకుండా బారికేషన్ బోర్డులు పెట్టినందుకు హర్షం వ్యక్తం చేస్తూ బూడిద రామ్ రెడ్డి బిఆర్ఆర్ ఫౌండేషన్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోచారం గ్రామ మాజీ సర్పంచ్ కందికంటి ప్రభాకర్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు గోరిగే రమేష్, జగదీష్ లింగం, అన్వర్, జ్ఞానేశ్వర్, చందు చారి, చంటి తదితరులు పాల్గొన్నారు.

# రామకోటి రామరాజు ఆధ్యాత్మిక సేవలు అమోఘం

రామకోటి సంస్థ ఆధ్వర్యంలో భద్రాచల కరపత్రాలు ఆవిష్కరించిన గజ్వేల్ ఏసిపి నర్సింలు



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని నిరంతరం రామనామాన్ని లిఖింపజెపిస్తున్న శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఆధ్వర్యంలో భద్రాచల దేవస్థానంలో కార్తీకమాసంలో జరిగే పత్యేక పూజల కరపత్రాలు శనివారం నాడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గజ్వేల్ ఏసీపీ నర్సింలు (అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్) పాల్గొని కర పత్రాలు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ భద్రాచల దేవస్థానంలో వైభవోపేతంగా జరిగే కార్తీకమాస ప్రత్యేక పూజలు సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తున్నా వాటికి సంబందించిన కరపత్రాలు ఆవిష్కరించడం అభినందనీయం అన్నారు. రామకోటి రామరాజు చేస్తున్న నిరంతర రామభక్తి అమోగం అని కొనియాడారు. రామ నామం అమోఘమైందన్నారు. ప్రతి భక్తుడు ఆధ్యాత్మిక వైపు నడిచి మంచి మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు,తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి,పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు గాడిపల్లి అనూప్, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మరాఠి కృష్ణమూర్తి, తూర్పింటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వే బ్రిడ్జ్ పనిలో లేకపోవడంతో వాహనదారుల ఇబ్బందులు




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** బోయినిపల్లి అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో సౌకర్యాలు ఉన్నా..వినియోగానికి నోచుకోవడం లేదని స్థానికులు ఆరోపణలు వస్తున్నాయి. ఈ కారణంగా మార్కెట్ కు రావాల్సిన ఆదాయం మరో చోటికి దారి మల్లుతోంది. లక్షల రూపాయలు ఖర్చు చేసి నిర్మానించిన వే బ్రిడ్జ్ నిర్వహణ లోపంతో పడకేసింది. దీనితో మార్కెట్ కు వస్తున్నా వేల వాహనాలు మరో చోటికి వెళ్లాల్సి వస్తుందని వాహన దారులు తెలిపారు. వే బిల్ కోసం మార్కెట్ నుంచి బయటకు వెళ్లి రావడం తో సమయం వృధా అవుతోందని, ఇటు ట్రాఫిక్ సమస్య తప్పడం లేదనన్నారు. ఇక మార్కెట్ లో మురుగు ఎరులై పారుతున్నా పట్టించుకున్న వారు లేరు. మరోవైపు స్థానికంగా పనిచేస్తున్న భద్రతా సిబ్బంది సైతం ట్రాఫిక్ నియంత్రణ చేయడం లో వైఫల్యం చెండటంతో వాహనదారులకు తిప్పలు తప్పడం లేదని వాపోయారు.

# అక్షర విజేత ఎఫెక్ట్ 24 గంటల్లో పని పూర్తి చేసిన రేవల్లి మండల విద్యుత్ అధికారి శ్రీశైలం

పడిపోతే ప్రమాదమే అనే కథనానికి స్పందన











**అక్షర విజేత గోపాల్పేట్, రేవల్లి :** వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రం నుండి కుంకలపల్లి గ్రామం మధ్యగల సరిహద్దున ఓ విద్యుత్ స్తంభం అకాల వర్షానికి కురిసిన కారణంగా ఓవైపు ఒరిగి ఉండి ప్రమాదకరంగా ఉన్నది. ఈ దృశ్యాన్ని జాతీయ దినపత్రిక అక్షర విజేత శుక్రవారం ప్రచురించడం జరిగింది. ఈ కథనానికి రేవల్లి మండల విద్యుత్ అధికారి శ్రీశైలం వెంటనే స్పందించి 24 గంటల్లో ఆ స్తంభాన్ని యధావిధిగా అమర్చి రైతులకు ఇబ్బంది లేకుండా చేయడం జరిగింది.

# రెవెన్యూ సదస్సులో దరఖాస్తుల పరిశీలన



**అక్షర విజేత తెలకపల్లి :** మండల పరిధిలోని బండపల్లి, గట్టు రాయిపాకుల గ్రామాల్లో శనివారం నిర్వహించిన భూ భారతి సదస్సులో వచ్చిన దరఖాస్తులపై రెవెన్యూ అధికారులు పరిశీలన నిర్వహించారు, డిప్యూటీ తహసిల్దార్ పట్టాభి, సిబ్బంది ఆధ్వర్యంలో రైతుల భూ సమస్యలపై వివరాలు నమోదు చేసుకున్నారు, భూ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకొని పరిష్కరించనున్నట్లు ఉప తాసిల్దార్ పట్టాభి పేర్కొన్నారు, కార్యక్రమంలో ఆ రైలు రామస్వామి, శ్రీనివాసరావు, జిపిఏలు సిబ్బంది , రైతులు పాల్గొన్నారు. వ్యవసాయ భూమి ఇతరుల పేరుపై నమోదు కావడం, రికార్డు ప్రకారంగా తక్కువ భూమి కలిగి ఉండడం తదితర సమస్యలపై వచ్చిన ఆరోపణలపై రెవెన్యూ అధికారులు పరిశీలన నిర్వహించారు, సంబంధిత రైతులకు తగిన న్యాయం జరిగేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఉప తహసిల్దార్ పట్టాభి పేర్కొన్నారు, రైతుల సమస్యలను పరిష్కరిస్తామని రామస్వామి, శ్రీనివాసరావు, గ్రామ పాలన అధికారులు, సర్వేయర్లు, రైతులు తదితరులు పేర్కొన్నారు .

# షాద్ నగర్ విద్యుత్ శాఖ కార్యాలయాన్ని ముట్టడించిన "హిజ్రాలు"



## సిఎస్కే వెంచర్ లో కరెంట్ కోతపై ఆగ్రహం

**అక్షర విజేత షాద్నగర్ :** ఇంత అన్యాయమా? అంటూ టౌన్ ఏఈ కార్యాలయం ముందు తిట్ల పురాణం హిజ్రాల ముట్టడితో తల పట్టుకున్న షాద్ నగర్ కార్యాలయ సిబ్బంది సిబ్బందిపై నానా శాపనార్థాలు పెట్టిన హిజ్రాలు గత కొన్ని రోజులుగా సీఎస్కే విల్లాస్ ఫేస్ 2లో యాజమాన్యం నిర్వాకం కారణంగా కరెంటు సరఫరాను విద్యుత్ శాఖ అధికారులు నిలిపివేశారు. రాత్రింబవళ్లు కరెంటు లేకపోవడంతో విసుగెత్తిన స్థానిక సీఎస్కే ఫేసు 2 ప్రజలు విద్యాశాఖ అధికారుల తీరుపై మండిపడుతున్న క్రమంలో.. ఇదే విల్లాస్ లో నివాసముంటున్న కొంతమంది హిజ్రాలు విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై చిర్రెత్తుకొచ్చి షాద్ నగర్ పట్టణ విద్యు శాఖ ఏఈ వినోద్ కార్యాలయాన్ని ముట్టడించారు. కార్యాలయం ముందు హిజ్రాల బృందం నాయకురాలు సంగీత ఆధ్వర్యంలో పలువురు హిజ్రాలు తిట్టిన తిట్టు తిట్టకుండా విద్యుత్ శాఖ పై దుమ్మెత్తి పోశారు. కరెంటు తీసివేయడానికి మనసు ఎలా ఒప్పిందని రాత్రింబవళ్లు కరెంటు లేకుండా ఎలా ఉంటామని తాగే నీరు కూడా లేకుండా చేశారంటూ హిజ్రాలు అధికారుల తీరుపై శాపనార్థాలు పెట్టారు. కొంతమంది హిజ్రాలు సహనం నశించి అధికారులను బండబూతులు తిట్టారు. ఇదేం పద్ధతి అని వాయించేశారు. సీఎస్కే వెంచర్ యజమాని చాలామందికి ఇక్కడ ఇండ్లు అమ్మిన తర్వాత కరెంటు ఏర్పాటు విషయంలో నిర్లక్ష్యం వహించడంతో ఈ సమస్య ఏర్పడిందని కాలనీవాసులు చెబుతున్నారు. అదేవిధంగా మొదట విల్లాస్ లు అమ్మిన సీఎస్కే వెంచర్ ఓనర్ సురేష్ అగర్వాల్ ఆ తర్వాత శిల్ప సంస్థ వారికి తిరిగి ఫేస్ టు ప్రాంతాన్ని అమ్మివేశారని చెబుతున్నారు. అయితే ఇరువురి మధ్య ఉన్న విభేదాల కారణంగా ఇప్పుడు ఇక్కడ విల్లాస్కున్న వారికి పూర్తిగా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఇక్కడ అద్దెకు ఉన్నవారు కూడా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని గత మూడు రోజులుగా కరెంటు లేక నానాయా తన పడుతున్నామని హిజ్రాలు మీడియాకు వివరించారు. పట్టణ ఈ కార్యాలయాన్ని హిజ్రాలు ముట్టడించడంతో ఈ సమస్య సంచలనంగా మారింది. ఇప్పటివరకు ఎప్పుడు కనివిని ఎరుగని విధంగా హిజ్రాలు విద్యుత్ శాఖ కార్యాలయానికి వచ్చి శాపనార్థాలు పెడుతూ బండ బూతులు తిడుతూ నానా శాపనార్థాలు పెట్టారు.

# పారిశుద్ధ్య నివారణలో మరో ముందడుగు

## మున్సిపాలిటీకి కొత్త యాంత్రిక వాహన సేవలు

## షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"





**అక్షర విజేత షాద్నగర్ :** రూ. 55 లక్షలతో జెట్టింగ్, స్వీపింగ్ వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరైన మున్సిపల్ కమిషనర్ పుర ప్రముఖులు తదితరులు పట్టణ పారిశుద్ధ నివారణ కార్యక్రమాల్లో నూతన ఒరవడిని సృష్టిస్తూ మరో విప్లాత్మకమైన మార్పులకు శ్రీకారం చుడుతూ పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా మార్చేందుకు ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం ఉదయం స్థానిక మున్సిపాలిటీలో కమిషనర్ సునీతా రెడ్డి ఆధ్వర్యంలో రూ. 50 లక్షల నిధులతో డ్రైనేజ్ పైపులను శుభ్రపరిచే జట్టింగ్ వాహనంతో పాటు పట్టణంలో ముఖ్యమైన విధులను శుభ్రపరచేందుకు రూ 5 లక్షల విలువైన స్లీపింగ్ వాహనాలను ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ లాంచనంగా ప్రారంభించారు. స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కే చెన్నయ్య తదితర ప్రముఖులు హాజరైన ఈ కార్యక్రమంలో పురోహితుడు రవి శర్మ నూతన వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రభుత్వం ఆర్థికంగా ఎంతో వెసులుబాటు కల్పించి నూతన విప్లవత్మకమైన మార్పులకు శ్రీకారం చుడుతుందని ఎమ్మెల్యే అన్నారు. నిధులు ఖర్చుకు వెనకాడకుండా అవసరమైన నిధులను కేటాయించి అనేక పనులను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కోట్లాది రూపాయలు నిరంతరంగా ఖర్చు చేస్తూ పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా మార్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మ్యాన్ పవర్ పైనే ఆధారపడకుండా ఇంకా నూతన మార్పులకు శ్రీకారం చుడుతూ వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చి డ్రైనేజీ పనులు నిర్వీర్యం అయినప్పుడు వాహనాలను వాడిని శుభ్రం చేసి సమస్యను సాగారం చేసేందుకు జట్టింగ్ వాహనం ఉపయోగపడుతుందని అన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీలో ముఖ్యమైన విధులను శుభ్రం చేయడానికి స్లీపింగ్ మిషన్ వాహనం ఉపయోగపడుతుందని తెలిపారు. మరిన్ని అవసరమైన వాహనాలను వెంటనే అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మున్సిపల్ సిబ్బందికి ఇలాంటి కష్టం రాకుండా బాగా సమస్యాత్మకమైన పనులను నివారించేందుకు ఈ వాహనాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నూతన వాహనాలు సమకూర్చడంతో మున్సిపల్ కమిషనర్ తదితర సిబ్బంది ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ సీనియర్ నేత కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, సయ్యద్ ఖదీర్, ముబారక్ అలీఖాన్, కొప్పుల ప్రవీణ్, నలముని శ్రీధర్, మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి,గడ్డమీది రమేష్, లింగారెడ్డిగూడెం అశోక్, నడికూడ యాదగిరి యాదవ్, ఆర్ ఎన్ రాజు, దిలీప్, న్యాయవాది గోదా మాధవులు, నిరటి వాసు, రవి, వీర్లపల్లి అన్వర్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు..

# షాద్ నగర్ మున్సిపాలిటీ బైపాస్ లో గల ఆశియాన చౌరస్తా నందు బస్సులు నిలుపుటకై వినతి పత్రం



**అక్షర విజేత షాద్నగర్ :** ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కు వినతి పత్రం సమర్పించిన గణేష్ నగర్ సేవా సమితి సభ్యులు రాత్రి తొమ్మిది గంటలు దాటిందంటే హైదరాబాద్ నుండి షాద్ నగర్ పట్టణానికి రావడానికి ఆర్టీసీ బస్సులు లేక ప్రయాణికులు చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందన్న విషయం షాద్ నగర్ వాసులకు విధితమే. బైపాస్ రోడ్డు ఏర్పడినప్పటి నుండి వివిధ డిపోలకు సంబంధించిన బస్సులు బైపాస్ నుండి పయనిస్తుండడమే ఒక ముఖ్య కారణం కాగా షాద్ నగర్ పట్టణం నుండి కొన్ని వందల మంది విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు, వృద్ధులు హైదరాబాద్ మరియు ఇతర ప్రాంతాలకు ప్రతినిత్యం ప్రయాణం చేస్తూ ఉండడం, రోజురోజుకి పట్టణంలో జనాభా పెరుగుదలను దృష్టిలో ఉంచుకొని మరియు అతిపెద్ద మున్సిపాలిటీగా మారుతున్న షాద్ నగర్ పట్టణ అవసరాలను గుర్తించి కేశంపేట చౌరస్తా వద్దనే కాక ఆశియానా చౌరస్తా వద్ద కూడా బస్సులు నిలవాలని గణేష్ నగర్ సేవా సమితి సభ్యులు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రీజినల్ మేనేజర్ కు వినతి పత్రం సమర్పించారు. హైదరాబాద్ చటాన్ పల్లి బై పాస్ మీదుగా రోజు మహబూబ్ నగర్, గద్వాల, వనపర్తి, నారాయణపేట్, రాయిచూర్ మరియు వివిద ప్రాంతాలకు ఎక్స్ ప్రెస్ మరియు డీలక్స్ బస్సులు వెళ్తున్నా ఎంత అడిగిన ఆశియాన చౌరస్తా నందు ఆపకుండా కేశంపేట్ చౌరస్తా రోడ్డు నందు అపుతున్నారు. ఇంత పెద్ద షాద్ నగర్ మున్సిపాలిటీకి ఒక చోట మాత్రమే బస్ స్టాప్ ఉండడము సమంజసము కాదని, రాత్రి 9 గంటలు దాటిన తర్వాత షాద్నగర్ పట్టణానికి రావడానికి ఇబ్బంది కలగకుండా ఆశియానా చౌరస్తా వద్ద బస్సులు ఆపడం వలన ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందని వారు తమ వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో గణేష్ నగర్ సేవాసమితి అధ్యక్షుడు మల్లె వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ రెడ్డి, శ్రీహరి, ట్రెజరర్ పాత్లావత్ రాము, డి. వెంకటేశ్వర రావు,నెమలి శ్రీకాంత్ రావు తదితరులు పాల్గొన్నారు..

# దెబ్బతిన్న పంటలకు ఎకరానికి రూ. 50,000 ఇవ్వాలి



## సిపిఐ వనపర్తి నియోజకవర్గం కార్యదర్శి జే రమేష్





**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లిటీ :** గత రోజులుగా కురిసిన మెంథా తుఫాన్ వర్షానికి జిల్లాలో దెబ్బతిన్న వరి పత్తి తదితర పంటలకు ఎకరానికి రూ. 50,000 నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ వనపర్తి నియోజకవర్గం కార్యదర్శి జె రమేష్ డిమాండ్ చేశారు. వనపర్తి మండలం నర్సింగాయిపల్లి, గోపాల్పేట మండలం తాడిపర్తి గోపాల్పేట పోలికే పాడు లలో దెబ్బతిన్న పంటలను స్థానిక నేతలతో కలిసి పరిశీలించిన అనంతరం పోలికపాడులో మాట్లాడారు. వర్షానికి జిల్లాలో వేలాది ఎకరాల్లో వరి పంట నేలకు ఒరిగి నీళ్లలో పడ్డాయని, పక్వానికి వచ్చిన ఒడ్లు మొలకెత్తి, పక్వం కాని వడ్లు తాలు పోయి రైతుల నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. ఎకరానికి రూ. 40 వేల దాకా పెట్టుబడి పెట్టి 6 కాలం పనిచేశారన్నారు. పంట చేతికి వచ్చే దశలో అకాల వర్షం రైతుల ఆశలను చిదిమేసిందన్నారు. రెవెన్యూ వ్యవసాయ అధికారులు గ్రామాలలో పర్యటించి ప్రతి రైతు పంట నష్టాన్ని స్పష్టంగా లెక్కించాలన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు సహాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఖరీఫ్లో ముందుగా నాటిన చేలు కోస్తున్నారని, కొందరు నూర్పిడులు కూడా చేశారని,కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడంతో ధాన్యం ఎక్కడ పోసుకోవాలోఅర్థం కాక రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. గోపాల్పేట కొనుగోలు కేంద్రంలో రైతులు ధాన్యం పోసారని కొనుగోలు ప్రారంభించకపోవడంతో మళ్లీ వర్షానికి తడుస్తుందని ఆందోళన చెందుతున్నారన్నారు. తాడిపర్తి లో కేంద్రం తెరవక రైతులు ఇండ్ల ముందే ధాన్యం పోసుకొని ఆరబెడుతున్నారన్నారు. చాలా గ్రామాలలో కొనుగోలు కేంద్రాలకు స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని,పోలికే పాడు కేతేపల్లితో పాటు చాలా గ్రామాల్లో కొనుగోలుకు దాన్యం పోసేందుకు స్థలాలు లేవన్నారు.ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలకు శాశ్వత స్థలాలను కేటాయించాలన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా గత రబీలో సేకరించిన సన్నధాన్యానికి క్వింటాల్ రూ. 500 బోనస్ చెల్లించలేదని, వెంటనే చెల్లించాలన్నారు. ఆలస్యంతో ప్రభుత్వం బోనస్ ఎగవేస్తుందేమోనని ఆందోళన చెందుతున్నారన్నారు. ఖరీఫ్లో సేకరించే ధాన్యానికి కనీస మద్దతు డబ్బుతోపాటు, బోనస్ రూ. 500 కూడా కలిపి చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించకుంటే సిపిఐ ఆధ్వర్యంలో బాధితులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. గోపాల్పేట మండల కార్యదర్శి మంకలి శాంతన్న రైతులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తక్షణమే 9 షెడ్యూల్లో చేర్చి 42% బిసి రిజర్వేషన్లపై శాశ్వత పరిష్కారం చూపాలి....







**అక్షర విజేత దేవరకొండ రూరల్ :** సామాజికవేత్త బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చింతపల్లి మండలం వీటి నగర్ మాల్ గోల్కొండ విలేజ్ కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సుమారు 1000 మంది బీసీ సంఘం సభ్యులతో కలిసి శాంతియుతంగా భారీ ర్యాలీని బీసీలలో ఉన్నటువంటి అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు వీటికి మద్దతుగా ఎస్సీ, ఎస్టీ మైనారిటీ కుల సంఘ నాయకులు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా సామాజిక వేత్త , బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చిఆర్డినెన్స్ జీవో చట్టసభల్లో తీర్మానం జరిపి, గవర్నర్ కేంద్రంలో ఉన్నటువంటి రాష్ట్రపతికి బిల్లు పంపగా పెండింగ్ లో ఉంచి ఎన్నికలు జరపకుండా బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక ఎన్నికలు జరిపించాలని కోరారు కేంద్ర ప్రభుత్వం తమిళనాడు తరహాలో రాజ్యాంగ సవరణ ద్వారా 9వ షెడ్యూల్లో చేర్చి రిజర్వేషన్లను కల్పించే విషయంలో శాశ్వతమైనటువంటి పరిష్కారాన్ని చేయాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్ సంగిభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో వరికుప్పల ఆర్మీ శ్రీను , చింతపల్లి మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులుపూల యాదయ్య, జోరిగే రామకృష్ణ ఎన్ ఎల్ జి మేదర సంఘం ప్రచార కార్యదర్శి, రెడ్డి కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ కాశగోని వెంకటయ్య, రెడ్డి యాదయ్య , జెసి లక్ష్మణ్ సాగర్, ముడిగ మల్లేశ్, అంగిరేకుల శ్రీకాంత్, అంగిరేకుల జగదీష్, దామెర శాంసన్ , అంకం శీను, చిట్టిపోలు వెంకటేష్ , సురికి జంగయ్య, గానాగోని అశోక్ , గడ్డం ఆంజనేయులు, అజీమ్ పాషా , రావిరాల సీనయ్య ,గుర్రం రాజు , కర్నాటి గణేష్, దువ్వ శ్రీనివాస్, మునగపాటి పురుషోత్తం, పున్న నరసింహ, అంకం చంద్రశేఖర్, రవి కూల్ డ్రింక్ , ఆర్కపెల్లి సాయిప్రసాద్ , కుకుడాల వినీత్, ఉడుతల వెంకటేష్, మదారం శివాజీ , లగోని శివకృష్ణ , అండెకా నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

## అదనపు జిల్లా వైద్య అధికారి డాక్టర్ పాపారావ





**అక్షర విజేత షాద్నగర్ :** డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి ఈరోజు ఉదయము షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని ఐ.సి.టి.సి (ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్) ను, క్షయ పరీక్ష ల్యాబ్ ను, జనరల్ ల్యాబ్ ను మరియు పి.పీ యూనిట్ ను , డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించారు. ఐ సి టి సి సెంటర్లో , జనరల్ పేషెంట్ల పరీక్ష రిజిస్టర్ ను మరియు గర్భవతులకు నిర్వహించే పరీక్ష యొక్క రిజిస్టర్ ను , పరిశీలించారు. క్షయ వ్యాధి ల్యాబ్ లో నిర్వహించే పరీక్షలను పరిశీలించి, క్షయ వ్యాధి సూపర్వైజర్ యొక్క రిజిస్టర్ ను పరిశీలించి , రిజిస్టర్లో అందరి పేషంట్ల యొక్క వివరాలను ఎప్పటికప్పుడు ఎంటర్ చేయాలని హెచ్చరించారు. క్షయ వ్యాధి నీ పరిశీలించే ల్యాబ్ లోని రిజిస్టర్లను, ప్రతి వారము పరిశీలించాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి కి తెలియజేశారు. తదుపరి షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని జనరల్ ల్యాబ్ లో నిర్వహిస్తున్న పరీక్షలను పరిశీలించి సిబ్బందిని మెచ్చుకున్నారు. తదుపరి పి.పి యూనిట్ యొక్క సిబ్బందితో మాట్లాడుతూ, వారి యొక్క విధి నిర్వహణలో నిర్వహించే ప్రోగ్రామ్ యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈరోజు ఔట్రిచ్ ఏరియాలో వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం చేశారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జే.శ్రీనివాసులు, ఐ సి టి సి కౌన్సిలర్ శ్యాంసుందర్, క్షయ వ్యాధి సూపర్వైజర్లు షఫీ, రవికుమార్ , ల్యాబ్ టెక్నీషియన్ సలాం ఖాన్, మరియు పి.పి యూనిట్ సిబ్బంది స్టాఫ్ నర్స్ వినీత, రవి కుమార్ మరియు ఆశాలు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

# ఆర్ సి ఓ ను సస్పెండ్ చేయాలి

## విద్యార్థిని ఆత్మహత్యాయత్నంకు కారకులైన ఉపాధ్యాయులను వీధుల నుంచి తొలగించాలి..







**అక్షర విజేత దేవరకొండ రూరల్ :** దేవరకొండ నియోజకవర్గం గల విద్యార్థిని మాధవి ఆత్మహత్య కారణాలు తెలుసుకొని విలేకరులతో మాట్లాడిన బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ ఆర్ సి ఓ ను వెంటనే సస్పెండ్ చేయాలి బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు,బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ డిమాండ్ చేశారు. శనివారం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డేటల్ తాగి ఆత్మహత్య చేసుకున్న గిరిజన బాలికల గురుకుల పాఠశాల తిరుమలగిరి(సాగర్) మండలం జివి చెట్టు తండాకు చెందిన 10వ తరగతి విద్యార్థిని మాధవి ని బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ........విద్యార్థిని ఆత్మహత్యాయత్నంకు కారకులైన ఉపాధ్యాయులను వీధుల నుంచి తొలగించాలి వారు డిమాండ్ చేశారు. ఆర్ సి ఓ పరివేక్షణ లేకపోవడం వలన ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని వారి ఆరోపించారు. తక్షణమే ఆర్ సి ఓ ను, ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణలో విద్యా శాఖకు మంత్రి లేరు అని అన్నారు.రాష్ట్రంలో గురుకుల విద్యావ్యవస్థ కుప్పకూలింది అని అన్నారు.కేసీఆర్ హయాంలో గురుకుల విద్యావ్యవస్థ ఆదర్శంగా నిలిచింది అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో నేనావత్ నాగార్జున యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు పొట్ట మధు, జమీర్ బాబా,తదితరులు ఉన్నారు.

# దేవరకొండ పెన్షనర్స్ సేవాసదనంనకు గడియారం బహుకరణ, రూ 15,116 విరాళం ప్రకటన....





**అక్షర విజేత దేవరకొండ రూరల్ :** దేవరకొండ ప్రభుత్వ పెన్షనర్స్ సేవాసదనంనకు నూతన సభ్యులు పులిజాల వెంకటరమణ రిటైర్డ్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పెద్ద గడియారం శనివారం జరిగిన కార్యవర్గ సమావేశంలో అధ్యక్ష, కార్యదర్శులు తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి అందజేసినారు. అలాగే మొదటి అంతస్తు భవన నిర్మాణ నిధికి రూ. 15,116 విరాళం త్వరలో అందజేస్తానని వాగ్దానం చేసినారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ మా దేవరకొండ పెన్షనర్స్ సంఘం బాధ్యులు మా అన్ని అవసరాలను తీరుస్తున్నారు అన్నారు ఈ కార్యక్రమంలో కార్యవర్గం, కార్యవర్గ సభ్యులు, సభ్యులు పాలుగోన్నారు. భవన నిర్మాణమునకు ఆర్థికముగా సహరిస్తున్న సభ్యులందరికి ధన్యవాదములు తెలిపినారు.

# మృతుని కుటుంబానికి ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం



**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లి :** నాగపూర్ గ్రామానికి చెందిన కిల్లే నిరంజన్ అనే వ్యక్తి శుక్రవారం అనారోగ్యంతో మరణించారు.ఈ విషయం తెలిసిన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ నాగం తిరుపతి రెడ్డి మృతుని కుటుంబ నికి సంతాపం తెలుపుతూ ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా నిరంజన్ అంతిమక్రియల నిమిత్తం అతని కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం అందించరు.ఈ ఆర్థిక సహాయం ను గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు కుర్మయ్య మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున డాక్టర్ నాగం తిరుపతి రెడ్డి సామాజిక సేవ దృక్పథం తో రేవల్లి మండలం లో మృతి చెందిన వారి కుటుంబ లకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేయానున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమం లో నాగం ప్రతాప్ రెడ్డి,మాజీ సర్పంచ్ పాపులు,చంద్రయ్య, వెంకటేష్, రామకృష్ణ, బి ఆర్ ఎస్ నాయకులు. గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

# విజన్ సంస్థ ఆధ్వర్యంలో గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ ( వీసీపీసీ) ఏర్పాటు



**అక్షర విజేత నారాయణపేట జిల్లా/ తిరుమలాపురం :** నారాయణపేట మండలం తిరుమాపూర్ గ్రామంలో విజన్ ఆర్గనైజేషన్ సమక్షం లో గ్రామ కార్యదర్శి నారాయణ గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ(వీసీపీసీ ) ని ఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమంలో బాల్య వివాహాలు జరగకుండా నిరోధించాలని, కమిటీ కీలకం గా పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజన్ సంస్థ కమ్యూనిటీ మొబైలైజర్ చుక్క రమేశ్ మాట్లాడుతూ గ్రామం లో ఎటువంటి బాల్య వివాహాలు జరగొద్దని వాటికి గల శిక్షలు గూర్చి వివరించారు.ఎవరైనా బాల్య వివాహాలు చేసినట్లు తెలిసిన పిల్లలను పనిలో పెట్టుకున్న వెంటనే 1098 చైల్డ్ హెల్ప్ లైన్ కి,డయల్ 100 కు సమాచారం అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ కమిటీ సమిష్టి సహకారంతో బాల్య వివాహ,బాల్య కార్మిక రహిత గ్రామం గా నిలపాలని కోరారు. సంస్థ జిల్లా లో చేపట్టే వివిధ కార్యక్రమాలు, సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాజెక్ట్ అధికారి(ఉపాధి హామీ)మొగలయ్య , పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాసులు పాల్గొని కమిటీ కార్యకలాపాలు తెలిపారు. అంగన్వాడీ టీచర్,ఆశ వర్కర్, గ్రామ స్థాయి కమిటీ సభ్యులు యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంతో అమాయకులు ప్రాణాలు తీయొద్దు

డ్రంక్ అండ్ డ్రైవ్‌పై జర్నలిస్టులు అవగాహన కల్పించాలి

గజ్వేల్ ఏసీపీ నర్సింలు




**అక్షర విజేత గజ్వేల్ :** డ్రంక్ అండ్ డ్రైవ్ ఘటనల వల్ల అనేకమంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని, ఇలాంటి ప్రమాదాలను నివారించేందుకు జర్నలిస్టులు ప్రజల్లో అవగాహన కల్పించాలని గజ్వేల్ ఏసీపీ నర్సింలు సూచించారు. మానవజన్మ ఎంతో విలువైందని, మద్యం మత్తులో వాహనాలు నడపడం ద్వారా ప్రాణాలను ప్రమాదంలో పడవేయకూడదని ఆయన పేర్కొన్నారు. మర్యాదపూర్వకంగా ఏసీపీ నర్సింలును టీజేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, జిల్లా అధ్యక్షుడు మరాఠీ కృష్ణమూర్తి, కోశాధికారి తూర్పుంటి శ్రీనివాస్ లు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల అనేకమంది యువత ప్రాణాలు కోల్పోతున్నారు. కొందరి నిర్లక్ష్యం కారణంగా సంబంధం లేని అమాయకులు కూడా ప్రమాదాలకు గురవుతున్నారు. ఇది బాధాకరం," అన్నారు. ప్రజల భద్రత కోసం పోలీసులు 24 గంటలు కష్టపడుతున్నారని గుర్తుచేశారు. యువత మద్యం, జూదం, గంజాయి వంటి వ్యసనాలకు దూరంగా ఉండి విద్యపై దృష్టి పెట్టాలని, క్రమశిక్షణతో ముందుకు సాగి ఉన్నత స్థానాలు సంపాదించాలని సూచించారు. సమాజంలో గౌరవ మర్యాదలు సంపాదించాలంటే మంచి మార్గంలో నడవాలి. చెడు అలవాట్లు మన జీవితాలను నాశనం చేస్తాయి. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ మంచి మార్గంలో నడిచే యువతకు అండగా ఉంటుంది. అని ఏసీపీ నర్సింలు తెలిపారు. జర్నలిస్టులు ప్రజల్లో సామాజిక బాధ్యత కల్పించే వేదికగా ఉండాలని, డ్రంక్ అండ్ డ్రైవ్‌ల వంటి ప్రమాదకర అలవాట్లను నిర్మూలించడంలో మీడియా ప్రధాన పాత్ర పోషించాలన్నారు.

# ప్రణవ్ అన్న భరోసా కార్యక్రమం..!

మృతుల కుటుంబాలకు ప్రణవన్న ఆపన్న హస్తం..!

ప్రణవ్ అన్న ఆదేశాలతో..50 కిలోల బియ్యం చొప్పున పంపిణీ





**అక్షర విజేత, కమలాపూర్ :** హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ ఆదేశాల మేరకు శనివారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలో ప్రణవన్న ఆపన్న హస్తం పేరుతో ఇటీవల మరణించిన పేద కుటుంబాలకు అండగా నిలబడి రాజకీయ పార్టీలకు అతీతంగా 50 కిలోల బియ్యం చొప్పున అందించాలని ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డాక్టర్ మౌటం కుమారస్వామి ఆధ్వర్యంలో శనివారం జీడి పోచయ్య, గండి కనకయ్య కుటుంబాలకు 50 కిలోల చొప్పున బియ్యం అందించారు. మౌటం కుమారస్వామి మాట్లాడుతూ.. రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి నేనున్నానంటూ ప్రణవ్ అన్న ఆత్మీయ భరోసా ప్రణవన్న ఆపన హస్తం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నిరుపేదలకు 50 కిలోల బియ్యం చొప్పున అందించి వారి కష్టంలో కాస్త తోడుగా ప్రణవన్న నిలబడుతున్నారని తెలిపారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా కాంగ్రెస్ పార్టీ ప్రణవ్ అన్న అండగా ఉంటారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, పుల్ల రామస్వామి, వెంగళ విజయ్, పుల్ల శోభన్ బాబు, మాట్ల కళ్యాణ్, కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు శనిగరపు రమేష్, పుల్ల సుభాష్ చంద్రబోస్, కొల్గురి కుమార్, జన్ను బిక్షపతి, మాట్ల మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు..

# ఏడుపాయలలో ఘనంగా ఎమ్మెల్యే రోహిత్ జన్మదిన వేడుకలు

వనదుర్గాభవాని మాత అమ్మవారికి ప్రత్యేక పూజలు

భారీ కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు






**అక్షరవిజేత, పాపన్నపేట :** తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వనదుర్గాభవాని మాత అమ్మవారి సన్నిధిలో మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు- యూత్ లీడర్ మైనంపల్లి రోహిత్ రావు జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఉదయం ఏడుపాయలకు విచ్చేసి రాజగోపురంలోని వనదుర్గాదేవి అమ్మవారికి ఎమ్మెల్యే రోహిత్ రావు జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ కేకును కట్ చేశారు. మండల కేంద్రమైన పాపన్నపేటలో ఎమ్మెల్యే రోహిత్ పుట్టినరోజు సందర్భంగా ప్రధాన కూడలి సుభాష్ చంద్రబోస్ విగ్రహం ముందు కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా రైతు కిసాన్ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పబ్బతి ప్రభాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోవింద్ నాయక్, మాజీ జెడ్పిటిసి లింగన్నగారి మల్లప్ప, మండల రైతు కిసాన్ సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంగారెడ్డి గారి శ్రీకాంత్ రెడ్డి, పాపన్నపేట మాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగంపేట నరేందర్ గౌడ్, మాజీ కో ఆప్షన్ ఎండి గౌస్, కాంగ్రెస్ నాయకులు జంగం సతీష్, ఎల్ జనార్దన్ రెడ్డి, తమ్మాయపల్లి రాంరెడ్డి, సంతోష్ రెడ్డి, మండల పరిధిలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్య ఒక్కటే మన జీవితాన్ని మార్చేస్తుంది

కష్టపడి చదివితే భవిష్యత్తు సుఖమయం

తెలంగాణ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి



**అక్షర విజేత గజ్వేల్ :** జగదేవ్ పూర్ మండలం వట్టిపల్లి గ్రామానికి చెందిన యూపీఎస్సీ 29వ ర్యాంకర్ తప్పెట్ల సంధ్య పట్టుదలతో సాధించిన విజయంపై తెలంగాణ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి అభినందనలు తెలిపారు. తల్లిదండ్రుల కష్టాన్ని చూసి కష్టపడి చదివి ఎదిగిన సంధ్య పలువురికి ఆదర్శంగా మారాలి. రెండుసార్లు ఓటమి చెందినా మూడవసారి స్వామి వివేకానంద అబ్దుల్ కలాం అంబేద్కర్ వంటి మహనీయుల స్ఫూర్తితో పడి లేచిన కెరటంలా చదివి విజయాన్ని సాధించింది. యువత చదువుపై ఆసక్తి చూపిస్తే భవిష్యత్తులో జీవితాన్ని ఆనందంగా గడపవచ్చు. కానీ ముందే ఎంజాయ్ చేస్తే భవిష్యత్తులో కష్టాలు తప్పవు. విద్య ఒక్కటే మన జీవితాన్ని మార్చేస్తుంది అని అన్నారు. పట్టుదలతో సాధించిన అద్భుత విజయం యూపీఎస్సీ 29వ ర్యాంకర్ తప్పెట్ల సంధ్య వట్టిపల్లి గ్రామానికి చెందిన తప్పెట్ల సంధ్య తన కృషి, పట్టుదలతో గ్రామానికే కాదు జిల్లా ప్రజలకూ గర్వకారణమైంది. సాధారణ కుటుంబం నుండి వచ్చిన ఆమె యూపీఎస్సీ నిర్వహించిన జియాలజిస్ట్ పరీక్షల్లో ఆల్ ఇండియా ర్యాంక్ 29 సాధించి విశేష కీర్తిని సంపాదించింది. చిన్నప్పటి నుంచే విద్యపై ఆసక్తి చూపిన సంధ్య తల్లిదండ్రుల ప్రోత్సాహంతో కష్టపడి చదివి ఈ విజయాన్ని అందుకుంది. అన్ని సమస్యలకు పరిష్కారం విద్యనే. ఎన్ని కష్టాలు వచ్చినా వదల్లేను అని సంధ్య చెప్పిన మాటలు యువతకు ప్రేరణగా నిలిచాయి. ఆమె విజయంపై గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తూ, యువత తమ లక్ష్యాల వైపు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంధ్యను తెలంగాణ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, జిల్లా అధ్యక్షులు మరాఠీ కృష్ణమూర్తి, కోశాధికారి తూర్పింటి శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. సంధ్య భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను చేరి, తెలంగాణకు గౌరవం తెచ్చిపెట్టాలని అందరూ ఆకాంక్షించారు.

# నేడే ఎన్కతలలో రుద్ర మైసమ్మ జాతర

బజరంగ్దళ్ రాష్ట్ర అధ్యక్షులు శివరామకృష్ణ హాజరు

వికారాబాద్ జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి

రుద్ర మైసమ్మ ఆలయాన్ని రక్షించుకుందాం

ఎన్కతల చుట్టూ గ్రామాల ప్రజలు అమ్మవారి కోరికలు తీర్చుకొని అన్నదాన ప్రసాదం స్వీకరించాలి






**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** మోమిన్ పెట్ మండల పరిధిలోని ఎన్కతల గ్రామంలో ఇండస్ట్రియల్ పార్కు కోసము ప్రభుత్వము రైతుల భూములను స్వాధీనం చేసుకుని అక్కడ రోడ్లు వేసే కార్యక్రమాన్ని చేపట్టింది. ఆమైసమ్మ ప్రాంతంలోని మాదిగోని గుట్టగా ప్రసిద్ధి చెందిన గుట్ట పైన ఉన్న రుద్ర మైసమ్మ జాతర అందరూ పాల్గొనాలి. మూడు వందల సంవత్సరాల నుండి రైతులందరూ పంటలు వేసే ముందు పంట పండిన తర్వాత అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటూ అమ్మవారి అనుగ్రహం పైన భక్తి విశ్వాసాలని కలిగి ఆలయంలో పూజలు చేస్తూ వస్తున్నారు. అయితే ఇండస్ట్రియల్ కార్పొరేషన్ అధికారులు నూతనంగా ఏర్పాటు చేస్తున్న రోడ్డు నిర్మాణం సంబంధించిన పక్కకు వేసే అవకాశం ఉన్నా కూడా ఇలాచేయడం శోచనీయం. ఇది హిందువులను టార్గెట్ చేసి ఆలయ ఆనవాలు లేకుండా చేస్తున్న పనిగా అర్థమవుతుంది. ఇండస్ట్రియల్ పార్కుకు భూమిని స్వాధీనం చేసేటప్పుడు రైతులందరూ అడ్డుపడి తమకు ఆలయానికి 11 ఎకరాల భూమిని కేటాయించాలని ఎన్కతల గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఆ నిధులు కంటోన్మెంట్ అభివృద్ధికి ఖర్చు చేయలేదు




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కంటోన్మెంట్ నియోజకవర్గంలో నాలుగు వేల కోట్ల అభివృద్ధి చేశారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడానికి కంటోన్మెంట్ బిఆర్ఎస్ నేతలు తీవ్రంగా ఖండించారు. 4000 కోట్లతో అభివృద్ధిలో కంటోన్మెంట్ కు ఎటువంటి సంబంధం లేదని వారు వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనలో వాస్తవం లేదన్న వారు అవి తప్పుడు ప్రకటనలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ బెవరేజెస్ కార్పొరేషన్, గజ్జెల నాగేష్,మాజీ చైర్మన్ మన్నె క్రిశాంక్, కంటెస్టడ్ ఎమ్మెల్యే నివేదిత, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జేఎంఆర్, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, లోక్నాథ్,అనిత్ ప్రభాకర్, మాజీ కోఆపరేషన్ సభ్యుడు నర్సింహ ముదిరాజ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టీఎన్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో కారు గుర్తుకు ఊపిరి పోసిన జనసంద్రం






**అక్షర్ విజేత, హైదరాబాద్ బ్యూరో :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో కేటీఆర్ రోడ్ షో కు విశేష స్పందన లభిస్తోందని ఆ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. రెండవ రోజు రహమత్ నగర్ లో ఏర్పాటు చేసిన రోడ్ షోకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఆయనకు స్వాగతం పలికారని ఆ పార్టీ నేతలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, రాగిడి లక్ష్మా రెడ్డి తెలిపారు. కేటీఆర్ రోడ్డు షో తో స్థానిక ప్రజలు కారు గుర్తును గెలిపిస్తారని నేతలు కనబడుతుంది. ఈ కార్యక్రమంలో 119 ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, హరినాథ్ గౌడ్, ఇర్ఫాన్ బాయ్, మట్టి శీను, పోచయ్య, బుర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రజాల చిన్న తరహా పరిశ్రమ : సామల వేణు..







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఇంద్రజాలం స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ అని ప్రముఖ మెజీషియన్ సామల వేణు స్పష్టం చేశారు. సికింద్రాబాద్ హరిహర కళాభవన్ లో ఏర్పాటు చేసిన జాదూగర్ సికిందర్ ఇంద్రజాల ప్రదర్శన వేడుకలను ఆయన ప్రారంభించారు. నెల రోజులపాటు ఈ ప్రదర్శన కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. సౌత్ ఇండియాలోనే తొలిసారిగా హైదరాబాదులో ఈ ఇంద్రజాల ప్రదర్శన ఏర్పాటు చేసి వీక్షకులకు ఆనందాన్ని పంచాలని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కల్చరల్ డైరెక్టర్ ఏనుగు నర్సిరెడ్డి పాల్గొని.. మ్యూజిక్ డ్రామాకు లింక్ చేయగల సత్తా సికిందర్ ఉందని ఆయన కొనియాడారు. భారతదేశంలో అత్యంత ప్రాచుర్యం నొందిన ఈకలను కాపాడుకోవలసిన అవసరం ఉందన్నారు. 5000 ఏళ్ల క్రితమే భారత దేశంలో ఇంద్రజాల ప్రదర్శన చేశారని గుర్తు చేశారు. ఈ కనికట్టు విద్యను అభ్యసించే విధంగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలో విద్యా బోధన చేస్తున్నామని స్పష్టం చేశారు. రోజుకు మూడు ప్రదర్శనలు చొప్పున నవంబర్ నెల పూర్తయ్యే వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# సిగ్నల్ వద్ద ప్రజా సౌకర్యాల బదులు కమర్షియల్ హోర్డింగ్స్!





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ప్రకటన బోర్డులు విచ్చలవిడిగా పుట్టుకొస్తున్నాయి. సిగ్నల్ కూడాలి వద్ద ఇష్టానుసారంగా పెద్దపెద్ద హోల్డింగ్స్ నిర్మాణం చేస్తున్నారు. అసలు వీటికి అనుమతులు ఉన్నావా లేవా అన్నది. అర్ధరాత్రి నిర్మాణం చేపడుతూ తెల్లవారగానే ఈ హోల్డింగ్స్ వెలుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే సిగ్నల్స్ వద్ద ఏ రోడ్డు ఎటు వెళుతుందో సూచన బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ ఎటువంటి సూచన బోర్డ్స్ ఇక్కడ కనబడవు, ఎందుకంటే ప్రయాణికులకు ఎటు వెళ్లినా అధికారులకు అవసరం లేదు. బోర్డుకు ఆదాయం అవసరం, అందుకే ఇలా ఫోల్డింగ్స్ ఏర్పాటుకు అనుమతులు ఇస్తున్నారా అన్న అనుమానం వ్యక్తం అవుతుంది. నిజానికి ఇలా నిర్మిస్తున్న ప్రోటీన్స్ కు బోర్డు అధికారులు అనుమతులు ఇచ్చారా? లేదా అన్నది తెలియాల్సి ఉంది. అర్ధ రాత్రుల్లో నిర్మాణం పూర్తి చేసిన కి హోల్డింగ్ పై అధికారుల నుంచి ఎటువంటి సమాధానం వస్తుంది అన్నది తెలియాల్సి ఉంది. జూబ్లీ బస్టాండ్ నుండి ప్యాట్నీకి వెళ్లే దారిలో సిగ్నల్ వద్ద కొత్తగా ఏర్పాటు చేసిన ఈ ఓటింగ్ ఏర్పాటు వెనుక ఉన్నది ఎవరు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. గతంలో ఇదే హోర్డింగ్ నిర్మించిన స్థలం లోనే వాహనాల నుంచి టాక్స్ వసూల్ చేశారు. కానీ తాజాగా హోర్డింగ్ నిర్మించారు.. ఎందుకు నిర్మించాల్సి వచ్చింది అన్నది తెలియాల్సి ఉంది..

# కంటోన్మెంట్ రోడ్లు గుంతల మయం వాహనదారుల ఆవేదన





**అక్షర్ విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్లో రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని వాహనదారులు ఆరోపణలు వ్యక్తం చేశారు. ఎన్సిసి సిగ్నల్ వద్ద ఏర్పడిన గుంతలే అందుకు నిదర్శనమని వారు వెల్లడించారు. గడిచిన కొన్ని నెలలుగా ఈ గుంతలు పూడ్చడంలో అధికారులు వైఫల్యం చెందారని వాహనదారులు మండిపడ్డారు. వరద నీరు ఇక్కడికి రావడం నిలిచిపోవడంతో ఈ సమస్య తీవ్రంగా మారిందని వెల్లడించారు. గతంలో ఎలక్ట్రిక్ అండర్ గ్రౌండ్ లైన్ వేసేందుకు రోడ్డు తవ్వి అలాగే వదిలేయడంతో ఈ రోడ్డు గుంతల మయమైందని వాహనదారులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరవాలని, ఈ సమస్యకు పరిష్కారం చూపాలని వాహనదారులు బోర్డు అధికారులను కోరుతున్నారు.

# కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు- జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్

ముందస్తు అనుమతి లేకుండా ప్రజా బహిరంగ కార్యక్రమాలు సభలు ర్యాలీలు నిషేధం

నవంబర్ 01 వ తేదీ నుంచి నవంబర్ 30 వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ నిబంధనలు వర్తిస్తాయి ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు: జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపిఎస్




**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల దృష్ట్యా ప్రశాంత వాతావరణ పరిస్థితులను మరింత సవ్యంగా కొనసాగించడానికి నవంబర్ 01 వ తేదీ నుండి నవంబర్ 30 వ తేది వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ శనివారం రోజు ఒక ప్రకటన లో తెలిపారు 30 పోలీస్ యాక్ట్-1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి ఎస్పీ లేదా ఆపై పోలీస్ ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు బహిరంగ సభలు తదితర ప్రజలు గుమికూడి ఉండేవిధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు నిషేధిత ఆయుధాలు దురుద్దేశంతో నేరాలకు ఉసి కోలిపే ఎటువంటి ఆయుధాలు కల్గిఉండరాదని తెలిపారు ప్రజా జనజీవనానికి ఇబ్బంది చిరాకు కల్గించేందుకు దారితీసే ఇబ్బందికర ప్రజా సమావేశాలు జన సమూహం అలాంటివి పూర్తిగా నిషేధం అన్నారు చట్టపరమైన జారీచేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం శిక్షార్హులు అవుతారని సూచించారు నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా అందరూ పాటించాలన్నారు ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలని సూచించారు 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎటువంటి అనుమతులు లేని ర్యాలీలు నిర్వహించిన వారిపై కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు

# కోర్టు భవనానికి వర్చువల్ గా శంకుస్థాపన











### ప్రతి పౌరుడికి న్యాయం అందిచడమే లక్ష్యం.

### తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్.

**అక్షర విజేత ములుగు జిల్లా ప్రతినిధి:-** రాజ్యాంగంలోని 21 వ అధికరణం ప్రకారం ప్రతి పౌరుడికి న్యాయం అందించడమే లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ అన్నారు. ములుగు జిల్లా లో నిర్మించ తలపెట్టిన 10 ం 2 కోర్ట్ భవనానికి శనివారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో వర్చువల్ గా వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి చీఫ్ జస్టిస్ ప్రసంగించారు. పౌరిడి ప్రాథమిక హక్కుల పరిరక్షణే ధ్యేయం కావాలని వారు పేర్కొన్నారు. వ్యవస్థలోని అన్ని వర్గాల సహకారం, వనరుల లభ్యత న్యాయ వ్యవస్తకు ఉందని వారు తెలిపారు. గట్టమ్మ దగ్గర కోర్టు భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ హై కోర్ట్ జస్టిస్ ఈ.వి.వేణుగోపాల్ జస్టిస్ ఎన్. రాజేశ్వర్ రావు హాజరైయారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. వి. పి.సూర్య చంద్ర కళా అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ లు హై కోర్ట్ న్యాయమూర్తులకు స్వాగతం పలికారు.సర్వమత ప్రార్ధనలు నిర్వహించిన అనంతరం పునాది రాయి వేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. జస్టిస్ ఈ.వి.వేణుగోపాల్ మాట్లాడుతూ జిల్లాకు న్యాయస్థాన భవన సముదాయం మంజూరు కావడం ఆనందిచదగిన విషయం అన్నారు. కొత్త కోర్టు ఏర్పాటు అనేది సిబ్బందికి, న్యాయవాదులకు మరియు కక్షిదారులకు ఎంతో ఉపయోగకరం అన్నారు. చారిత్రక నేపధ్యం వున్న ములుగు జిల్లాలో కోర్టు ఏర్పాటుతో నేరాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుందని జస్టిస్ తెలిపారు. జస్టిస్ ఎన్.రాజేశ్వర్ రావు మాట్లాడుతూ కోర్టు భవనాలు న్యాయ దేవాలయాలు అన్నారు. కేసుల్లోని ఇరువర్గాలకు న్యాయం జరిగే విధంగా న్యాయవ్యవస్థ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి శబరీష్, సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి టీ. కన్నయ్య లాల్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వేణుగోపాల చారి, గవర్నమెంట్ ప్లీడర్ డి . రాంసింగ్ ప్రధాన కార్యదర్శి రంగోజు బిక్షపతి, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీవో వెంకటేష్, జిల్లా అధికారులు, న్యాయవాదులు, పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప దేవాలయాన్ని సందర్శించిన హైకోర్టు జడ్జీలు











**అక్షర విజేత, వెంకటాపూర్ (రామప్ప):-** వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో గల ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప దేవాలయాన్ని శనివారం హై కోర్టు జడ్జీలు ఈ వి వేణుగోపాల్, నామవరపు రాజేశ్వర్ రావులు సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకర్లు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను అందజేశారు ఆలయ మండపంలో వారిని ఈవో బిల్లా శ్రీనివాస్ శాలువాలతో సత్కరించారు. ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ గోరంట్ల విజయకుమార్ వివరించారు వారి వెంట ములుగు భూపాలపల్లి జడ్జిలు సూర్య చంద్రకళ, రమేష్ బాబు, ఏటూరు నాగరం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, ఆర్డీఓ వెంకటేష్, తహసీల్దార్ గిరి బాబు, సిఐ లు సురేష్, శంకర్, ఎస్సై చల్ల రాజు, ఈవో శ్రీనివాస్, బార్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది, పోలీస్, రెవిన్యూ, దేవాదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది, టూరీస్ట్ పోలిస్ లు తదితరులు ఉన్నారు

# మద్యం సేవించి వాహనాలు నడిపిన 06 మందికి 60,000 వేల రూపాయల జరిమానా

### గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి




**అక్షర విజేత గజ్వేల్ :** మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి ఒక్కొక్కరికి 10వేల రూపాయల జరిమానా అమల్లోకి రావడం జరిగింది అని గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళిఅన్నారు. గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్ క్యాసారం ఎక్స్ రోడ్ తూప్రాన్ రోడ్ ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్ ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 06 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శనివారం రోజు గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతి గౌడ్ ముందు హాజరుపరచగా విచారణ చేసి 06 మందికి 60,000 వేల రూపాయల జరిమాన విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# రైతులను ఆదుకోవాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకుల నిరసన







**అక్షర విజేత: చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని చిగురుమామిడి మండల డిప్యూటీ తహసీల్దార్ కు బీజేపీ నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు ఇందులో ఇటీవల కురిసిన వర్షాలకు మండలం లోని గ్రామాల లో పంట నష్ట పోయిన రైతుల వద్దకు వ్యవసాయ అధికారులు వెళ్లి జరిగిన నష్టాన్ని అంచనా వేసి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం అందించాలన్నారు వర్షంలో తడిసి నల్లబడిన మొలకెత్తిన ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలన్నారు బారి వర్షాలకు పాడి ఆవులు చనిపోయిన కుటుంబాలకు నష్ట పరిహారం అందించాలన్నారు రైతులకు ఒక్కో ఎకరాకు దాధాపు ముప్పై వేల వరకు నష్ట పరిహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్, జిల్లా నాయకులు ముంజ చంద్రయ్య, తాజా మాజీ ఉపసర్పంచ్ బుదర్తి మహేందర్, మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్, కంది శంకర్, పదాల శ్రీనివాస్,పెందోట రఘునాథ్ చారి, నడిగొట్టు కిరణ్, దొంత కర్ణాకర్ సిద్ధెంకి అనిల్,నిమ్మ రమాకాంత్ రెడ్డి,పెరల రవీందర్, వరికోలు మల్లేశం తదితరులు పాల్గొన్నారు

# ప్రేమ్ సాగర్ కు ఘన నివాళులు..

### ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ భద్రయ్య..



**అక్షర విజేత,వెంకటాపూర్ (రామప్ప):-** ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కమిటీ ప్రధాన కార్యదర్శి లతా సాగర్ భర్త ప్రేమ్ సాగర్ శనివారం రోజున ఉదయం మరణించగా మండలంలోని నల్లగుంట గ్రామంలో జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య వారి కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి నివాళులర్పించారు.ప్రేమ్ సాగర్ మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. వారి వెంట జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, వెంకటాపూర్ మండల అధ్యక్షులు ఎనబోతుల రాజు, ములుగు మండల అధ్యక్షులు డాక్టర్ వీరమల్ల రాము, నల్లగుంట మాజీ ఎంపీటీసీ చర్లపల్లి సతీష్ గౌడ్ జిల్లా, మండల నాయకులు తదితరులు ఉన్నారు.ఫోటో రైటప్: ప్రేమ్ సాగర్ పార్థివ దేహానికి నివాళు లర్పిస్తున్న ఎన్ హెచ్ ఆర్ సి నాయకులు

# ఆంధ్రప్రభ రిపోర్టర్ కడుమూరు రాములు కన్నుమూత



**అక్షర విజేత షాబాద్ :** షాబాద్ మండలానికి చెందిన ఆంధ్రప్రభ పత్రిక రిపోర్టర్ కడుమూరు రాములు ఉదయం గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన ఆకస్మిక మరణం జర్నలిస్టు వర్గాలతో పాటు స్థానిక ప్రజల్లో కూడా తీవ్ర విషాదాన్ని నెలకొల్పింది. రాములు గారు సుదీర్ఘకాలంగా జర్నలిజం రంగంలో సేవలందిస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ముందుండేవారు. ఆయన మరణవార్త తెలిసి పలువురు రాజకీయ నాయకులు, పాత్రికేయులు, ప్రజా ప్రతినిధులు చివరి చూపు కోసం హాజరయ్యారు. మృతదేహాన్ని సందర్శించిన వారిలో రాంగారెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌చార్జి పానెం భీమ్ భరత్, షాబాద్ ఎస్ఐ రవికుమార్, తోంట వెంకటయ్య, అక్షోక్, దండు రాహుల్, మాజీ సర్పంచ్ జంగయ్య, మాజీ సర్పంచ్ షాబాద్ తమల్లి రవీందర్, మరియు స్థానిక ప్రెస్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. రాములు గారి సేవలను స్మరించుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేయగా, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అందరూ ప్రార్థించారు.

# 30 మొబైల్ ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందజేసాం

### పెద్ద ఎత్తున ఫోన్లు రికవరీ కావడం సంతోషకరం

### మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్





**అక్షరవిజేత,పాపన్నపేట :** పాపన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో 30 మొబైల్ ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందజేశామని, పెద్ద ఎత్తున ఫోన్లు రికవరీ కావడం సంతోషకరమని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ అన్నారు.శనివారం పాపన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో అక్టోబర్ మాసంలో రికవరీ ఆయన 30 ఫోన్లను శనివారం బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ రికవరీ ఆయన ఫోన్ ల విలువ సుమారు రూ. 5.05లక్షలు ఉంటుందన్నారు.ఠాణా పరిధిలో ఇప్పటి వరకు 381ఫోన్లు రికవరీ అయినట్లు పేర్కొన్నారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఇప్పటి వరకు చాలా ఫోన్లు రికవరీ అయినట్లు తెలిపారు.ఫోన్లు రికవరీ అవడం చాలా సంతోషకరమని అన్నారు. ఎక్కడైనా ఫోన్ పోగొట్టుకున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు.పోలీసు అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్, రూరల్ సీఐ జార్జ్, ఎస్సై శ్రీనివాస్ గౌడ్, పోలీసు కానిస్టేబుళ్లు నానుసింగ్, బస్వరాజు, హఫీజ్, తదితరులున్నారు.

# మైనంపల్లి రోహిత్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ.!

### మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొడకంచి శివ గౌడ్!!





**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొడకంచి శివ గౌడ్ మరియు స్నేహితులతో కలిసి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ వైద్యశాలలో అనారోగ్యలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడకంచి శివ గౌడ్ మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ తండ్రి మైనంపల్లి హనుమంతరావు బాటలో నడుస్తూ ప్రజాసేవే పరమవదిగా రాజకీయాల్లో సరికొత్త మార్పులకు నాంది పలుకుతున్న యువ నాయకులు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అని అన్నారు. ఆ భగవంతుని దయవల్ల నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని శివంపేట మండలం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొడకంచి శివ గౌడ్ అన్నారు.

# మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ.!

### మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొడకంచి శివ గౌడ్!!



**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొడకంచి శివ గౌడ్ మరియు స్నేహితులతో కలిసి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ వైద్యశాలలో అనారోగ్యలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడకంచి శివ గౌడ్ మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ తండ్రి మైనంపల్లి హనుమంతరావు బాటలో నడుస్తూ ప్రజాసేవే పరమవదిగా రాజకీయాల్లో సరికొత్త మార్పులకు నాంది పలుకుతున్న యువ నాయకులు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అని అన్నారు. ఆ భగవంతుని దయవల్ల నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని శివంపేట మండలం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొడకంచి శివ గౌడ్ అన్నారు.

# ఇబ్రహీం.. రియల్ స్టార్!



ప్రేక్షకుల ఆదరాభిమానాలు పొందకముందే.. నెటిజన్ల హృదయాలను కొల్లగొడుతున్నాడు ఇబ్రహీం అలీఖాన్. బాలీవుడ్‌లోకి అడుగుపెట్టకముందే.. సామాజిక మాధ్యమాల్లో 'రైజింగ్ స్టార్'గా వెలుగొందుతున్నాడీ సైఫ్ అలీఖాన్ వారసుడు. తాజాగా, ఒక మూగ-చెవిటి వ్యక్తితో సైగల భాషలో సంభాషించి.. నెటిజన్ల మన్ననలు పొందుతున్నాడు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కాగా.. అందరూ ఇబ్రహీంను పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. ఇబ్రహీం అలీఖాన్ పటౌడి.. బాలీవుడ్ స్టయిలిష్ హీరో సైఫ్ అలీఖాన్-అమృతా సింగ్ దంపతుల కొడుకు. 2008లో వచ్చిన 'తాషన్' చిత్రంలో సైఫ్ చిన్ననాటి పాత్రతో బాలనటుడిగా ఇండస్ట్రీలో అడుగుపెట్టాడు. 'రాకీ ఔర్ రాణీకి ప్రేమ్ కహానీ' చిత్రానికి అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశాడు. నెట్‌ఫ్లిక్స్ రొమాంటిక్ కామెడీ చిత్రం 'నాదానియన్'తో హీరోగా కెరీర్ మొదలుపెట్టాడు. తాజాగా, ఇబ్రహీం నటించిన 'సర్జమీన్' చిత్రం.. జియో హాట్‌స్టార్ వేదికగా విడుదలైంది. ఈ చిత్రానికి సంబంధించి ఇటీవలే ముంబయిలో ప్రీమియర్ షో ఏర్పాటు చేశారు. ఆ కార్యక్రమానికి హాజరైన ఇబ్రహీంతో ఫొటో దిగడానికి ఒక అభిమాని ఆసక్తిచూపాడు. ఈ సందర్భంగా తను 'మూగ-చెవిటి' అంటూ సైగల భాషలోనే ఇబ్రహీంతో మాట్లాడాడు. అతని సైగలకు స్పందించిన ఇబ్రహీం.. 'ఐ లవ్ యూ' అంటూ సంజ్ఞా భాషలోనే చెప్పాడు. అతని చేతిని అందుకొని.. గట్టిగా కౌగిలించుకున్నాడు. అభిమానితో ఫొటోలు దిగి.. 'నువ్వు ఇంటికి క్షేమంగా వెళ్లి పడుకో..' అంటూ సైగలతోనే చెప్పాడు. ఇలా.. ఇబ్రహీం, ఆ అభిమాని మధ్య జరిగిన ఈ సంజ్ఞల సంభాషణ.. ఇంటర్‌నెట్‌లో వైరల్‌గా మారింది. దాన్ని చూసినవాళ్లంతా ఈ యంగ్‌హీరోపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఇబ్రహీంపై తమ ప్రేమ, గౌరవం వందల రెట్లు పెరిగాయని, తాను నిజంగా 'ఒక స్టార్' అని నిరూపించుకున్నాడని నెటిజన్లంతా కొనియాడుతున్నారు. 'సర్జమీన్' హిట్ టాక్‌తో మంచి వ్యూస్ సాధిస్తుండగా.. ఇబ్రహీం మూడో సినిమా 'డైలర్' చిత్రీకరణలో ఉన్నది.

# మెదడుకు మేత



భూమిపై ఉన్న జీవకోటిలో మనిషిని ప్రత్యేకంగా నిలిపేది.. అతని మెదడు మాత్రమే! తనకున్న అదనపు అర్హత.. అతని తెలివితేటలే! వాటి సాయంతోనే.. అన్ని జీవులపైనా ఆధిపత్యాన్ని చూపుతున్నాడు. ఈ క్రమంలో మనిషి మనుగడలో 'మెదడు' కీలకంగా మారుతున్నది. తాజాగా, వరల్డ్ బ్రెయిన్ డే సందర్భంగా.. 'మెదడు ఆరోగ్యం'పై 'హార్వర్డ్ హెల్త్ పబ్లిషింగ్' కొన్ని సూచనలు చేసింది. వాటిని పాటిస్తే.. మెదడు ఆరోగ్యంతోపాటు మానసిక స్థితినీ మెరుగుపరుచుకోవచ్చు. బ్రెయిన్‌ను నిత్యం పనిచేయిస్తూనే ఉండాలి. అప్పుడే దానిలో కొత్తకొత్త కనెక్షన్లు పుట్టుకొస్తాయి. కాబట్టి.. ఎప్పుడూ ఏదో ఒకటి చదువుతూ ఉండండి. క్రాస్‌వర్డ్స్, సుడోకు లాంటి ఫజిల్స్‌ను పూర్తిచేయడం, చదరంగా ఆడటం, వేరే భాష నేర్చుకోవడం.. ఇలా సరికొత్త సమాచారంతో మీ మెదడు కుస్తీ పడేలా చూసుకోండి. క్రమంతప్పని వ్యాయామం.. మీ శరీరంతోపాటు మెదడునూ కాపాడుతుంది. రోజూ కనీసం 30 నిమిషాలపాటు నడిస్తే.. మెదడుకు కావాల్సిన ఆక్సిజన్ అందుతుంది. ఇది బ్రెయిన్‌లో కొత్త న్యూరాన్ల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. వ్యాయామంతో రక్తపోటు, ఒత్తిడి కూడా తగ్గుతుంది. భోజనంలో అన్నిరకాల పదార్థాలు ఉండేలా చూసుకోండి. ఆకుకూరలు, బెర్రీలు, గింజలు, చేపలు, బీన్స్‌ను ఎక్కువగా తీసుకోండి. ఇవన్నీ మెదడు ఆరోగ్యానికి భరోసా ఇచ్చే ఒమేగా-3, ఫోలేట్, యాంటి ఆక్సిడెంట్లను అందిస్తాయి. రక్తపోటును అదుపులో ఉంచుకోండి. ముఖ్యంగా, మధ్య వయస్కులలో అధిక రక్తపోటు.. చిత్తవైకల్య ప్రమాదాన్ని రెట్టింపు చేస్తుంది. కాబట్టి, బరువును నియంత్రణలో ఉంచుకోవడంతోపాటు ఆహారంలో ఉప్పును తగ్గించుకోండి. ఇక ధూమపానం, మద్యపానం కూడా మెదడు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. పొగాకులో ఉండే నికోటిన్, మద్యంలో ఉండే కెఫీన్.. రక్త నాళాలపై ప్రభావం చూపుతాయి. వీటిని పక్కన పెట్టేస్తే.. బ్రెయిన్ బాగుంటుంది. భావోద్వేగాలతోపాటు నిద్రనూ జాగ్రత్తగా చూసుకోండి. ఆందోళన, నిరాశ, అలసట, దీర్ఘకాలిక నిద్రలేమి.. ఏకాగ్రతతోపాటు జ్ఞాపకశక్తినీ దెబ్బతీస్తాయి. మెదడు ఆరోగ్యంగా ఉండాలంటే.. రోజూ ఏడు నుండి తొమ్మిది గంటలపాటు కంటినిండా నిద్రపోండి. తలకు గాయం కాకుండా కాపాడుకోండి. ద్విచక్రవాహనాలు నడిపేటప్పుడు, క్రీడల సమయంలో తలకు దెబ్బతగలకుండా.. హెల్మెట్ ధరించండి. ఇలాంటి ఆరోగ్యకరమైన అలవాట్లు.. మెదడును సంపూర్ణ ఆరోగ్యంగా ఉంచుతాయి.


# స్వీట్ పొటాటో గ్రిల్డ్ శాండ్‌విచ్ బైట్స్

కావలసిన పదార్థాలు



**చిలగడదుంప:** పెద్దవి రెండు , బ్రెడ్: ఆరు , కొత్తిమీర తరుగు: పావుకప్పు , ధనియాలు-జీలకర్ర పొడి: అరస్పూను , పచ్చిమిరపకాయలు: మూడు నిమ్మకాయ: సగం ముక్క , అల్లం: చిన్నముక్క , నెయ్యి: టీ స్పూను ,ఉప్పు: తగినంత

**తయారీ విధానం:** ముందుగా చిలగడదుంపలను శుభ్రంగా కడిగి మీడియం సైజు ముక్కల్లా కోసుకోవాలి. వాటిని గిన్నెలో వేసి దాన్ని కుక్కర్‌లో ఉంచి ఆవిరి మీద ఉడికించాలి. ఇప్పుడు చెక్కు తీసి మెత్తగా చిదమాలి. కొత్తిమీర పచ్చిమిరపకాయలను సన్నగా తరుక్కోవాలి. ఇప్పుడు చిలగడదుంపల్లో ఈ కొత్తిమీర, పచ్చిమిరపకాయల తరుగుతోపాటు ధనియాలు-జీలకర్ర పొడి, ఉప్పు వేసి కలపాలి. చివర్లో కొద్దిగా నిమ్మరసం పిండాలి. లేదంటే ఆమ్‌చూర్ పొడి (ఒక స్పూన్) కూడా వేసుకోవచ్చు. అల్లం ఫ్లేవర్ ఇష్టపడే వాళ్లు సన్నగా తరిగిన అల్లం ముక్కల్ని కూడా కలుపుకోవచ్చు. ఇప్పుడు బాగా కలిపిన చిలగడదుంప మిశ్రమాన్ని రెండు బ్రెడ్ ట్కస్లైసుల మధ్య మందపాటి పూతలాగా రాయాలి. గ్రిల్ అవకాశం ఉంటే అందులో దీన్ని కాల్చుకోవచ్చు. లేదంటే పెనం మీద కొద్దిగా నెయ్యి వేసి రెండు వైపులా కాల్చుకొని చిన్న చిన్న ముక్కలుగా కోసి సర్వ్ చేయాలి. ఈ బ్రెడ్ బైట్లు కొత్త రుచితో తినేందుకూ సులభంగా ఉంటాయి.



# పదే పదే బాత్రూంకి వెళ్లాల్సి వస్తుందా..? ఈ సమస్య నుంచి ఎలా బయటపడాలంటే..?

తరచుగా మూత్ర విసర్జన అనేది ఒక సాధారణ సమస్య. కానీ, కొందరు మూత్ర విసర్జనకు వెళ్లి వచ్చిన కొద్దిసేపటికే మళ్లీ వచ్చినట్లుగా అనిపిస్తుంటుంది. కానీ, ఇది సాధారణమైన విషయం మాత్రం కాదు. ఇది ఓవర్ యాక్టివ్ బ్లాడర్ (%బాజవతీఖషీఱజవ దీశ్రీఖఎఎవతీ - జాాదీ%) అనే ఆరోగ్య సమస్య కావొచ్చని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. మూత్రాశయంలో చాలా తక్కువ మూత్రం స్టోర్ అయినా.. మళ్లీ మళ్లీ మూత్రం విసర్జనకు వెళ్లాలనిపిస్తుంది. ఈ సమస్యతో పగలు, రాత్రి మూత్రవిసర్జనకు వెళ్లాల్సి వస్తుంది. దాంతో రాత్రిళ్లు నిద్రాభంగం కలుకడంతో పాటు సామాజిక జీవితానికి, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుంది.

**ఓవర్‌యాక్టివ్ బ్లాడర్ లక్షణాలు**

రోజుకు ఎనిమిది సార్లు కంటే ఎక్కువ.. రాత్రి రెండుసార్లు కన్నా ఎక్కువ బాత్రూంకి వెళ్లడం ఓవర్ యాక్టివ్ బ్లాడర్ లక్షణాలని వైద్యులు పేర్కొంటున్నారు. అకస్మాత్తుగా మూత్ర విసర్జన కోరికలు కలుగడం.. మూత్రాన్ని నియంత్రించలేకపోవడం, మలమూత్ర నియంత్రణ లోపం (%బతీస్త్రవ అఅఞశీఅఱఅవఅఎవ%) కూడా దాని లక్షణాలేనని పేర్కొంటున్నారు. ఈ సమస్య మూత్రాశయ కండరాల్లో అసాధారణ సంకోచం, వయస్సు పెరిగే కొద్దీ సమస్య పెరగడం, నాడీ వ్యవస్థకు సంబంధించిన రుగ్మతలు (స్ట్రోక్, మల్టిపుల్ స్క్లెరోసిస్/స్పైనల్ కార్డ్ గాయం) కారణం కావచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. మధుమేహం, మలమూత్ర మార్గ సంబంధిత ఇన్ఫెక్షన్లు (%ఖ×%), కాఫీ.. ఆల్కహాల్ లాంటివి ఎక్కువగా తీసుకోవడం, అధికంగా నీరు లేదంటే ఇతర ద్రవాలు తీసుకోవడం కారణాలుగా చెబుతున్నారు.


**నియంత్రణ ఇలా..**

ఈ సమస్య బారి నుంచి బయటపడేందుకు జీవనశైలిలో మార్పులు చేసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. కాఫీ, ఆల్కహాల్ మోతాదును తగ్గించాలి. రోజంతా నీరు పరిమితంగా తీసుకోవడం ఉత్తమమని చెబుతున్నారు. నిద్రపోయే రెండుగంటల ముందు ద్రవ పదార్థాలు తీసుకోవడం మానేయాలని సూచిస్తున్నారు. మూత్ర విసర్జన అలవాటును సమయ పరిమితిలో ఉంచడం.. మూత్ర విసర్జన వ్యవధిని క్రమంగా పెంచుతూ రావాలని సూచిస్తున్నారు. పలు వ్యాయమాలు, ఫిజియోథెరపితో సమస్య నుంచి గట్టెక్కవచ్చని పేర్కొంటున్నారు. కెగెల్ వ్యాయామాలు మలమూత్ర నియంత్రణకు ఉపయోగపడతాయి. ఇవి పెల్విక్ కండరాలను బలంగా ఉంచుతాయని చెబుతున్నారు.

## వైద్యుడిని ఎప్పుడు సంప్రదించాలి..?

సమస్య ఎక్కువగా ఉంటే వైద్యుడిని సంద్రించి మందులు వాడడం వల్ల సమస్య తగ్గుతుంది. ప్రత్యేక సందర్భాల్లో శస్త్రచికిత్స, న్యూరోస్టిమ్యులేషన్, ఇతర చర్యలు పని చేయని సమయంలో.. న్యూరోమోడ్యులేషన్ పద్ధతులను అవలంభించవచ్చన్నారు. ఈ సమస్య నిద్ర, ఉద్యోగం, వ్యక్తిగత జీవితాన్ని ప్రభావితం చేస్తుంటే.. మూత్ర విసర్జన సమయంలో మంట, రక్తం రావడం, తీవ్రమైన నొప్పి ఉంటే ఆలస్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించాలి. ఓవర్‌యాక్టివ్ బ్లాడర్ సాధారణ ఆరోగ్య సమస్య లాంటిదే అయినా, దీన్ని నిర్లక్ష్యం చేస్తే రోజువారీ మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావితం చేస్తుంది. ఆరోగ్య నిపుణులను సంప్రదించి సలహాలు సూచనలు పాటిస్తే సమర్థవంతంగా సమస్య నుంచి బయటపడేందుకు అవకాశం ఉంటుంది.

# సమస్యల సుడిగుండాన్ని ఈదిన 'సంచారి'




తాతల కాలం నుంచి తరాలుగా సంచార జీవనం సాగించిన గంగిరెద్దులోళ్ల కథ.. ఆత్మవిశ్వాసం నింపే అద్భుతమైన, ఆకట్టుకునే కథ.. 'సంచారి' నవల. రచయిత పెద్దింటి అశోక్ కుమార్ రాసిన ఈ నవల కష్టాల్లో ఉన్నప్పుడు ఎలా బయటపడాలో తెలియజెప్పే అద్భుతమైన వ్యక్తిత్వ వికాస గ్రంథం. ఆదిమకాలంలో సంచార జీవిగా ఉన్న మానవుడు పరిణామక్రమంలో స్థిర నివాసం ఏర్పర్చుకున్నట్టు.. ఈ కథలో రాజలింగం అనే ఓ వ్యక్తి సంచార జీవితం వీడి గ్రామీణ జీవితాన్ని ప్రారంభిస్తాడు. అయినా రెక్కాడితేగానీ డొక్కాడని బతుకులు. తాను పడ్డ కష్టం తన పిల్లలు పడొద్దని ఆలోచించిన మంచి తండ్రి రాజలింగం. బతుకుదెరువు కోసం దుబాయ్ పోతాడు. ఏజెంటు మోసానికి గురై.. దేశంకాని దేశంలో జైలు జీవితం అనుభవిస్తాడు, అష్టకష్టాలు పడుతాడు. విదేశానికి పోయేటప్పుడు అలికిముగ్గేసిన వాకిలి లెక్కున్న సంసారం.. తిరిగి ఇంటికి వచ్చి చూస్తే పొక్కిలిపొక్కిలి అయినట్టు కనిపిస్తుంది. చేతిలో చిల్లిగవ్వలేదు, కుటుంబం గాడిలో లేదు. కంటిముందు అన్నీ సమస్యలే. మూడేండ్లు ఊళ్లో లేకపోతే పచ్చని సంసారం పుట్టెడు సమస్యల నిలయంగా మారడంతో చలించిపోతాడు. కష్టాల బతుకును చక్కదిద్దుకుందామని దూరదేశం పోతే అక్కడ అవస్థలు పడాల్సి వచ్చింది. బతుకు పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు మారింది. ఇంటికొచ్చి చూస్తే దారితప్పిన కొడుకు.. గాడితప్పిన బిడ్డ బతుకు. తనపై తప్పు ఎవరిపైనా కోపం చూపించలేని దయనీయమైన, నిస్సహాయురాలైన భార్య. ఎటుచూసినా సమస్యల సుడిగుండాలే. కథ చదువుతుంటే 'ఇన్ని సమస్యల్లో ఇరుక్కున్న మనిషి జీవితం ముందుకెలా సాగుతుంది? అసలు ఇన్ని సమస్యలు పరిష్కారం అవుతాయా? ఒకవేళ అయితే ఎలా అవుతాయి?' అని పాఠకుడికి అనిపిస్తుంది. కానీ, వాటిని సమర్థవంతంగా ఎదుర్కొన్న రాజలింగం కథే ఈ 'సంచారి' నవల. కుటుంబ కష్టాలతో, చదువులో, ఉద్యోగంలో, విదేశీ ఆశలు ఆవిరై రకరకాల కారణాలతో బతుకు చిందరవందరగా మారి, కొందరు అధైర్యంతో విపరీత నిర్ణయాలు తీసుకున్న ఉదంతాలను మనం నిత్యం చూస్తున్నాం. సమస్యలు చుట్టుముట్టినప్పుడు చేసేదేమీ లేదని చేతులెత్తేసేవాళ్లు కొందరు. కానీ, మనిషి ఎంతటి దీనంగా ఉన్నా.. సమస్యలెన్ని ఉన్నా ఎంత పెద్దగా ఉన్నా శక్తిని, ధైర్యాన్ని మొత్తం కూడదీసుకుని%ొ%. సమస్యలపై సమరభేరి మోగిస్తే, ఆత్మవిశ్వాసంతో కొట్లాడితే ఎంతటి సమస్యనైనా, ఎలాంటి స్థితిలోనైనా, ఎవ్వరైనా పరిష్కరించుకోగలరు. కష్టాలను దాటుకుని ఒడ్డున పడగలరు. అలా గట్టిగా నిలబడ్డవాళ్లు విజేతలుగా నిలుస్తారు. అలాంటి ఓ విజేతనే సంచారి నవలలోని మన కథానాయకుడు రాజలింగం. చిందరవందరగా మారిన కుటుంబాన్ని తిరిగి చక్కదిద్దిన రాజలింగం స్ఫూర్తిగా నిలుస్తాడు. సమస్యలకు ఎవరినీ నిందించడు. సమస్యలకు పరోక్షంగా తను ఎంత వరకు కారణమో ఆలోచించుకుంటాడు. పరిష్కరించుకోవాల్సింది తనేనని నిర్ణయించుకుంటాడు. బాధ్యతను భుజాల మీద వేసుకుంటాడు. దిక్కుతోచని కుటుంబానికి దారిచూపే బాధ్యత తనదే అనుకుంటాడు. ఒక్కసారిగా మీదపడ్డ సమస్యలను పరిష్కరించాలంటే కూడా ఓ పద్ధతి ఉంటుందని మనకు బోధిస్తాడు రాజలింగం. ఒక్కో సమస్యను ఓర్పుగా, నేర్పుగా పరిష్కరిస్తాడు. సమస్యలను ఒకదాని తర్వాత ఒకటి ఎలా పరిష్కరించుకోవచ్చో నేర్పిస్తాడు. ఈ క్రమంలో అతని చాకచక్యం అబ్బురపరుస్తుంది. రాజలింగం ధైర్యసాహసాలు పాఠకులకు ఓ వ్యక్తిత్వవికాస పాఠమనే చెప్పాలి. నమ్మించి మోసం చేసినవాళ్లకు ఎలా బుద్ధి చెప్పాడు? అనేది కూడా చాలా ఆసక్తికరం. నవలలోని ప్రతీ ఘట్టంలో రాజలింగంలో మనకు మనమే కనిపిస్తాం. అతడు చూపిన ధైర్యం మనతోని కూడా అయితది అనిపిస్తుంది. పుస్తకం చదువుతూ ఉండగా మన మనసులోకి ఒక్కో అక్షరం ఆత్మవిశ్వాసం నింపుతుంది. నీరసపడ్డ మనిషికి సైైన్ ఎక్కుతున్న భావన కలుగుతుంది. సమస్యల సుడిగుండాన్ని ఎలా ఈదుతూ బయటపడొచ్చు? అందులో చిక్కుకున్న మనవాళ్లను ఎలా రక్షించుకోవచ్చు? అనే మార్గదర్శనం చేసే సంచారి నవల%ొ% ప్రతీఒక్కరూ చదవాలి. ఈ పుస్తకంలో రాజలింగం ఎదుర్కొనే సమస్యలే మన జీవితంలో ఉండకపోవచ్చు. మనకు మరో రకమైన సమస్యలు ఉండొచ్చు. కానీ, ఎలా ఎదుర్కోవాలో చెప్పిన విధానం.. అందరికీ, అన్ని సమస్యలకూ వర్తిస్తుంది.



# నుడిపై గడబిడ ఎందుకు?

ప్రముఖ సినీ నటుడు కమల్‌హాసన్ ఇటీవల తమిళం నుంచి కన్నడ భాష పుట్టిందని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై కన్నడిగులు తమ నిరసనలను తెలిపారు. అంతేకాదు, కమల్‌హాసన్ వెంటనే క్షమాపణ చెప్పాలనీ వారు డిమాండ్ చేశారు. కమల్‌హాసన్ మాత్రం తాను సోదరభావంతో చేసిన ప్రకటనను వక్రీకరించారని, దీనిపై క్షమాపణ చెప్పే ప్రసక్తి లేదని ప్రకటించారు. అయితే, ఈ గొడవ చిలికి చిలికి గానవానలా మారింది. కమల్ నటించిన 'థగ్‌లైఫ్' సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో కన్నడ నటుడు శివరాజ్‌కుమార్ సమక్షంలో కమల్‌హాసన్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అయితే, మొత్తం వ్యవహారం అనవసరంగా రాద్ధాంతమైంది. ఒకసారి ఈ వివాదంలోకి వెళ్లేముందు, మనం ద్రవిడ భాషల పుట్టుక, వాటి పరిణామం గురించి చర్చిస్తే ఈ వివాదాలకు తావే ఉండదు. భారతీయ భాషలు ఇండో ఆర్యన్, ద్రావిడ అనే రెండు శాఖలుగా విభజించబడ్డాయి. ముఖ్యంగా మూల ద్రావిడం నుంచి తెలుగు, తమిళం, మలయాళం ఇంకా అనేక ఇతర గిరిజన భాషలు ఉద్భవించాయి. ఇందులో తమిళం పురాతన భాషగా వెలుగొందింది. అట్లాగే మూల ద్రవిడ వృక్షం నుంచి తెలుగు, కన్నడం, మలయాళం కొమ్మలుగా ఏర్పడ్డాయి. మూల ద్రావిడం నుంచి ఆవిర్భవించిన గిరిజన భాషలు 'బ్రాహ్వీ' లాంటివి పాకిస్థాన్‌లో ఉండటం, కురుక్, కోలామి లాంటి భాషలు మధ్య భారతంలో ఉండటం, గోండి, గదబ, ఇరుళ, తోడా లాంటి గిరిజన భాషలు దక్షిణ భారతంలో ఉండటం ద్రావిడ భాషల వ్యాప్తిని, విశిష్టతను తెలియజేస్తున్నాయి. ఈ భాషలు మూల ద్రావిడం నుంచి ఆవిర్భవించాయి కాబట్టి వీటికి సారూప్యత, భాషా నిర్మాణ పద్ధతిలో పోలికలుంటాయి. కాలక్రమంలో రాజ్యాలు, భౌగోళిక సరిహద్దుల మార్పులతో ఈ భాషలు మరింత మార్పునకు లోనై తమ ప్రత్యేకమైన అస్తిత్వాన్ని చాటుకున్నాయి. తమిళంలో 'సంగం' సాహిత్యం (క్రీ.పూ.) 5-10వ శతాబ్దంలో 'తిరుక్కురల్', 'శిలప్పదిగారం', 'మణిమేఖలై' లాంటి ప్రసిద్ధ గ్రంథాలు ఆ తర్వాత నయనార్లు (శివుని ఆరాధకులు), ఆల్వార్లు (విష్ణు ఆరాధకులు) తమ భక్తి రచనలతో ఈ భాషను సుసంపన్నం చేశారు. అయితే, ప్రస్తుత చర్చలో భాగంగా కన్నడ భాష విషయానికి వస్తే.. ద్రావిడ భాషలలో దీని విలక్షణతను నిలుపుకొని కస్తూరి కన్నడగా ప్రసిద్ధి చెందింది. 'కవిరాజ మార్గం' అనే గొప్ప గ్రంథం వెలయగా, 10వ శతాబ్దంలో పంప, రణా, పొన్న కవిత్రయం కన్నడకు మరింత కావ్య గౌరవం కల్పించారు. పద్య, గద్యాలతో కూడిన 'చంపూ' ప్రక్రియను కన్నడ భాష ప్రాచుర్యంలోకి తెచ్చింది. అద్భుతమైన 'యక్షగాన' సంప్రదాయానికి నాందిపలికి, ఇప్పటికి సజీవంగా నిలుపుకున్నది. కన్నడ భాషను జైనులు విపరీతంగా ఆదరించారు. జైన మత చరిత్ర మొత్తం కన్నడ గ్రంథాల్లో నిక్షిప్తమై ఉన్నది. తెలుగు వారు విపరీతంగా ఆదరించే 'రాయల' వారి రాజభాష 'కన్నడ'నే. అయినా తెలుగును ప్రోత్సహించడం అతడి రాజనీతిజ్ఞతకు నిదర్శనం. యూఆర్ అనంతమూర్తి, భైరప్ప లాంటివారి రచనలు ఆధునిక కాలంలో ఈ భాషను సుసంపన్నం చేశాయి. అత్యధిక జ్ఞాన్‌పీఠ్ అవార్డులు గెలుచుకున్న ప్రాంతీయ భాష ఇది. 'గుబ్బి వీరన్న' కన్నడ నాటక కళాబృందం, కన్నడ భాషను జన బాహుళ్యంలోకి తెచ్చింది. గిరీశ్ కర్నాడ్ 'యయాతి', 'తుగ్లక్' భారతీయ సాహిత్యానికి తునకలు. కన్నడ లిపి తెలుగును పోలి ఉంటే, భాష నిర్మాణపరంగా తమిళానికి చేరువగా ఉంటుంది. 'కువెంపు', 'సర్వజ్ఞ' లాంటివారు మధ్యయుగంలో ఈ భాషా సాహిత్యాన్ని మరింత అందంగా తీర్చిదిద్దారు. ఇటీవలి కాలంలో కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి వీరప్ప మొయిలీ రామాయణ కావ్యాన్ని రచించారు. విశ్వకవి రవీంద్రుడు అభిమానించే భాషగా కన్నడ ప్రసిద్ధి పొందింది. గాంధేయవాది అయిన వినోబా భావే కన్నడ లిపిని 'విశ్వ లిపి' అని కొనియాడారు. వచన కన్నడ ఉద్యమాన్ని సంఘ సంస్కర్తలైన బసవన్న, అక్కమహాదేవి బలంగా ఉపయోగించుకున్నారు. వీరశైవం భాషా సంస్కరణ పోటీ పడగా, పురంధర దాసు వైష్ణవ సంప్రదాయాన్ని కన్నడ కీర్తనలలో ప్రవేశపెడితే కర్ణాటక సంగీతం కొత్తపుంతలు తొక్కింది. ఇది 'హరిదాస' సంప్రదాయానికి నాంది పలికింది. బహుశా ఇటువంటి ఘన చరిత్ర కలిగి ఉన్న కన్నడను తక్కువ చేసి 'కమల్' తమిళ పెద్దన్నగా వ్యవహరిస్తున్నాడని అందరూ అనుకుంటున్నారు. అయితే, ఇక్కడ ఒక విషయం ఆలోచించాలి. భారతీయ సినీ రంగంలో కమల్‌హాసన్, ప్రకాశ్‌రాజ్‌లు విశిష్ట వ్యక్తిత్వం కలవారు. వీరిద్దరూ సాహితీ ప్రియులు, 4, 5 భాషలలో నిష్ణాతులు. చరిత్ర, భాషపై అవగాహన కలిగి ఉన్నవారు. ఇటువంటి వారికి ఇతర భాషలను తక్కువచేసి మాట్లాడే ఉద్దేశ్యం ఉండకపోవచ్చు. ప్రసంగ ధోరణిలో కమల్‌హాసన్ నోట 'తప్పు' దొర్లి ఉండవచ్చు. అయితే మారుతున్న రాజకీయ నేపథ్యంలో ప్రతీది వివాదాస్పదమవుతున్నది. ఈ నేపథ్యంలో కమల్ వ్యాఖ్యల అంతరార్థం కన్నడిగులకు సరైనరీతిలో చేరకపోవడం వల్ల వారు బాధపడి ఉండవచ్చు. అయితే కమల్ కన్నడ మాట్లాడగలడు. అతడు అనేక కన్నడ చిత్రాలలో నటించాడు. కన్నడిగులు ఎంతో ఆరాధించే రాజ్‌కుమార్ కుటుంబానికి ఆప్తుడు. ఒకవేళ భాషాధిపత్యపు ధోరణి ప్రదర్శిస్తే దానిని వ్యతిరేకించాలని తప్ప అతన్ని బహిష్కరించటం తగదు. ఇక్కడ కమల్‌హాసన్ కూడా పంతాలకు పోకుండా, కన్నడ సోదరులకు తన మాటల అర్థం వివరించి చెప్పాలి. ముఖ్యంగా కమల్‌హాసన్ తన విశిష్టమైన వ్యక్తిత్వాన్ని తన సోదర భాషయైన కన్నడ పట్ల అభిమానాన్ని ప్రకటించాలి. ద్రావిడ భాషల పుట్టుపుర్వోత్తరాల గురించి భద్రిరాజు కృష్ణమూర్తి విస్తృత పరిశోధనలు జరిపారు. 'బిషప్ కాల్డ్‌వెల్' కూడా ఈ పరిణామక్రమంపై విశేష కృషిచేశారు. వీరిరువురు కాకుండా అనేకమంది భాషా శాస్త్రవేత్తల అభిప్రాయాల ప్రకారం కూడా ఇతర ద్రావిడ భాషలు తమిళ భాష నుంచి పుట్టాయన్నది వాస్తవం కాదు. ప్రస్తుతం 'తల్లి' భాష అంటూ ఏదీ లేదు. గతంలో అన్ని భాషలకు 'సంస్కృతం' మూలమని వాదించారు. కానీ, భాషా శాస్త్రవేత్తలు తిప్పికొట్టారు. తెలుగును కూడా సంస్కృత జన్యమని వాదించారు. ఈ గాలి వాదనలు నిజం కావని కావాల్సినన్ని పరిశోధనలు రుజువు చేశాయి. ముఖ్యంగా భాషపై వ్యాఖ్యానించటం అందరూ మానుకొని ఆ విషయాన్ని భాషా శాస్త్రవేత్తలకు వదిలివేయాలి. ముఖ్యంగా బహుళ భాషలకు పుట్టినిల్లు అయిన భారతదేశంలో ఈ బహుళత్వాన్ని చూసి గర్వించాలి కానీ, తగవుపడొద్దు. ఇది మరింత వైషమ్యాలకు దారితీస్తుంది. బంగ్లాదేశ్ ఆవిర్భావపు కారణం భాషనే. అలాగే తమిళం పట్ల సింహళ వాళ్లు చూపిన వివక్ష ఒక అంతర్యుద్ధానికి దారితీసింది. అన్ని భాషలను గౌరవిద్దాం. అందరం కలిసి ఉందాం. గోటితో పోయేదాన్ని గొడ్డలిదాకా తెచ్చుకోవద్దు. ఒక టీవీ షోలో కమల్‌హాసన్ శ్రీశ్రీ రచించిన మహాప్రస్థానాన్ని ఉదహరిస్తూ తెలుగు భాష శబ్ద సౌందర్యాన్ని వర్ణిస్తూ 'వస్తున్నాయి, వస్తున్నాయి జగన్నాథ రథచక్రాలు' అని ఉద్వేగభరితంగా పాడి తెలుగు వారి మనసులను కొల్లగొట్టాడు. అంతకుముందు చలనచిత్రాలలో మనకు దగ్గరయితే, ఈ కవిత్వ పఠనంతో మరింత దగ్గరయ్యాడు. అదేవిధంగా కన్నడిగులకు అక్కమహాదేవిపై పాడిన హారతి గీతం 'హారతియె బెళగిరీ అక్కమహాదేవి' అంటూ కన్నడంలో ఆలపించి కన్నడిగులకు సాంత్వన కలిగించాలి. అప్పుడే నిజమైన ద్రావిడ సోదరభావం నిలుస్తుంది.

# స్టాక్ మార్కెట్లు క్రాష్

## 1,235 పాయింట్లు పతనమైన సెనెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 1200 పాయింట్లకుపైగా పతనమైంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రతికూల పవనాలతో పాటు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల పెట్టుబడులను ఉప సంహరించుకున్నారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ట్రంప్ ట్రేడ్ పాలసీని దృష్టిలో పెట్టుకొని పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరించారు. పలు దేశాలపై సుంకాలను అమలు చేయనున్నట్లు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. దాంతో ప్రపంచ మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతిన్నది. ఈ ప్రభావం దలాల్ స్ట్రీట్‌పై సైతం పడింది. ఈ క్రమంలో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. క్రితం సెషన్‌తో పోలిస్తే సూచీలు 77,261.72 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలయ్యాయి. ఆ తర్వాత కొద్దిసేపటికే మార్కెట్లు పతనమయ్యాయి. ఇక దశలోనూ మార్కెట్లు కోలుకోలేదు. ఇంట్రాడేలో 77,337.36 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెనెక్స్.. అత్యల్పంగా 75,641.87 పాయింట్ల కనిష్ఠానికి చేరుకుంది. ఇక చివరకు 1,235.08 పాయింట్ల నష్టంతో 75,838.36 వద్ద ముగిసింది. నిఫ్టీ 299.45 పాయింట్లు పతనమై.. 23,045.30 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,019 షేర్లు లాభపడ్డాయి. మరో 2,552 షేర్లు పతనం కాగా.. 79 షేర్లు మారలేదు. నిఫ్టీలో ట్రెంట్, అదానీ పోర్ట్స్, ఎన్‌టీపీసీ, ఐసీఐసీఐ బ్యాంక్, ఎన్‌బీఐ అత్యధికంగా నష్టపోయాయి. అపోలో హాస్పిటల్స్, బీపీసీఎల్, టాటా కన్స్యూమర్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, శ్రీరామ్ ఫైనాన్స్ లాభపడ్డాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక్కొక్కటి రెండుశాతం పతనమయ్యాయి. అన్ని రంగాల సూచీలు కన్స్యూమర్ డ్యూరబుల్స్, రియాల్టీ సూచీలు ఒక్కొక్కటి 4 శాతం వరకు తగ్గాయి. బ్యాంక్, పవర్, టెలికాం, క్యాపిటల్ గూడ్స్ ఒక్కొక్కటి 2 శాతం దిగజారాయి.

# కంట్రోల్‌ఎస్ డాటాసెంటర్ పార్క్

**40 ఎకరాల విస్తీర్ణంలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న సంస్థ**




ప్రముఖ టెక్నాలజీ సేవల సంస్థ కంట్రోల్‌ఎస్..హైదరాబాద్‌లో 40 ఎకరాల స్థలంలో నూతన డాటాసెంటర్ పార్క్‌ను నెలకొల్పబోతున్నట్లు ప్రకటించింది. నగరానికి సమీపంలోని చంద్రవెల్లి ఇండస్ట్రియల్ పార్క్ సమీపంలో ఏర్పాటు చేస్తున్న ఈ డాటా సెంటర్ పార్క్ సామర్థ్యం 600 మెగావాట్లు. ప్రస్తుతం సంస్థ 52 మెగావాట్ల కెపాసిటీ సామర్థ్యం కలిగివున్నది. ఈ పార్క్ అందుబాటులోకి వస్తే మొత్తం సామర్థ్యం 600 మెగావాట్లకు పైకి చేరుకోనున్నది. ఈ సందర్భంగా కంట్రోల్‌ఎస్ డాటాసెంటర్స్ లిమిటెడ్ చైర్మన్ శ్రీధర్ పిన్నపురెడ్డి మాట్లాడుతూ..భారత్‌లో అత్యధిక వృద్ధిని నమోదు చేసుకుంటున్న రాష్ర్టాల్లో తెలంగాణ ముందు వరుసలో ఉన్నదని, వ్యాపార విస్తరణలో భాగంగా ఇక్కడ డాటాసెంటర్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ప్రస్తుతం సంస్థకు హైదరాబాద్‌లో మూడు డాటాసెంటర్లతోపాటు ముంబై, చెన్నై, బెంగళూరు, నోయిడా, కోల్‌కతాలో కూడా సెంటర్లు ఉన్నాయి. భారత్‌లో 1,300 మెగావాట్ల సామర్థ్యం కలిగిన డాటా సెంటర్లు ఉండగా, 2026 నాటికి ఇది 1,800 మెగావాట్లకు చేరుకోనున్నదని సర్వేలు అంచనావేస్తున్నాయి. భారత్‌లో డిజిటల్ ట్రాన్స్‌పర్మేషన్, ఏఐ, క్లౌడ్, ప్రాంతీయంగా డాటా సేవలకు డిమాండ్ అధికంగా ఉండటం ఇందుకు కారణమని తెలిపింది.

# టీవీఎస్ ఎలక్ట్రిక్ ఆటో




ఎలక్ట్రిక్ వాహన పరిధిని మరింత విస్తరించడంలో భాగంగా టీవీఎస్ మోటర్..మరో ఎలక్ట్రిక్ ఆటోను అందుబాటులోకి తీసుకొచ్చింది. కింగ్ ఈవీ మ్యాక్స్ పేరుతో విడుదల చేసిన ఈ ప్యాసింజర్ ఎలక్ట్రిక్ త్రి-చక్ర వాహనం ధర రూ.2.95 లక్షలుగా నిర్ణయించింది. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. సింగిల్‌చార్జింగ్‌తో 179 కిలోమీటర్లు ప్రయాణించనున్నదని కంపెనీ డైరెక్టర్, సీఈవో కేఎన్ రాధాకృష్ణన్ తెలిపారు. వ్యూహాత్మక ఈవీ వ్యాపారంలో భాగంగా ఈ నయా వాహనాన్ని విడుదల చేసినట్లు, ప్రస్తుతానికి ప్యాసింజర్ వాహనాన్ని విడుదల చేసినట్లు, భవిష్యత్తులో కార్గో వెర్షన్ కూడా అందుబాటులోకి తీసుకురావాలనుకుంటున్నట్లు చెప్పారు. ఇందుకోసం సంస్థ రూ.125 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం దేశీయంగా నెలకు 16 వేల యూనిట్ల ఆటోలు అమ్ముడవుతుండగా, భవిష్యత్తులో పెరిగే అవకాశం ఉన్నదన్నారు.

### అందరి చూపు ట్రంప్‌పైనే

# ఫ్లాట్‌గా బంగారం స్వల్పంగా తగ్గిన వెండి



అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారంపై ఇన్వెస్టర్లందరూ దృష్టిని కేంద్రీకరించారు. ఫలితంగా దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం 99.9శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.82,000 వద్ద ఫ్లాట్‌గా ఉంది. శుక్రవారం బులియన్ మార్కెట్‌లో రూ.700 వృద్ధితో రూ.82,000లకు చేరుకుంది. 99.5శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.81,600 వద్ద ఫ్లాట్‌గా కొనసాగింది. గతేడాది అక్టోబర్ 31న 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.82,400లతో జీవిత కాల గరిష్ఠాన్ని తాకింది. దాంతోపాటు 99.5శాతం స్వచ్ఛత గల బంగారం పది గ్రాములు ధర రూ.82 వేలు పలికింది. మరోవైపు కిలో వెండి ధర రూ.500 పతనమై రూ.93,000 వద్ద నిలిచింది. శుక్రవారం కిలో వెండి ధర రూ.93,500వద్ద ముగిసింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో ఫిబ్రవరి డెలివరీ గోల్డ్ కాంట్రాక్ట్స్ తులం బంగారం ధర రూ.62 తగ్గి రూ.78,961లకు చేరుకుంది. మరోవైపు కిలో వెండి మార్చి కాంట్రాక్స్ ధర రూ.202 పతనమై రూ.91,400 వద్ద స్థిర పడింది. అంతర్జాతీయ మార్కెట్‌లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 0.09 శాతం తగ్గి 2,746.30 డాలర్లు పలికింది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణం చేయనున్న నేపథ్యంలో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో బంగారం ధర 2750 డాలర్ల దిగువన ట్రేడయిందని కోటక్ సెక్యూరిటీస్ పేర్కొంది. మరోవైపు, సిల్వర్ కామెక్స్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ వెండి ధర 0.13శాతం పతనంతో 31.10 డాలర్లకు చేరుకుంది. అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో జనవరి నెలలో బంగారం ధర మూడు శాతానికి పైగా, వెండి ఏడు శాతానికి పైగా పెరిగింది. డాలర్ ఇండెక్స్ బలహీన పడినా, యూఎస్ ఫెడ్ రిజర్వ్ కీలక వడ్డీరేట్లు తగ్గించినా బంగారం ధరలు పెరిగే అవకాశాలు ఉన్నాయి.

# బిలియనీర్ల జాతర.. వారానికి నలుగురు కొత్త కోటీశ్వరులు

**ప్రపంచవ్యాప్తంగా వారానికి నలుగురు అవతరణ**
**గత ఏడాది వెల్లువలా కొత్త కోటీశ్వరులు**
**రూ.170 లక్షల కోట్లు పెరిగిన సంపన్నుల సంపద**
**ఆక్స్‌ఫామ్ నివేదికలో వెల్లడి**



ప్రపంచవ్యాప్తంగా సంపన్నుల సంపద వేగంగా పెరుగుతూపోతున్నది. కొత్త బిలియనీర్లూ అంతే స్పీడుగా పుట్టుకొస్తున్నారు. గత ఏడాది సగటున వారానికి నలుగురు బిలియనీర్లు అవతరించారని ఆక్స్‌ఫామ్ తాజా నివేదిక తెలియజేసింది మరి. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వార్షిక సదస్సు (డబ్ల్యూఈఎఫ్) సందర్భంగా 'టేకర్స్ నాట్ మేకర్స్' పేరిట ఆక్స్‌ఫామ్ సోమవారం ఈ నివేదికను విడుదల చేసింది. ఏటా ఈ సదస్సు తొలిరోజు అంతర్జాతీయ అసమానతలపై ఈ ప్రతిష్ఠాత్మక నివేదికను విడుదల చేస్తున్న విషయం తెలిసిందే. కాగా, ఈసారి రిపోర్టు పేరుకు తగ్గట్టుగానే.. ప్రపంచంలోని ధనికులకు, మిగతా జనాభాకు మధ్యనున్న సంపద అంతరాన్ని గట్టిగానే ఆవిష్కరించడం విశేషం.

**మూడు రెట్లు వేగంగా..**

2023తో పోల్చితే 2024లో ప్రపంచంలోని శ్రీమంతుల సంపద మూడు రెట్లు వేగంగా పెరగడం గమనార్హం. ప్రపంచ బిలియనీర్ల సంపద ఏకంగా ఈ ఒక్క ఏడాదే 2 లక్షల కోట్ల డాలర్లు (రూ.170 లక్షల కోట్లు) పెరిగిపోయింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 10 మంది అత్యంత ధనవంతులు కలిసి నిరుడు రోజూ సగటున 100 మిలియన్ డాలర్లు సంపాదించారని ఆక్స్‌ఫామ్ పేర్కొన్నది. అంతేగాక వీరి సంపదలో 99 శాతం కోల్పోయినా ఇంకా వారు బిలియనీర్లుగానే ఉండొచ్చని చెప్తూ ప్రస్తుతం వారెంత ధనవంతులో చెప్పే ప్రయత్నం చేసింది. నిజానికి 2023లో రోజుకు 6.85 డాలర్ల కంటే తక్కువ ధనంతో బతుకు వెళ్లదీసినవారు 360 కోట్ల మంది అని ప్రపంచ బ్యాంక్ గణాంకాలు చెప్తున్నాయి. ప్రపంచ జనాభాలో ఇది దాదాపు సగానికి సమానం కావడం గమనార్హం. అయితే 1990 నుంచి ఆర్థిక సంక్షోభాలు, సంఘర్షణలు, వాతావరణ మార్పులు పెద్ద ఎత్తున ఉంటున్నా.. పేదరికంలో జీవిస్తున్నవారి సంఖ్య మాత్రం బాగానే తగ్గిందని చెప్పవచ్చుంటూ ఆక్స్‌ఫామ్ పేర్కొన్నది.

**లండన్‌పై పర్చినా మిగిలే ఉంటది**

1765 నుంచి 1900 మధ్య సాగిన వలసవాదంలో భారత్ నుంచి బ్రిటన్‌కు చేరిన సంపద విలువ ఇప్పుడు 64.82 ట్రిలియన్ డాలర్లుగా ఉంటుందని తాజా నివేదికలో ఆక్స్‌ఫామ్ వెల్లడించింది. ఇక ఇందులో సగానికిపైగా అక్కడున్న శ్రీమంతుల్లో 10 శాతం మంది వద్దే ఉన్నదని, దాని విలువ 33.8 ట్రిలియన్ డాలర్లుగా పేర్కొన్నది. బ్రిటీష్ 50 పౌండ్ నోట్లతో లండన్ నగరం మొత్తాన్ని నాలుగుసార్లు పరిచినా ఇంకా ఆ విలువను అందుకోలేమని ఈ సందర్భంగా ఆక్స్‌ఫామ్ వ్యాఖ్యానించడం గమనార్హం. కాగా, వ్యాపారం పేరుతో భారత్‌కు వలస వచ్చిన ఆంగ్లేయులు.. ఇక్కడి అపారమైన సంపదను వారి దేశానికి కొల్లగొట్టుకుపోయారని చరిత్ర చెప్తున్న నేపథ్యంలో తాజా నివేదిక ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది.

**ఆక్స్‌ఫామ్ నివేదిక ముఖ్యాంశాలు**

**ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన ఎలాన్ మస్క్ సంపద విలువ 400 బిలియన్ డాలర్లను దాటేసింది. త్వరలో ట్రిలియనీర్ హోదాను కూడా మస్క్ అందుకుంటారని అంచనా.**

**ప్రస్తుత పరిస్థితులనుబట్టి 2034కల్లా ప్రపంచవ్యాప్తంగా ఐదుగురు ట్రిలియనీర్లు అవతరించవచ్చు. ఏడాది క్రితం ఈ అంచనా ఒక్క ట్రిలియనీర్‌గానే ఉండటం గమనార్హం.**

**2020 నుంచి 2023 మధ్య బిలియనీర్ల సంపద రెట్టింపైంది. కరోనా ప్రభావం సంపద సృష్టిపై పెద్దగా లేదన్న అభిప్రాయాలు. అయితే ఇదే సమయంలో పేదరికంలోకి దాదాపు 500 కోట్ల జనాభా.**

**ధనిక, పేద మధ్య తారతమ్యం దక్షిణాది దేశాల్లోనే ఎక్కువ. ఆఫ్రికా, ఆసియా, మిడిల్ ఈస్ట్ వంటి ప్రాంతాల్లో ఆదాయంలో 20 శాతం 1 శాతం సంపన్నుల చేతుల్లోకే వెళ్తున్నది. ఐరోపా దేశాలతో పోల్చితే ఇది రెట్టింపు.**

**ప్రపంచ శ్రామిక శక్తిలో 90 శాతం కలిగిన అల్ప, మధ్య ఆదాయ దేశాల్లో ప్రపంచ ఆదాయంలో కేవలం 21 శాతాన్నే అక్కడి శ్రామికులు అందుకుంటున్నారు.**

**ప్రపంచ జనాభాలో 20 శాతంగానే ఉన్న ఉత్తరాది దేశాలు ప్రపంచ సంపదలో 70 శాతాన్ని ఒడిసి పట్టుకుంటున్నాయి.**

**ఐక్యరాజ్య సమితి, ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్య నిధి వంటి అంతర్జాతీయ సంస్థల్లో నిర్మాణాత్మక సంస్కరణలు అమలైతేనే ఆదాయ అసమానతల్ని రూపుమాపవచ్చు.**

# లగ్జరీ ప్రీమియం జీవనానికి హైదరాబాదీల మొగ్గు ఏడు శాతం పెరిగిన ఇండ్ల విక్రయాలు




తెలంగాణ రాజధాని హైదరాబాద్ పరిధిలో సొంతిండ్లకు గిరాకీ పెరుగుతోంది. అందుకే 2023తో పోలిస్తే గతేడాది ఇండ్ల విక్రయాలు ఏడు శాతం వృద్ధి చెందాయని ప్రముఖ రియాల్టీ కన్సల్టెంట్ సంస్థ నైట్ ఫ్రాంక్ అంచనా వేసింది. 2023లో 71,912 ఇండ్ల అమ్మకాలు జరిగితే, 2024లో ఏడు శాతం పెరిగి 76,613 యూనిట్ల విక్రయాలు జరిగాయి. మొత్తం ఇండ్ల విక్రయాల విలువ 23శాతం పెరిగింది. 2023లో 38,395 కోట్ల విలువైన ఇండ్ల విక్రయాలు జరిగితే, 2024లో 47,173 కోట్లకు చేరుకున్నాయి. మొత్తం ఇండ్ల విక్రయాల్లో 90 శాతం రెసిడెన్షియల్ సెగ్మెంట్‌దే ఆధిపత్యం. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాలు హైదరాబాద్ మార్కెట్ పరిధిలోకి వస్తాయి. ప్రైమరీ, సెకండరీ రియల్ ఎస్టేట్ మార్కెట్లలో ఇండ్ల విక్రయ లావాదేవీలు జత కలిసి ఉన్నాయి. గత ఏడాది కాలంలో హైదరాబాద్ మార్కెట్ ప్రగతి దిశగా అడుగులేస్తున్నది. సొంతిండ్లకు డిమాండ్ సుస్థిరంగా కొనసాగుతున్నదని నైట్ ఫ్రాంక్ ఇండియా చైర్మన్ శిశిర్ బైజాల్ చెప్పారు. అంతే కాదు.. ఇండ్ల కొనుగోలు దారుల ప్రాధాన్యాల్లోనూ చెప్పుకోదగిన మార్పు కనిపిస్తోంది. రూ.50 లక్షల్లోపు ధర గల ఇండ్ల విక్రయాలు 60శాతం ఉంటే, 2023లో అది 68 శాతంగా ఉంది. ఇక రూ.50 లక్షల పై చిలుకు ధర గల ఇండ్ల రిజిస్ట్రేషన్లు 2023తో పోలిస్తే 2024లో 40 శాతానికి వృద్ధి చెందాయి. 2022తో పోలిస్తే 2023లో రూ.50 లక్షలపై చిలుకు ఇండ్ల విక్రయాలు 32శాతం పుంజుకున్నాయి. బలమైన ఆర్థిక మూలాలు, ప్రీమియం, లగ్జరీ జీవనానికి హైదరాబాదీలు ప్రాధాన్యం ఇస్తున్నారని శిశిర్ బైజాల్ పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ డెవలపర్లు సైతం మార్కెట్ అవసరాలకు అనుగుణంగా కొత్త వెంచర్లు, ప్రాజెక్టులు ప్రారంభించేందుకు చురుగ్గా స్పందిస్తున్నారన్నారు. 'హైదరాబాద్‌లో ఇండ్ల రిజిస్ట్రేషన్లు వృద్ధి చెందడం రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులకు, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్లస్ ఉద్యోగ అవకాశాలకు హబ్‌గా నిలుస్తుందని సంకేతం. సానుకూల విధాన వాతావరణంతో రియల్ ఎస్టేట్ రంగంలోకి విదేశీ, దేశీయ పెట్టుబడులు పెరుగుతున్నాయి'అని సుమధుర గ్రూప్ సీఎండీ జీ మధుసూధన్ చెప్పారు. మౌలిక వసతుల కల్పనకు చురుకైన చర్యలు తీసుకోవడం, శరవేగంగా హైదరాబాద్‌లో టెక్నాలజీ ఎకోసిస్టమ్ విస్తరణ, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కోసం కొన్ని నెలలుగా ప్రభుత్వ యంత్రాంగం విధాన నిర్ణయాలు తీసుకోవడంతో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు పుంజుకుంటున్నాయన్నారు.

# ఎన్‌పీఎస్‌కు దారేది!

ఈపీఎఫ్‌వో ఖాతా నుంచి నిధుల బదిలీకి వీలుందా.. నిపుణులు ఏమంటున్నారు?

ప్రవీణ్ ఓ ప్రైవేట్ ఉద్యోగి. రాబడులను పెంచుకోవడానికి తన ఈపీఎఫ్‌వో ఖాతా నుంచి ఎన్‌పీఎస్‌కు నిధులను బదిలీ చేసుకోవాలనుకుంటున్నాడు. నిజానికి ఇంకా 10 సంవత్సరాల సర్వీస్ ఉన్నది. కానీ ఇది సాధ్యమేనా? అన్న సందేహాలతో సతమతమైపోతున్నాడు. ఒకవేళ సాధ్యమే అయితే అందుకున్న ప్రక్రియ ఏమిటి? పన్నుల భారం ఏమైనా ఉంటుందా? మరి నిపుణులు ఏమంటున్నారు. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్‌వో) ఖాతా నుంచి నేషనల్ పెన్షన్ స్కీం (ఎన్‌పీఎస్)కు ఉద్యోగులు తమ నిధులను బదిలీ చేసుకోవచ్చని ఆర్థిక నిపుణులు చెప్తున్నారు. పైగా ఎన్‌పీఎస్ టైర్ 1 ఖాతాకు ఈపీఎఫ్ నిధి ఏకకాల బదిలీ.. ఎన్‌పీఎస్‌కు విరాళంగా పరిగణించలేరు కాబట్టి ఆదాయ పన్ను (ఐటీ) చట్టంలోని సెక్షన్ 10(12) కింద పన్ను మినహాయింపు ప్రయోజనాన్ని కూడా పొందవచ్చు. అయితే ఇందుకు మీకు ఓ క్రియాశీల ఎన్‌పీఎస్ టైర్ 1 ఖాతా అవసరం. దీర్ఘకాల రిటైర్మెంట్ సేవింగ్స్ కోసం రూపొందించబడినదే ఈ ఎన్‌పీఎస్ టైర్ 1 అకౌంట్. ఈ ఖాతాదారులకు చెప్పుకోదగ్గ స్థాయిలో పన్ను ప్రయోజనాలూ ఉంటాయి. దీని వడ్డీకి పన్ను మినహాయింపుంటుంది. సెక్షన్ 10(12ఏ) కింద 60 శాతం పీఎఫ్ నిధికి పన్నులు చెల్లించనక్కర్లేదు. మిగతా 40 శాతాన్ని ఆదాయ పన్నులనుబట్టి యాన్యుటీ ప్లాన్‌లో తిరిగి పెట్టుబడిగా పెట్టుకోవచ్చు. మీరు ఉద్యోగం చేస్తున్న కంపెనీ ద్వారానే ఈ ఖాతాను పొందవచ్చు. అలాకాకపోతే పాయింట్ ఆఫ్ ప్రజెన్స్ (పీవోపీ) లేదా ఈఎన్‌పీఎస్ పోర్టల్ ద్వారా పనిచేసుకోవచ్చు. ఇక ఎన్‌పీఎస్‌కు ఈపీఎఫ్‌వో ఖాతా నుంచి నిధుల బదిలీకి మీరు ప్రస్తుతం పనిచేస్తున్న కంపెనీ ద్వారా రికగ్నైజ్డ్ ఈపీఎఫ్‌కు ఓ బదిలీ విజ్ఞప్తిని సమర్పించాల్సి ఉంటుంది.




గుర్తుంచుకోండి

ఈపీఎఫ్‌వో ఖాతా నుంచి ఎన్‌పీఎస్‌కు నిధులను మళ్లించే ముందు మీరు మీ ఆర్థిక పరిస్థితుల్ని, లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకుంటే లాభదాయకం. ఈపీఎఫ్‌కు అదనంగా స్టాక్స్, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌ల్లో మీకు పెట్టుబడులున్నైట్టైతే ఈపీఎఫ్ నిధులను అలాగే ఉంచుకోవడం ఉత్తమమని చెప్పవచ్చు. ఎందుకంటే మీ పదవీ విరమణ సమయంలో ఈ నిధులు మీకు మరింత దన్నుగా నిలుస్తాయి. అయితే మీ రిటైర్మెంట్ లక్ష్యానికి తగ్గట్టుగా ఈక్విటీ సాధనాలకు కేటాయింపులను పెంచుకోవచ్చు. అందుకు నిధుల కొరత ఉంటే.. ఎన్‌పీఎస్‌కు మారడాన్ని పరిశీలించవచ్చు. ఇక మీ ఈక్విటీ పెట్టుబడులు కేవలం 20 శాతం దరిదాపుల్లోనే ఉంటే 'ఆటో' ఆప్షన్‌ను ఎంచుకోవచ్చు. వయసు పెరుగుతున్నాకొద్దీ అవి 10-15 శాతానికి దిగొస్తాయి. ఒకవేళ 'యాక్టీవ్' ఆప్షన్‌ను ఎంచుకొంటే 50 ఏండ్లదాకా 75 శాతం వరకు, 60 ఏండ్లకల్లా 50 శాతానికి తగ్గుతాయి. దినేశ్ వయసు 40 ఏండ్లు. పైండ్లె, ఇద్దరు పిల్లలున్నారు. ఒకరికి 10 ఏండ్లు, మరొకరికి ఏడాది. తన ఈక్విటీ పోర్ట్‌ఫోలియో విలువ రూ.1.6 కోట్లు (మ్యూచువల్ ఫండ్స్‌లో రూ.50 లక్షలు, స్టాక్స్‌లో రూ.1.1 కోట్లున్నాయి). అంతేగాక ఈపీఎఫ్‌లో మరో రూ.25 లక్షలున్నాయి. ఇక రూ.80 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్, తాను ఉద్యోగం చేస్తున్న కంపెనీ ద్వారా రూ.30 లక్షల కుటుంబ ఆరోగ్య బీమాను కలిగి ఉన్నాడు. కాగా, స్మాల్-క్యాప్ ఈటీఎఫ్‌లో సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్) ద్వారా నెలనెలా రూ.50,000 కడుతున్నాడు. అలాగే నెలవారీ ఖర్చులు రూ.70,000. అయితే 58 ఏండ్లకు రిటైర్ అవ్వాలని చూస్తుండగా.. ఇదే రీతిలో పెట్టుబడులు, ఆదాయం ఉంటే సాధ్యమేనా? అని ఆలోచిస్తున్నాడు. మరి నిపుణులు ఏం చెప్తున్నారు? 6 శాతం ద్రవ్యోల్బణంతో ఇప్పుడున్న మీ నెలవారీ రూ.70,000 ఖర్చు.. మీకు 58 ఏండ్లు వచ్చేసరికి రూ.2 లక్షలకు పెరుగుతుంది. కనుక 58 ఏండ్లు దాటిన తర్వాత ఉండే వ్యయాన్ని అందుకోవాలంటే రూ.9 కోట్ల నిధి అవసరం. ఇక ఇప్పుడున్న ఈపీఎఫ్, మ్యూచువల్ ఫండ్స్, స్టాక్స్ పెట్టుబడులు ఏటా 12 శాతం రాబడుల్ని పంచినా.. అప్పటికల్లా దాదాపు రూ.17 కోట్ల నిధిని ఏర్పర్చగలవు. పిల్లల చదువు ఖర్చుల్ని పరిగణనలోకి తీసుకున్నా.. ప్రస్తుతానికైతే లక్ష్య సాధనలో సరైన మార్గంలోనే వెళ్తున్నారని చెప్పవచ్చు. అయితే సింగిల్ స్మాల్-క్యాప్ ఈటీఎఫ్‌లో పెట్టుబడులు పెడుతున్నారు. కాబట్టి వేర్వేరు మార్కెట్ క్యాప్స్‌లో సిప్‌లకు ప్రయత్నించండి. ఇక ఇప్పటికైతే బీమా కవరేజీ భేష్. కానీ ఉద్యోగం వదిలేసిన తర్వాత ఈ ఆరోగ్య బీమా సరిపోతుందా? అన్నది ఆలోచించండి. చివరగా ఏడాదికోసారైనా మీ పోర్ట్‌ఫోలియో, లక్ష్యాలను సమీక్షించుకోవడం మంచిది.

## మనుషులను గుర్తుపట్టే జంతువుల గురించి మీకు తెలుసా..?

# మీరు నమ్మలేని ఆసక్తికరమైన విషయాలు మీకోసం..!







మనుషుల ముఖాలను గుర్తుపట్టే పవర్ మనకే కాదు.. ఇతర జీవులకూ ఉంటుంది. మనుషులు, కోతులు లాంటి ప్రాణులు ఈ స్కిల్ లో ఫేమస్ అనుకుంటే.. ఆశ్చర్యపరిచే విషయం ఏమిటంటే కొన్ని నార్మల్ గా కనిపించే జంతువులు కూడా ఇదే టాలెంట్ ను కలిగి ఉంటాయి. ఇవి కేవలం రూపాన్ని గుర్తించడమే కాదు.. బిహేవియర్ ను కూడా గమనించి దానికి తగ్గట్టుగా రియాక్ట్ అవుతాయి. ఇంకో షాకింగ్ విషయం ఏంటంటే.. కొన్ని జీవులు ఈ ఇన్ఫర్మేషన్ ను ఇతరులతో కూడా షేర్ చేసుకుంటాయి.

గుర్రాలు అత్యంత తెలివైన జంతువులుగా పేరుపొందాయి. ఇవి గతంలో జరిగిన వాటిని గుర్తుంచుకుంటాయి. ఒకసారి చూసిన వ్యక్తిని మళ్లీ చూసినప్పుడు గుర్తుపట్టగలవు. ముఖాకృతులు, హావభావాల ఆధారంగా మనుషులపై ఒపీనియన్ ఏర్పరుచుకోవడంలో కూడా ఈ జంతువులు సత్తా చూపుతాయి.

వీటి గురించి చాలా మంది తక్కువ అంచనా వేస్తారు. కానీ మేకలు కూడా ఫోటోలను చూసి మనుషుల ముఖాలను గుర్తించగలవు. ముఖంలో ఉండే చేంజెస్‌ను గమనించి.. మంచి లేదా చెడు అనుభవాలను గుర్తుంచుకొని డిఫరెంట్ గా రియాక్ట్ అవుతాయి.


చేపలలో బ్రెయిన్ డెవలప్‌మెంట్ తక్కువగా ఉన్నప్పటికీ.. ట్రైనింగ్ తో ఇవి కూడా మనుషులను గుర్తుపట్టగలవు. కొన్ని ఎక్స్‌పెరిమెంట్స్ లో చేపలు ఒకే వ్యక్తిని మళ్ళీ చూసినప్పుడు గుర్తుపట్టినట్లు తెలిసింది. ఇది చేపల గుర్తింపు సామర్థ్యాన్ని క్లియర్ గా చూపిస్తుంది.

చిన్న జీవులుగా కనిపించే తేనెటీగలు సూపర్ యాక్టివ్ గా ఉంటాయి. వీటికి బ్రెయిన్ చిన్నదే అయినా.. రంగులు, ఆకారాలను గుర్తించే శక్తి ఎక్కువగా ఉంటుంది. కొన్ని స్టడీస్ ప్రకారం.. ఇవి వ్యక్తుల ముఖాల్లోని లక్షణాలను గుర్తించి వేరు చేసుకోవచ్చు.

కాకులు, కొంగలు లాంటి పక్షులు అత్యంత తెలివైన జీవులుగా గుర్తించబడ్డాయి. ఇవి కేవలం మనిషి ముఖాన్ని గుర్తించడమే కాదు.. అతని బిహేవియర్, ఎమోషనల్ రియాక్షన్స్ ను కూడా గుర్తిస్తాయి. వాటి దగ్గర జ్ఞాపకశక్తి బలంగా ఉండటంతో.. గత అనుభవాల్ని గుర్తుపెట్టుకుని అవసరమైతే ఆ ఇన్ఫర్మేషన్ ను తమ గ్రూప్ లో ఇతర పక్షులతో షేర్ చేసుకుంటాయి.

# పచ్చి బాదంపప్పు తింటే అనారోగ్యం మీ చెంతనే.. దూరం పెట్టాల్సిందే..




ప్రతి ఒక్కరూ బాదం పప్పును రకరకాలుగా తీసుకుంటారు. చాలా మంది పచ్చిగా తింటారు, కొందరు నానబెట్టి తినడానికి ఇష్టపడతారు. బాదంపప్పులో విటమిన్ ఇ, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్స్, ప్రొటీన్స్, డైటరీ ఫైబర్ ఉంటాయి. పచ్చి బాదంపప్పును సమతుల్య పరిమాణంలో తింటే ప్రయోజనకరంగా ఉంటుంది, కానీ దానిని అధికంగా తీసుకోవడం 4 విధాలుగా హానికరం. మరి అవేంటో ఇప్పుడు చూద్దాం..

పోషకాల శోషణలో ఇబ్బందులు.. పచ్చి బాదం పప్పులను ఎక్కువగా తినడం వల్ల మన శరీరం కొన్ని రకాల పోషకాలు గ్రహించలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఎందుకంటే ఆకుపచ్చ బాదంలో టానిన్ ఉంటుంది. ఇది మన జీవక్రియకు ఆటంకం కలిగిస్తుంది.


కాలేయానికి నష్టం.. పచ్చి బాదం పప్పులను ఎక్కువగా తింటే జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపుతుంది. కాలేయంపైనా ప్రభావం పడుతుంది. ఎసిడిటీ వంటి సమస్యలు తలెత్తుతాయి. కడుపు ఉబ్బరం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి.

మైగ్రేన్ ఉన్నవారు తినొద్దు.. మైగ్రేన్‌తో బాధపడేవారు పచ్చి బాదం ఎక్కువగా తినకూడదు. ఒకవేళ ఎక్కువగా తింటే ఆ సమస్య మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. బాదం పప్పులో అనేక సమ్మేళనాలు ఉంటాయి. దీని కారణంగా శరీరంలో అనేక రసాయన ప్రతిచర్యలు జరుగుతాయి. అందుకే పచ్చి బాదం పప్పును తినొద్దని వైద్యులు కూడా సూచిస్తారు.

కిడ్నీ సమస్యలు.. బాదం పప్పు అతిగా తింటే.. కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉంది. ఇందులో ఆక్సలేట్ ఉన్నందున కిడ్నీ సమస్యలతో బాధపడేవారు బాదం పప్పును తినకూడదని వైద్యులు సూచిస్తారు.

# తాటి కల్లు ఆరోగ్యానికి మంచిదేనా.? ఇది ఎంతవరకు నిజం..







తాటి కల్లు.. పల్లెటూర్లలో చాలా మంది తాగుతూ ఉంటారు. చాలా మంది ఇప్పటికీ తాటి కల్లు తాగుతూ ఉంటారు. వివిధ అనారోగ్య సమస్యలను తగ్గించడానికి కూడా ఈ కల్లు తాగుతారు. తాటి కల్లు తాగడం వల్ల ఆరోగ్యానికి కూడా చాలా మంచిదని చెబుతూ ఉంటారు. మరి తాటి కల్లు తాగడం మంచిదేనా? తాగితే బాడీలో ఏం జరుగుతుందో చూద్దామా..

తాటి చెట్టు నుంచి కుండలోకి వచ్చిన ద్రావణాన్ని కల్లు అంటారు. ఈ నీరా చాలా టేస్టీగా ఉంటుంది. పలు రకాల ఆరోగ్య సమస్యల్ని కూడా తగ్గిస్తుంది. కల్లు తాటి చెట్టు నుంచి తీసిన 12 గంటల్లోనే తీసుకోవాలి. ఆ తర్వాత ఇది విషంగా మారుతుంది.

ఇలా సేకరించిన 100 ఎమ్ఎల్ కల్లులో 75 క్యాలరీలు ఉంటాయి. ఇందులో ఉండే కార్బోహైడ్రేట్స్ కూడా సుక్రోజ్ రూపంలో ఉంటాయి. కాబట్టి దీన్ని షుగర్ ఉన్న వారు తీసుకుంటే.. చాలా మంచిది. రక్తంలో చక్కెర స్థాయిలు కూడా పెరగవు.

పలువురు పోషకాహార నిపుణులు సైతం కల్లు తాగడం చాలా మంచిదని చెబుతున్నారు. ఈ నీరాను వెంటనే తీసుకుంటే మత్తు లేకుండా ఉంటుంది. సమయం గడిచే కొద్దీ ఆల్కహాల్ శాతం పెరుగుతుంది.

అయితే ఈ కల్లు పులవకుండా ఉండటానికి కొంతమంది ఇందులో క్యాల్షియం హైడ్రాక్సైడ్ అనే రసాయన్ని కలుపుతారు. దీంతో కల్లులో ఆల్కహాల్ శాతం మరింత పెరుగుతుంది. ఇలా రసాయనాలు కలిపిన కల్లు తాగడం వల్ల శరీరంపై చెడు ప్రభావం కలుగుతుంది.


ఇలా ఆల్కహాల్ శాతం పెరిగి, మత్తు ఇచ్చే కల్లును తాగడం వల్ల ఎన్నో రకాల దుష్ప్రభావాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇది శరీరంలోని ఊపిరి తిత్తులు, కాలేయాన్ని, గుండెపై తీవ్ర ప్రభావం చూపించి.. పాడయ్యేందుకు తోడ్పడుతుంది.

## రోగాలను రూపుమాపే సహజ శక్తి..
## చింత చిగురులో దాగిన ఔషధ రహస్యాలు తెలిస్తే..




చింత చిగురులో యాంటీ ఇన్ ఫ్లామెంటరీ గుణాలు ఉంటాయి. అందువలన దీనిని తినడం వలన వాపులు, నొప్పులు,తగ్గడమే కాకుండా పుండ్లు త్వరగా మానతాయి. చర్మ సమస్యలు తగ్గిపోతాయి. అలాగే చిగురులోని ఫ్లేవనాయిడ్స్, పాలిఫినాల్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చు. చింత చిగురులో ఉండే ఔషధ గుణాలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల మలబద్ధకం తగ్గి జీర్ణక్రియ సులభమవుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు, ఫినాల్స్ ఉండటం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గి.. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. చింత చిగురును నీటిలో ఉడికించి ఆ నీటితో పుక్కిలిస్తే గొంతు నొప్పి, మంట, వాపు తగ్గుతాయి. ఇందులో ఉన్న యాంటీ ఇన్ఫ్లామేటరీ గుణాలు శరీరంలో వాపును తగ్గిస్తాయి. మసాలా ఆహారాల వల్ల నోటిలో వచ్చే పగుళ్లు, పూతలను చింత చిగురు తగ్గిస్తుంది. పిల్లలకు కడుపులో నులిపురుగుల సమస్య ఉంటే.. దీనితో చేసిన ఫుడ్ తినిపిస్తే ఫలితం ఉంటుంది. విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండటం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. థైరాయిడ్‌తో ఇబ్బంది పడేవారు చింత చిగురును ఆహారంలో చేర్చుకుంటే మంచి ఫలితాలు పొందవచ్చు. చింతచిగురు వాత వ్యాధులని, మూలరోగాన్ని, శరీరంలో ఏర్పడే గుల్మములను తగ్గిస్తుందని కూడా చెబుతున్నారు. పైత్యం, వికారం వంటివి కూడా తగ్గిస్తుందని అంటున్నారు. కొన్ని ప్రాంతాలతో ముదురు చింతాకుని ఎండబెట్టి చింతపండుకి బదులుగా వాడతారు. ఎండబెట్టిన ముదురు చింతాకును పొడిచేసి పుల్లకూరగా వండవచ్చు . ఒంగోలు ఏరియాలో దీనికి ప్రాముఖ్యత ఎక్కువగా ఉంటుంది. అయితే కంటి సంబంధిత వ్యాధులు కలవారు దీన్ని అధికంగా తినకూడదని వైద్యులు చెబుతున్నారు. చింత చిగురులో యాంటీ ఇన్ ఫ్లామెంటరీ గుణాలు ఉంటాయి. అందువలన దీనిని తినడం వలన వాపులు, నొప్పులు,తగ్గడమే కాకుండా పుండ్లు త్వరగా మానతాయి. చర్మ సమస్యలు తగ్గిపోతాయి. అలాగే చిగురులోని ఫ్లేవనాయిడ్స్, పాలిఫినాల్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చు. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది

## రోజుకో ఖర్జూరం తింటే ఇన్ని లాభాలా..?
## 99 శాతం మందికి తెలియని రహస్యాలు తెలిస్తే..



ఖర్జూరాల్లోని విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. రోజూ ఖర్జూరాలు తీసుకోవడం వల్ల ఎముకల వ్యాధుల నుంచి ఉపశమనం కలుగుతుంది. రోజూ ఖర్జూరాలు తీసుకోవడం వల్ల కేన్సర్ వంటి వ్యాధుల ప్రభావం తగ్గుతుంది. ఈ విషయాలన్నీ అవగాహన కోసం మాత్రమే. ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. కమ్మటి ఖర్జూరం రుచిగా ఉండటమే కాదు. ఆరోగ్యానికి కూడా చాలా మంచిదని దాదాపు అందరికీ తెలిసిందే. రోజూ ఒక ఖర్జూరం తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. రోజూ నానబెట్టిన ఖర్జూరం తినడం ద్వారా చాలా ఆరోగ్య సమస్యల నుంచి బయటపడవచ్చు. ఖర్జూరంలో ఎన్నో పోషకాలు, విటమిన్స్ ఉంటాయి. ముఖ్యంగా ఖర్జూరంలో ఉండే పోషకాలు.. రక్త పోటుని నియంత్రిస్తాయి. కాబట్టి బీపీ ఉన్నవాళ్లు ఇవి తినడం చాలా మంచిది. అంతేకాదు రక్తం తక్కువ ఉండటం వాళ్ళు రోజు ఒక ఖర్జూరం తినడం వల్ల.. శరీరానికి రక్తం బాగా పడుతుంది. అన్నిటికన్నా ముఖ్యంగా ఖర్జూరంలో ఉండే విటమిన్స్ ఎముకలకు బాగా బలాన్ని ఇస్తుంది. ఖర్జూరంలో ఉండే అధిక ఫైబర్ .. మలబద్ధకాన్ని పూర్తిగా దూరం చేస్తుంది. రోజూ ఖర్జూరం తినేవారికి గుండె రోగాలు వచ్చే ఛాన్స్ కూడా తక్కువగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఖర్జూరంలోని ఫైబర్, పొటాషియంతో పాటూ విటమిన్లు రక్తపోటును అదుపులో ఉంచుతాయి. ఖర్జూరాలు మలబద్ధకాన్ని నివారించడంతో పాటూ జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ఖర్జూరాల్లోని యాంటీ ఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచడంలో ఖర్జూరాలు సాయం చేస్తాయి. ఖర్జూరాలు తినడం వల్ల బరువు నియత్రణలో ఉంటుంది. ఖర్జూరాల్లోని విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. రోజూ ఖర్జూరాలు తీసుకోవడం వల్ల ఎముకల వ్యాధుల నుంచి ఉపశమనం కలుగుతుంది. రోజూ ఖర్జూరాలు తీసుకోవడం వల్ల కేన్సర్ వంటి వ్యాధుల ప్రభావం తగ్గుతుంది. ఈ విషయాలన్నీ అవగాహన కోసం మాత్రమే. ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

## పిల్లల ఫుడ్స్ విషయంలో ఈ తప్పులు అస్సలు చేయకండి..! వైద్యులు ఏం చెబుతున్నారో తెలుసా..?



పిల్లల ఆరోగ్యానికి మేలు చేయాలంటే.. వాళ్ళు తినే ఆహారాన్ని జాగ్రత్తగా ఎంచుకోవాలి. నేడు కనిపించే ఆకర్షణీయమైన ఫుడ్స్ అన్నీ మంచివే అనుకుంటే పొరపాటే. కొన్ని నార్మల్ ఆహారాలు కూడా పిల్లల రోగనిరోధక శక్తిని దెబ్బతీయగలవు. అలాంటి హానికరమైన పదార్థాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. పిల్లల ఆరోగ్యం బలంగా ఉండాలంటే చిన్నతనం నుంచే మంచి అలవాట్లు నేర్పాలి. పోషకాలు లేని ఫుడ్ తినడం వల్ల గుండె సమస్యలు, షుగర్, అధిక బరువు లాంటి ప్రాబ్లమ్స్ రావచ్చు. ముఖ్యంగా కొన్ని రకాల ఆహార పదార్థాలు చిన్నారుల రోగనిరోధక శక్తిని బలహీనపరిచే ప్రమాదం ఉంది. అలాంటి ఆహారాల గురించి ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.

**ఫ్లేవర్డ్ యోగర్ట్**

పెరుగు సాధారణంగా ఆరోగ్యానికి మంచిదే. కానీ రుచి కోసం తయారు చేసే ఫ్లేవర్డ్ యోగర్ట్ లలో అధికంగా చక్కెర కలరింగ్ పదార్థాలు ఉంటాయి.

**ప్రాసెస్ చేసిన మాంసాహారం**

పిల్లల బ్రేక్ ఫాస్ట్ లేదా స్నాక్స్ లో సాసేజ్‌లు, బేకన్, హాట్ డాగ్ లు ఎక్కువగా కనిపిస్తాయి. వీటిలో అధిక సోడియం, నైట్రేట్ లు, కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. వీటిని కంట్రోల్ చేయకపోతే.. టీనేజ్ కు రాకముందే హై బీపీ, హై కొలెస్ట్రాల్ లాంటి సమస్యలు రావచ్చు.

**హై ప్రాసెస్డ్ స్నాక్స్**

ఇలాంటి తినుబండారాలను ఎక్కువగా ఉప్పు, కృత్రిమ రుచులు, అన్ హెల్తీ ఫ్యాట్స్ తో తయారు చేస్తారు. ఇవి తక్కువ వయసులోనే గుండె ఆరోగ్యాన్ని ఎఫెక్ట్ చేయగలవు. పోషకాలు తక్కువగా ఉండటం వల్ల శరీరానికి సరైన శక్తి, రక్షణ అందవు.

**అధిక చక్కెర కలిగిన డ్రింక్స్**

సోడా, ఫ్రూట్ ఫ్లేవర్డ్ డ్రింక్స్ లాంటి వాటిలో ఎక్కువ చక్కెర ఉండటం వల్ల తాగగానే బ్లడ్ షుగర్ పెరుగుతుంది. వీటిని ఎక్కువ కాలం తీసుకుంటే అధిక బరువు, షుగర్ లాంటి సమస్యలు పెరుగుతాయి. ఇవి శరీరానికి అవసరమైన పోషకాలను ఇవ్వకపోగా.. శరీర శక్తిని తగ్గించవచ్చు.

**ఫాస్ట్ ఫుడ్స్**

ఈ రకమైన ఆహారాల్లో ట్రాన్స్ ఫ్యాట్స్, అధిక కేలరీలు ఉంటాయి. పోషకాలు అస్సలు ఉండవు. ఎక్కువగా తీసుకుంటే బ్యాడ్ కొలెస్ట్రాల్ పెరిగి గుండె ఆరోగ్యాన్ని చెడగొడుతుంది.. ఎక్కువగా ప్రాసెస్ చేసిన, చక్కెర రసాయనాలు కలిగిన ఆహారాలను తగ్గించడం ద్వారా.. వారికి బలమైన రోగనిరోధక వ్యవస్థను అందించవచ్చు.

## కస్టమర్లకు గుడ్‌న్యూస్.. ఇప్పుడు సూపర్ ఫాస్ట్ ఇంటర్నెట్.. సిమ్‌ని ఇలా చేయండి!





బీఎస్ఎన్ఎల్ ఇప్పుడు క్రమంగా దేశవ్యాప్తంగా 4+ నెట్‌వర్క్‌ను అందిస్తోంది. పాత 2+/3+ సిమ్ కార్డులు 4+ నెట్‌వర్క్‌కు పూర్తిగా మద్దతు ఇవ్వవు. కొత్త 4+ సిమ్ కార్డులతో ఇంటర్నెట్ వేగం, కాల్ కనెక్టివిటీ, డేటా సేవలు మెరుగుపడతాయి. భవిష్యత్తులో బీఎస్ఎన్ఎల్.. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ ఇప్పుడు దేశవ్యాప్తంగా తన 4+ నెట్‌వర్క్‌ను విస్తరిస్తోంది. అలాగే త్వరలో 5+ సేవలను ప్రారంభించాలని కూడా యోచిస్తోంది. బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు తమ పాత 2+ / 3+ సిమ్ కార్డును 4+ లేదా 5+ సిమ్‌కు అప్‌గ్రేడ్ చేయడం అవసరం అయింది. తద్వారా వారు మెరుగైన నెట్‌వర్క్ కవరేజ్, హై-స్పీడ్ ఇంటర్నెట్, మెరుగైన కాలింగ్ అనుభవాన్ని పొందవచ్చు. మీరు కూడా పాత సిమ్‌ను ఉపయోగిస్తుంటే మరియు ఇంటి నుండి ఆన్‌లైన్‌లో సిమ్‌ను ఎలా అప్‌గ్రేడ్ చేయాలో ఆలోచిస్తుంటే ఈ వార్త మీ కోసమే. మీ పాత సిమ్‌ను 4+ / 5+ సిమ్‌కు అప్‌గ్రేడ్ చేయడానికి దశల వారీ పద్ధతిని తెలుసుకోవడం చాలా ముఖ్యం.

BSNL 4G/5G **సిమ్‌కి అప్‌గ్రేడ్ చేయడం ఎందుకు అవసరం?**

బీఎస్ఎన్ఎల్ ఇప్పుడు క్రమంగా దేశవ్యాప్తంగా 4+ నెట్‌వర్క్‌ను అందిస్తోంది. పాత 2+/3+ సిమ్ కార్డులు 4+ నెట్‌వర్క్‌కు పూర్తిగా మద్దతు ఇవ్వవు. కొత్త 4+ సిమ్ కార్డులతో ఇంటర్నెట్ వేగం, కాల్ కనెక్టివిటీ, డేటా సేవలు మెరుగుపడతాయి. భవిష్యత్తులో బీఎస్ఎన్ఎల్5+ సేవను ప్రారంభించినప్పుడు 4+ అప్‌గ్రేడ్ ఉన్న సిమ్‌లు మాత్రమే దీనికి మద్దతు ఇస్తాయి.

## ఫ్లైట్ కిటికీలు గుండ్రంగా ఎందుకు ఉంటాయో తెలుసా..? అసలు కారణాలు ఇవే!




విమానాలు తక్కువ వేగంతో నడిచేవి. దాని కారణంగా ఇంధనం ఖరీదైనది. ఖర్చు కూడా ఎక్కువ. విమానంలో ప్రయాణించే ట్రెండ్ పెరగడంతో విమానయాన సంస్థలు ఇంధనం కారణంగా ఖర్చును తగ్గించుకునేందుకు వేగాన్ని పెంచాయి. వేగం పెరిగినప్పుడు పెరిగిన ఒత్తిడిని తగ్గించడానికి..మీరు విమానంలో ప్రయాణించే వారికి విండో సీట్ అంటే ఎంతో ఇష్టం. అయితే ఒక్క విషయం మాత్రం గమనించాలి. అది విమానం కిటికీ. సాధారణంగా విండో చతురస్రాకారంగా ఉంటుంది. కానీ విమానం కిటికీల విషయంలో అలా ఉండదు. ఇది రౌండ్ ఆకారంలో ఏర్పాటు చేస్తారు. ఇలా విండోలు ఎందుకు ఉంటాయో మీరెప్పుడైనా గమనించారా..? ఇలా ఉండటం వెనుక భద్రతకు సంబంధించిన కారణాలు ఉన్నాయని విమాన టెక్ నిపుణులు చెబుతున్నారు. రీడర్స్ డైజెస్ట్ నివేదిక ప్రకారం.. విమానం కిటికీలు ఎల్లప్పుడూ గుండ్రంగా ఉండవు. 1950లకు ముందు విమానంలోని కిటికీలు చతురస్రాకారంలో ఉండేవి. ఆ యుగంలో ఏరో విమానాలు తక్కువ వేగంతో కదులుతాయి. ఈనాటి కంటే కొంచెం తక్కువగా ప్రయాణించేవి. ఇప్పుడు కిటికీలు గుండ్రంగా ఉంటాయి.

**గాలి పీడనం**: ఇలా చేయడానికి చాలా కారణాలు ఉన్నాయి. విల్లీస్ ఓర్లాండో, స్కాట్ చిప్ ఫ్లైట్ కోసం అని ప్రొడక్ట్ ఆపరేషన్స్ స్పెషలిస్ట్ చెప్పారు. మొదటి కారణం విమానం భద్రతకు సంబంధించినది. విమానం ఆకాశంలో ఎగురుతున్నప్పుడు గాలి పీడనం పెరుగుతుంది. రౌండ్ విండో కారణంగా ఈ గాలి పీడనం దానిలోని ప్రతి భాగంపై సమానంగా వస్తుంది. అలాగే విండోస్‌కు పగుళ్లు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. ఆకాశంలో ప్రయాణించే విమానం వెలుపల, లోపల చాలా గాలి ఒత్తిడి ఉంటుంది. గుండ్రని కిటికీల కారణంగా ఫ్లైట్ సమయంలో తరచుగా గాలి పీడనం మారడం వల్ల కిటికీలు దెబ్బతినే ప్రమాదం చాలా తక్కువగా ఉంటుంది. ఇది కాకుండా విమానం వేగం పెరగడం, ఎక్కువ ఎత్తులో ప్రయాణించడం వల్ల ఈ ఒత్తిడి మరింత ఎక్కువ అవుతుంది.

**ఒత్తిడిని తగ్గించడానికి రౌండ్ విండోస్:** 1950 సంవత్సరానికి ముందు విమానాలు తక్కువ వేగంతో నడిచేవి. దాని కారణంగా ఇంధనం ఖరీదైనది. ఖర్చు కూడా ఎక్కువ. విమానంలో ప్రయాణించే ట్రెండ్ పెరగడంతో విమానయాన సంస్థలు ఇంధనం కారణంగా ఖర్చును తగ్గించుకునేందుకు వేగాన్ని పెంచాయి. వేగం పెరిగినప్పుడు పెరిగిన ఒత్తిడిని తగ్గించడానికి రౌండ్ విండోస్ ఏర్పాటు చేస్తున్నారు. అలాగే చదరస్రాకారపు కిటికీల కంటే గుండ్రని కిటికీలు చాలా అందంగా కనిపిస్తాయి. ఇలా అన్నింటిని పరిగణలోకి తీసుకుని విమానాలకు ఇలాంటి కిటికీలను అమర్చుతున్నారు.

## 5 నిమిషాల్లో 100 శాతం ఛార్జ్.. ఒక్కసారి ఛార్జ్ చేస్తే 3000 కి.మీ మైలేజీ!



టయోటా, శామ్‌సంగ్ వంటి అనేక ప్రధాన ప్రపంచ బ్యాటరీ తయారీ కంపెనీలు 2027 నుండి 2030 నాటికి సాలిడ్-స్టేట్ బ్యాటరీలను తయారు చేయడం ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. అయితే, హువావే ఇటీవలి వాదన అందరినీ ఆశ్చర్యపరిచింది.. ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ ఫోర్-వీలర్లకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది. ముఖ్యంగా భారత మార్కెట్లో గత కొన్ని నెలలుగా దానిలో పెరుగుదల కనిపిస్తోంది. ఇప్పుడు చైనీస్ టెక్ కంపెనీ హువావే ఈ విభాగానికి సంబంధించి గొప్ప ఆవిష్కరణ చేసింది. కంపెనీ కొత్త సాలిడ్-స్టేట్ ఎలక్ట్రిక్ వెహికల్ బ్యాటరీని అభివృద్ధి చేసినట్లు పేర్కొంది. ఇది ఒకే ఛార్జ్‌లో 3000 కి.మీ కంటే ఎక్కువ పరిధిని ఇస్తుంది. ఇది కాకుండా దీనిని కేవలం 5 నిమిషాల్లో పూర్తిగా ఛార్జ్ చేయవచ్చు.

**బ్యాటరీ 5 నిమిషాల్లో పూర్తిగా ఛార్జ్:** ఈ ఎలక్ట్రిక్ వాహన బ్యాటరీలో నైట్రోజన్-డోప్డ్ సల్ఫైడ్ ఎలక్ట్రోలైట్ ఉందని కంపెనీ దాఖలు చేసిన పేటెంట్ చూపిస్తుంది. ఇది శక్తి సాంద్రతను 400-500 కి పెంచుతుంది. ఇది ఇప్పటికే ఉన్న లిథియం-అయాన్ బ్యాటరీల కంటే రెండు నుండి మూడు రెట్లు ఎక్కువ. అల్ట్రా-ఫాస్ట్ ఛార్జింగ్ కేవలం 5 నిమిషాల్లో 0-100% ఛార్జ్ అవుతుంది. ప్రస్తుతం ఘన-స్థితి బ్యాటరీల వాణిజ్యీకరణలో అతిపెద్ద అడ్డంకి లిథియం ఇంటర్‌ఫేస్ స్థిరీకరణ, హానికరమైన దుష్ప్రభావాల ప్రమాదాన్ని తగ్గించడం. సల్ఫైడ్ ఎలక్ట్రోలైట్‌ల నైట్రోజన్ డోపింగ్ ద్వారా ఈ రెండు సవాళ్లను పరిష్కరించవచ్చని పేటెంట్ చూపిస్తుంది.

### 1kWh ధర దాదాపు రూ.1.20 లక్షలు

సల్ఫైడ్ ఎలక్ట్రోలైట్లు చాలా ఖరీదైనవి. kWhకి దాదాపు $1,400 (సుమారు రూ. 1.20 లక్షలు) ఖర్చవుతాయని చెబుతున్నారు.

### 3000 కి.మీ కంటే ఎక్కువ డ్రైవింగ్ పరిధి

హువావే అందించే సింగిల్ ఛార్జ్‌పై 3000o కి.మీ డ్రైవింగ్ రేంజ్ (చైనా లైట్-డ్యూటీ వెహికల్ టెస్ట్ సైకిల్) ఆధారంగా ఉందని కూడా గమనించాలి. దీనికి విరుద్ధంగా, మనం సైకిల్‌ను పరిగణనలోకి తీసుకుంటే ఇది 2000o కి.మీ.కి తగ్గించబడుతుంది. ఇది ఇప్పటికీ ప్రపంచంలోని ఏ ప్రాంతంలోనైనా అమ్మకానికి అందుబాటులో ఉన్న ఏ ఎలక్ట్రిక్ వాహనం కంటే చాలా ఎక్కువ. హువావే ప్రస్తుతం పవర్ బ్యాటరీలను తయారు చేసే వ్యాపారంలో లేదు. కానీ ఇటీవలి కాలంలో బ్యాటరీ పరిశోధన, సామగ్రిలో కంపెనీ చేసిన భారీ పెట్టుబడులు భవిష్యత్తులో ప్రధాన స్రవంతి కంపెనీగా మారాలని భావిస్తున్నాయని చూపిస్తున్నాయి. టయోటా, శామ్‌సంగ్ వంటి అనేక ప్రధాన ప్రపంచ బ్యాటరీ తయారీ కంపెనీలు 2027 నుండి 2030 నాటికి సాలిడ్-స్టేట్ బ్యాటరీలను తయారు చేయడం ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. అయితే, హువావే ఇటీవలి వాదన అందరినీ ఆశ్చర్యపరిచింది. అది నిజమైతే, ఇది ఎలక్ట్రిక్ వాహన పరిశ్రమను పూర్తిగా మార్చగలదు. ఒక సంచలనమే అని చెప్పాలి. అల్ట్రా-ఫాస్ట్ ఛార్జింగ్ రేట్లకు మద్దతు ఇవ్వడానికి సరిపోని మౌలిక సదుపాయాలు కూడా ఒక ప్రధాన సవాలు.

## ఇక దూసుకెళ్లాల్సిందే.. గంటకు 320 కిలోమీటర్లు..

# భారత్‌లో పరుగులు పెట్టనున్న బుల్లెట్ రైలు ఇదే..




భారత్‌లో బుల్లెట్ రైలు రయ్ రయ్ మంటూ పరుగులు పెట్టబోతుందా అంటే.. వచ్చే ఏడాది ఇది నిజం కాబోతుంది అంటుంది కేంద్రం. దేశంలో తొలి బుల్లెట్ ట్రైన్ ట్రాక్ పనులు ఎక్కడి వరకు వచ్చాయి?. మన దగ్గర ఎటువంటి బుల్లెట్ ట్రైన్స్ వినియోగించబోతున్నారో.. చూద్దాం. వచ్చే ఏడాది భారత్‌లో బుల్లెట్ ట్రైన్ ట్రయల్ రన్ నిర్వహించేలా వాయువేగంతో పనులు చేస్తుంది రైల్వేశాఖ. బుల్లెట్ ట్రైన్ ముంబై అహ్మదాబాద్ కారిడార్ పొడవు 508 కిలోమీటర్లు. ఇందులో 310 కిలోమీటర్ల వయాడక్ట్‌ల నిర్మాణం పూర్తయింది. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులో కీలకంగా మారిన 21 కిలోమీటర్ల అండర్ వాటర్ టన్నెల్ కూడా పూర్తి చేశారు అధికారులు. దీంతో ఈ ప్రాజెక్టులో మేజర్ మైల్ స్టోన్ సాధించినట్లైంది. ఇక ట్రాక్ నిర్మాణం, ఎలక్ట్రికల్ వర్క్, స్టేషన్స్, బ్రిడ్జిల నిర్మాణం వేగంగా పూర్తి చేస్తున్నారు. 15 రివర్ బ్రిడ్జిల నిర్మాణం ఇప్పటికే పూర్తయిందన్నారు అధికారులు. మరో 4 పూర్తి దశలో ఉన్నాయని తెలిపారు. మొత్తం 12 స్టేషన్లలో 5 కంప్లీట్ అవ్వగా.. మరో మూడు పూర్తి దశకు చేరుకున్నాయి. బాంద్రా కుర్లా కాంప్లెక్స్ దగ్గర నిర్మించే స్టేషన్ ఇంజినీరింగ్ మార్వెల్‌గా చెబుతున్నారు. భూమికి 32మీటర్ల లోతులో ఈ స్టేషన్ నిర్మాణం ఉండబోతుందని అధికారులు చెబుతున్నారు. జపాన్ నుంచి బుల్లెట్ ట్రైన్స్ తీసుకురానుంది భారత్. వ్యూహాత్మక భాగస్వామ్యం కింద జపాన్ భారత్‌కు రెండు షింకన్‌సెన్ రైళ్లయిన 3 సిరీస్‌లను బహుమతిగా ఇవ్వనుంది. ఇవి 2026 ప్రారంభంలో డెలివరీ చేయనున్నట్లు సంస్థ తెలిపింది. ఈ రైళ్లలో అత్యాధునిక తనిఖీ వ్యవస్థలు అమర్చబడి ఉంటాయి. ఇవి ట్రాక్ స్థితి, ఉష్ణోగ్రత, దుమ్ము నిరోధకత లాంటి సమాచారాన్ని నమోదు చేస్తాయి. ఈ డేటాను భవిష్యత్తులో మేక్ ఇన్ ఇండియా కింద రూపొందించే నెక్స్ట్ జనరేషన్ ట్రైన్స్.. 10 సిరీస్ బుల్లెట్ రైళ్ల తయారీలో ఉపయోగిస్తారు. బుల్లెట్ రైలు గంటకు 320 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో ప్రయాణించనుంది. ఈ 508 కి.మీ. పొడవైన కారిడార్‌లో ముంబై నుండి అహ్మదాబాద్ వరకు ప్రయాణం కేవలం 2 గంటల 7 నిమిషాల్లో పూర్తవుతుంది. ఈ మార్గంలో థానే విరార్, వాపి, సూరత్, వడోదర వంటి నగరాలు సహా 12 స్టేషన్లు ఉంటాయి. ఈ ప్రాజెక్ట్ కోసం 2016లో భారతదేశం-జపాన్ మధ్య ఒప్పందం కుదిరింది. ఇందులో భాగంగా ఆరు బుల్లెట్ రైళ్ల కారిడార్ల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుంది కేంద్రం.

**తప్పుడు ప్రచారం..**

అయితే.. ముంబై అహ్మదాబాద్ మధ్య జపనీస్ బుల్లెట్ రైలు నడవదంటూ అసత్య ప్రచారం కొనసాగుతోంది.. కొన్ని వార్తా నివేదికలు, సోషల్ మీడియా పోస్టులు తప్పుదారి పట్టించే విధంగా ఉన్నాయని.. వాటిని నమ్మొద్దని.. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో సోమవారం తెలిపింది. "ముంబై-అహ్మదాబాద్ మార్గంలో జపనీస్ బుల్లెట్ రైలును నడపకూడదని రైల్వే మంత్రిత్వ శాఖ నిర్ణయించిందని కొన్ని కథనాలు, సోషల్ మీడియా పోస్టులు పేర్కొంటున్నాయి".. ఇదంతా అబద్ధం, నమ్మొద్దంటూ %ూ×దీ% తన %శ% హ్యాండిల్‌లో పేర్కొంది.

## నేడు తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన బంగారం ధరలు.. తులం ఎంత అంటే?







బంగారం ప్రియులకు షాకింగ్ న్యూస్ నేడు బంగారం ధరలు పెరిగాయి. మన దేశంలో బంగారానికి ఉన్న డిమాండ్ దేనికి లేదు. ఏ శుభకార్యం అయినా సరే ముందుగా కొనుగోలు చేసేది బంగారమే, అయితే ఈ మధ్య గోల్డ్ రేట్స్ విపరీతంగా పెరుగుతూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి.

బంగారం ప్రియులకు షాకింగ్ న్యూస్ నేడు బంగారం ధరలు పెరిగాయి. మన దేశంలో బంగారానికి ఉన్న డిమాండ్ దేనికి లేదు. ఏ శుభకార్యం అయినా సరే ముందుగా కొనుగోలు చేసేది బంగారమే, అయితే ఈ మధ్య గోల్డ్ రేట్స్ విపరీతంగా పెరుగుతూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇక త్వరలో శ్రావణమాసం రానుంది ఈ సమయంలో చాలా మంది త మ ఇంట శుభ కార్యాలు నిర్వహించుకుంటారు. దీంతో చాలా మంది బంగారం కొనుగోలు చేయడానికి ఆసక్తికనబరుస్తారు. కానీ వారికి గోల్డ్ రేట్స్ పెరుగుతూ షాకిస్తున్నాయనే చెప్పాలి. కాగా, నేడు మంగళ వారం అంతర్జాతీయ మార్కెట్ లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.

జూలై 15, 2025న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.99,890 గా ఉండగా,22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.91,560గా ఉంది.

జూలై 14, 2025 శుక్రవారం (నిన్న)24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.99,880గా ఉండగా,నేడు రూ.10 పెరగడంతో గోల్డ్ రేట్ రూ.99,890గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర నిన్న రూ.92,550గా ఉండగా, నేడు రూ.10 పెరగడంతో గోల్డ్ రేట్ రూ.91,560గా ఉంది.




ప్రముఖ నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే.. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.99,890 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.91,560 లుగా ఉంది. ఇక వెండి కొనుగోలు చేసే వారికి మాత్రం గుడ్ న్యూస్ అని చెప్పాలి. నేడు సిల్వర్ ధర స్వల్పంగా తగ్గింది. కిలో వెండి పై రూ.100 తగ్గడంతో కేజీ వెండి రూ.124,900గా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,890 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.91,560లుగా ఉంది. కిలో వెండి ధర రూ.124,900 లుగా ఉంది.వరంగల్ జిల్లాలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,890. 22 క్యారెట్ల ధర రూ.91,560లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.124,900లుగా ఉంది.

## ఆన్‌లైన్ మోసాలను నివారించే 5 గూగుల్ ట్రిక్స్ గురించి మీకు తెలుసా..?


సాంకేతికతతో రూపొందించబడిన వీడియోలు, ఆడియోలు నిజమైనవిగా కనిపించవచ్చు కానీ నకిలీవి కావచ్చు. స్కామర్లు ఎన్నికల ప్రచారంలో భాగంగా, అలాగే ఇతర పెట్టుబడి మోసం కోసం వీటిని ఉపయోగిస్తారు. ఈ ట్రిక్స్ పాటించడం వల్ల మీ డేటా సురక్షితంగా ఉంటుంది.. ఆన్‌లైన్ మోసాలు వేగంగా పెరుగుతున్నాయి. అటువంటి పరిస్థితిలో డీప్‌ఫేక్, నకిలీ యాప్‌లు, క్రిప్టో స్కామ్‌ల వంటి ఉపాయాలను నివారించడానికి గూగుల్ 5 ముఖ్యమైన చిట్కాలను అందించింది. ఈ ట్రిక్స్ పాటించడం వల్ల మీ డేటా సురక్షితంగా ఉంటుంది. ప్రస్తుతం జరుగుతున్న మోసాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండటం చాలా ముఖ్యం.

**డీప్‌ఫేక్:** సాంకేతికతతో రూపొందించబడిన వీడియోలు, ఆడియోలు నిజమైనవిగా కనిపించవచ్చు కానీ నకిలీవి కావచ్చు. స్కామర్లు ఎన్నికల ప్రచారంలో భాగంగా, అలాగే ఇతర పెట్టుబడి మోసం కోసం వీటిని ఉపయోగిస్తారు.

**పెట్టుబడి ప్రణాళి:** క్రిప్టో ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండండి. మీ డబ్బును త్వరగా రెట్టింపు చేస్తామని ఏ పెట్టుబడి ప్రణాళిక వాగ్దానం చేయలేదు. ఇలాంటి లింకులు, వీడియోలు కనిపిస్తే గుడ్డిగా నమ్మకండి. ఇలాంటి వాటితో కూడా మిమ్మల్ని బురిడి కొట్టిస్తుంటారు.

**క్రెడిట్ కార్డు ఉందా? మీకో బిగ్ షాక్.. జూలై 15 నుంచి అమలు!**

నకిలీ యాప్‌లు, వెబ్‌సైట్‌లను గుర్తించండి: స్కామర్‌లు నిజమైన యాప్‌లు, వెబ్‌సైట్‌లను సృష్టించడం ద్వారా మీ వ్యక్తిగత డేటాను దొంగిలించవచ్చు. విశ్వసనీయ సోర్స్ నుంచి మాత్రమే యాప్‌లను డౌన్‌లోడ్ చేయండి. అలాగే వెబ్‌సైట్ ని జాగ్రత్తగా తనిఖీ చేయండి. ల్యాండింగ్ పేజీ క్లోకింగ్‌ను నివారించండి: కొన్ని వెబ్‌సైట్‌లు విభిన్న కంటెంట్‌ని చూపడం ద్వారా మీ డేటాను దొంగిలించడానికి ప్రయత్నిస్తాయి. పై శ్రద్ధ వహించండి. అలాగే భద్రతా ఫీచర్‌ను ఆన్‌లో ఉంచండి. ఈవెంట్‌ల సమయంలో తెలివిగా



ఉండండి: నకిలీ టిక్కెట్‌లు, క్రీడా ఈవెంట్‌లు, కచేరీల కోసం మైక్రో వెబ్ పేజీలలో విక్రయిస్తుంటారు. కొనుగోలు చేయడానికి ముందు వెబ్‌సైట్‌లో సరైన సమాచారాన్ని తనిఖీ చేయండి. ఇలాంటి సమయంలో టికెట్స్ ఎక్కువగా బుకింగ్ చేసుకుంటారని కూడా మిమ్మల్ని మోసగించేందుకు స్కామర్లు రెడీగా ఉంటారు.

## ఒక కోటి ఐదు లక్షల రుపాయలకు చేరిన బిట్ కాయిన్ విలువ..! మరింత పెరిగే ఛాన్స్..



పర్సనల్ ఫైనాన్సింగ్‌లో బిట్‌కాయిన్ ఒక కొత్త పెట్టుబడి ఎంపికగా మారింది. బిట్‌కాయిన్ ధర లక్షా 20వేల డాలర్ల గరిష్ఠానికి చేరింది. ఇన్వెస్టర్లు దీర్ఘకాలిక పెట్టుబడిగా బిట్‌కాయిన్‌ను పరిగణిస్తున్నారు. క్రిప్టో మార్కెట్‌లో చిన్నచిన్న ఒడిదొడుకులు ఉన్నప్పటికీ, భవిష్యత్తులో బిట్‌కాయిన్ ధర మరింత పెరగవచ్చునని నిపుణులు అంచనా వేస్తున్నారు. పర్సనల్ ఫైనాన్సింగ్ కేటగిరీలో బిట్‌కాయిన్ సరికొత్త పెట్టుబడి ఎంపికగా మారిపోయింది. దీంతో క్రిప్టో కాయిన్ రేటు తన సుదీర్ఘ ప్రయాణంలో 1లక్ష 20వేల డాలర్ల జీవితకాల గరిష్ఠానికి చేరుకుంది. అయితే ఇన్వెస్టర్లలో వచ్చిన అవగాహన, క్రిప్టోల వైపు వారి అడుగులు పెద్ద మార్పుగా పరిగణిస్తున్నట్లు ప్రముఖ క్రిప్టో ఎక్స్ఛేంజీ జియోటస్ సంస్థ పేర్కొంది. ఒకప్పుడు ఇంట్రాడే ట్రేడింగ్ కోసం క్రిప్టోల్లోకి వచ్చిన ఇన్వెస్టర్లు ప్రస్తుతం దానిని ఒక వ్యూహాత్మక దీర్ఘకాలిక అసెట్ క్లాస్ కింద పరిగణిస్తున్నట్లు వాలెట్ చేరికల్లో పెరుగుదల సూచిస్తోందని క్రిప్టో ఎక్స్ఛేంజీ వెల్లడించింది. ప్రస్తుతం వచ్చిన మార్పులు బిట్‌కాయిన్ వేగంగా సంపద సృష్టికి పునాది స్తంభంగా మారుతుందనే లోతైన మార్కెట్ నమ్మకాన్ని ప్రతిబింబిస్తోందని పేర్కొంది. ఇటీవల బిట్‌కాయిన్ తన టెక్నికల్ రెసిస్టెన్స్ లెవెల్ లక్ష 10 వేల డాలర్ల మార్కును అధిగమించటం ర్యాలీకి కారణంగా మారింది. దీనికి తోడు ఎథెరియం, సోలానా, కార్డానో, సుయి వంటి ఇతర కాయిన్స్ కూడా క్రిప్టో ఇన్వెస్టర్ల నుంచి మంచి ఆదరణను పొందుతున్నాయి. డేటా ప్రకారం ఈ ఏడాది బలమైన ట్రెండ్ కొనసాగే అవకాశం ఉందని ఊహించబడింది. ఈ క్రమంలో చిన్నచిన్న ఒడిదొడుకులు ఉన్నప్పటికీ క్రిప్టోల ప్రాభల్యం పెట్టుబడుల ప్రపంచంలో సుస్థిరంగా ముందుకు సాగుతుందని జియోటస్ భావిస్తోంది. ఈ క్రమంలో చాలా మంది ఇన్వెస్టర్లలో ఉండే అనుమానం బిట్‌కాయిన్ ర్యాలీ ఇంకెంత వరకు చేరుకుంటుంది అన్నదే. రేటు ఏకంగా లక్షా 50వేల డాలర్ల వరకు చేరుకునే అవకాశం ఉందని విక్రమ్ చెబుతున్నారు. మార్కెట్లలో ఓలటాలిటీ, ప్రాఫిట్ బుక్కింగ్, ఇతర ఒడిదొడుకులు ఉన్నప్పటికీ చాలా మంది తమ పోర్ట్ ఫోలియోలో క్రిప్టోలకు కొంత సముచిత మొత్తాన్ని కేటాయించి ముందుకు సాగటానికి ఇది సరైన సమయంగా జియోటస్ సీఈవో విక్రమ్ సుబ్బురాజ్ అభిప్రాయపడుతున్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com